ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 129 పేజీలు : 10+4 వెల : 6.50



మాగుంట రాఘవ్‌కు బెయిలు మంజూరు 2లో

గ్యాంగ్‌స్టర్ హత్యకు రూ.20 లక్షల సుపారీ 5లో


## ఎ-8 అవినాష్



### వివేకా హత్య కేసులో అతడిని 8వ నిందితుడిగా చేర్చిన సిబిఐ

హత్య విషయం జగన్‌కు ఆ రోజు ఉదయం 6.15కి ముందే తెలుసు

కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో అవినాష్, భాస్కర్‌రెడ్డి ప్రమేయం

తండ్రి, కుమారుడు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు యత్నం

శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే హత్యాస్థలికి అవినాష్ చేరిక

భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే

అతడి బెయిల్‌పై సిబిఐ దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక విషయాలు

అవినాష్‌ను అరెస్టు చేసిన విషయాన్ని సిబిఐ గోప్యంగా ఉంచడం మరో ట్విస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై గురువారం సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. దీనిపై శుక్రవారం సిబిఐ కోర్టు తీర్పును వెలువరించనుంది. కాగా, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని ఈ నెల 5నదాఖలు చేసిన కౌంటర్‌లో సిబిఐ పలు కీలక విషయాలు ప్రస్తావించింది. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ కేసులో సిబిఐ ఎనిమిదో నిందితుడగా చేర్చింది. గతంలో దాఖలు చేసిన కౌంటర్‌లో అవినాష్‌రెడ్డిని సహనిందితుడిగా పేర్కొన్నారు తప్ప ఎక్కడా కూడా నిందితుడిగా చెప్పలేదు. కానీ, ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో మాత్రం ఏ8గా సిబిఐ ప్రస్తావించింది. వివేకాహత్యకు కుట్ర, సాక్ష్యాలను చెరిపివేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని, దీనికి సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయని సిబిఐ పేర్కొంది. కేసును పక్కదారి పట్టించే విధంగా, సాక్షులను ప్రభావితం చేసేందుకు భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి అడుగడుగునా ప్రయత్నిస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఎస్.శివశంకర్‌రెడ్డి ఫోన్ ≫2

## కేరళను తాకిన 'నైరుతి'

### కొద్ది రోజుల్లో రాయలసీమలోకి..

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** దాదాపు వారం రోజులుగా దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు భారత్‌లోకి ప్రవేశించాయి, ఈ రుతుపవనాలు వారం రోజులు ఆలస్యంగా గురువారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భారత ప్రధాన భూభాగంలోని కేరళ తీరంలోకి ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది.



దక్షిణ అరేబియా సముద్రంలోని అన్ని ప్రాంతాలకు రుతుపవనాలు వ్యాపించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, లక్షద్వీప్‌తో సహా కేరళ, తమిళనాడులోని చాలా ప్రాంతాల వరకూ నైరుతి రుతుపవనాలు ఆవహించాయని వెల్లడించింది. కొమొరిన్ కేప్, గల్ఫ్ ఆఫ్ ≫2




## నింగిలోకి దూసుకెళ్లిన 'అగ్ని' జ్వాల

**బాలాసోర్, జూన్ 8:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన వ్యూహాత్మక, అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణి అగ్ని ప్రైమ్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. అగ్ని శ్రేణి క్షిపణుల్లో ఒకటైన దీనిని ఒడిశా తీరంలోని బాలాసోర్ వద్ద బుధవారం పరీక్షించారు. ఈ ప్రయోగంలో అగ్నిప్రైమ్ నిర్ణీతలక్ష్యాలను ఛేదించినట్లుఅధికారులు గురువారం ≫2

## తెలంగాణలో 12 ఎపిలో 5.. కొత్త మెడికల్ కాలేజీలు

### కేంద్రం ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** దేశంలో కొత్తగా మరో 50 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణలో 12 కొత్త మెడికల్ కాలేజీలు, ఆంధ్రప్రదేశ్‌లో (ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయనగరం జిల్లాల్లో) ఐదింటికి ఆమోద ముద్ర వేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీల్లో 150 సీట్లతో మొదలు కానున్నట్లు కేంద్ర వైద్య,ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్,భూపాలపల్లి,కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్,జనగాం,హైదరాబాద్‌లలో కొత్త కాలేజీల ఏర్పాటుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. మేడ్చల్-మల్కాజ్‌గిరిలో ఆరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సిఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో ఫాదర్ కొలంబో ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. మిగిలిన అన్ని కాలేజీలు ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే వైద్య రంగంలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ మొదటి స్థానం సాధించడమే లక్ష్యంగా ఆ శాఖ ప్రణాళికలు రచిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 4 ప్రభుత్వ మెడికల్ ≫2

## 55 యేళ్లు.. ఏం చేశారు?

కాంగ్రెస్ వస్తే మళ్లీ రూ. 200 పింఛన్, ఆరు గంటల కరెంట్

పాలమూరు అంటే నాడు మైగ్రేషన్.. నేడు ఇరిగేషన్

ఆగస్టు నాటికి కర్వెనకు కృష్ణాజలాలు

మహబూబ్‌నగర్ పర్యటనలో మంత్రి కెటిఆర్



మహబూబ్‌నగర్‌లో గురువారం జరిగిన సభలో మంత్రి కెటిఆర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్8, ప్రభాతవార్త:** 55ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కనీసం తాగునీరు, సాగునీరు కూడా ఇవ్వలేదని అన్నేండ్లలో ఏమీ చేయలేని వాళ్లు మళ్లీ ఇప్పుడు వచ్చి ఏం చేస్తారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. గురువారం మంత్రులు మల్లారెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించారు. ముందుగా మహబూబ్‌నగర్ పిల్లల మర్రి రోడ్డులోని బాలికల ఐటీఐ కళాశాలలో సెయింట్ ఫౌండేషన్, మరియు శాంతానారాయణగౌడ్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణానికి సెయింట్ ఫౌండేషన్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. శాంతానారాయణగౌడ్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీహిత, సెయింట్ ఫౌండేషన్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి మనుమరాలు ప్రతిన్య మహిళల కోసం స్కిల్ డెలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంపై మంత్రి కేటీఆర్ వారిని అభినందించారు. అనంతరంమూసాపేట మండలంవేములవద్ద రూ.500కోట్లతో నిర్మించనున్న ఎస్‌జీడీ కార్నింగ్ కంపెనీకి శంకుస్థానచేశారు. జడ్చర్లలో నిర్మించిన 560 డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ వచ్చాకే 24గంటల కరెంట్ వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 2014కు ముందు తెలంగాణలో రైతుల, ఆడబిడ్డలు, సాగునీరు పరిస్థితి ఎట్లుండే ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఆరుగంటల కంటే ఎక్కువ కరెంట్ వచ్చిందా..అదీ రెండు దఫాలు ఇచ్చేవారని, కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లతో రైతులు నానా అవస్థలు పడ్డారని గుర్తుచేశారు. ఆగస్టు నాటికి కృష్ణాజలాలతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో భాగంగా నిర్మిస్తున్న కర్వెన రిజర్వాయర్ నింపుతామని, తర్వాత రెండుమూడు నెల్లలో ఉదండాపూర్ నింపతామని స్పష్టం చేశారు. తెలంగాణలో నేడు 46లక్షల మందికి ఆసరా పింఛన్ పేరిట రూ.12వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. 17లక్ష మందికి అందనంగా పింఛన్ ఇస్తున్నామన్నారు. ఇది నిజం కాదా అని కాంగ్రెస్ నేతలకు ప్రశ్నించారు. లెక్కలతో సహా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రెడీగా ఉంటారని కాంగ్రెస్ నాయకులు ఎక్కడికైనా రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం..దళితబంధుకు జైభీమ్..అని అనేక పథకాలకు మంగళం పాడుతారన్నారు. కాంగ్రెస్ వస్తే 200 పింఛన్, ఆరు గంటల కరెంట్ వస్తుందన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరిక మేరకు జడ్చర్లను గ్రేడ్ -1 మున్సిపాలిటీ కింద అప్ గ్రేడ్ చేస్తామని, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరవు పాటల నేలలో కాళేశ్వరం నీళ్లు!

### దశాబ్దాలుగా చెరువులకు పట్టిన చిలుమును వదిల్చిన మిషన్ కాకతీయ: మంత్రి హరీష్



**నంగునూర్, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కరువు పాటలు పాడిన నేలలో నేడు కాళేశ్వరం నీళ్ళు పారుతున్నాయని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల రాజగోపాల్‌పేట గ్రామంలో గురువారం రాత్రి చెరువు పండుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. సిఎం కెసిఆర్ చరిత్ర తిరగ రాసి కరువును తీర్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించడానికి ఎన్నో బాధలు పడ్డాం..పట్టుబట్టి ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నామన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించి సిఎం కెసిఆర్ కావడంతోనే కాళేశ్వరం నీళ్లు తెచ్చుకున్నామన్నారు. నాడు కరువుకు నెలవు నేడు కరువుకు సెలవుగా మన ప్రాంతం మారిందన్నారు. కాలం కాకున్న కాళేశ్వరం నీరుతో చెరవులు, కుంటలు నింపుకుంటున్నామన్నారు. కెసిఆర్ ఉన్నంత కాలం తెలంగాణకు ఢోకలేదన్నారు. సమైక్య పాలనలో చెరువులు తెర్లు అయిపోయి కాల్వలు లేకుండా పోయాయని తెలిపారు. దశాబ్ధల కాలంగా పట్టిన శిలుమును మిషన్ కాకతీయ పథకం ద్వారా 3 యేండ్లలో చెరువులు బాగు చేసుకొని కాల్వలు తవ్వకొని కాళేశ్వరం నీళ్ల తెచ్చుకున్నామన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని ఇతర దేశాలు మెచ్చుకున్నాయన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని నకలు కొట్టి కేంద్ర ప్రభుత్వం దేశంలో అమలు చేస్తుందన్నారు. మన పథకాలు కేంద్ర ప్రభుత్వం నకలు కొడుతుందన్నారు. ఢిల్లీలో అవార్డులు ఇస్తూ గల్లిలో బిజెపి నాయకులు తిడుతున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చింది కాబట్టే గొప్ప మార్పు వచ్చిందని అది కేవలం కెసిఆర్ సిఎం కావడంతోనే సాధ్యమైందన్నారు. ఒక నాడు చేపలను దిగుమతి చేసుకుంటే నేడు చేపలను ఎగుమతి చేసుకునే స్థితికి చేరుకున్నామన్నారు. మత్స్యకారులకు చేతి నిండా పని దొరికిందన్నారు. అనాడు మనుషులకు, జీవాలకు నీరు దొరకలేదన్నారు. చెరువు అంటే బతుకు దేరువు అన్నారు. గాంధీ భవన్‌లో, ఢిల్లీలో కూర్చొని ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు కాళేశ్వరం దండగా అని మాట్లాడుతున్నారు వారినితీసుకవచ్చి రాజగోపాల్‌పేట చెరువులో ముంచితే ≫2



హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేపప్రసాదం పంపిణి కోసం పూర్తయిన ఏర్పాట్లు

## 'చేప ప్రసాదం' రెడీ

### ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నేడు, రేపు పంపిణి

### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (గోషామహల్), జూన్ 8 ప్రభాతవార్త:** ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మూలంగా మూడు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం వచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగు కుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని వివిధ విభాగాల అధికారులను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు. బత్తిని సోదరులు ఆస్తమా రోగులకు ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేసిన శిభిరంలో ఈనెల 9వ తేదిన శుక్రవారం ఉదయం 7గంటలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి చేప ప్రసాదాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి యేటా మృగశిర కార్తె జూన్8వ తేదిన ప్రారంభ మవుతుందని వివిధ రాష్ట్రాల నుంచి ఆస్తమా రోగులు చేప ప్రసాదం కోసం తరలి రావడం కనిపించింది. 9వ తేదిన ప్రారంభించి 10వ తేది వరకు చేప ప్రసాదం కొనసాగుతుందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రౌండ్స్‌లో జూన్ 9,10 తేదిల్లో జరుగనున్న చేప ప్రసాదం పంపిణికి ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను పూర్తి చేశారు. భారత దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి వచ్చే ప్రజలందరూ(ఆస్తమారోగలు)తమ వంతు వచ్చే వరకు క్యూలైన్లలో వేచి ఉండి ప్రశాంతంగా ప్రసాదం స్వీకరించి సురక్షితంగా తిరిగి వెళ్లాలని ≫2

## బిజెపితో 'నువ్వా, నేనా'

### 450 స్థానాల్లో అధికారపార్టీపై ఒకే విపక్షం పోటీ!

### ఎవరి బలం ఉన్న స్థానాల్లో ఆపార్టీ బరిలోకి

**న్యూఢిల్లీ, జూన్8:** వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఉమ్మడిగా ఎదుర్కొనే విషయంలో వ్యూహాన్ని రూపొందించడానికి ప్రతిపక్ష పార్టీలు ముహూర్తం ఖరారు చేశాయి. ఈ నెల 23న బీహార్‌లోని పాట్నా వేదికగా విపక్ష నేతలు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా అభ్యర్థుల ఎంపికలో ఓ ముఖ్యమైన ఎజెండాపై ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అత్యధిక స్థానాల్లో బిజెపిపై ద్విముఖ పోరుకు దిగాలని విపక్షాలు వ్యూహరచన చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో కనీసం 450 స్థానాల్లో ఈ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేయాలని విపక్షాలు భావిస్తున్నట్లు సమాచారం. అంటే ఈ స్థానాల్లో బిజెపి అభ్యర్థిపై ప్రతిపక్షాల్లో కేవలం ఒక పార్టీ నుంచే అభ్యర్థిని నిలబెడతారన్నమాట. బిజెపి వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఆలోచన చేసినట్లు తెలుస్తున్నది. జూన్23న ఈ వ్యూహంపై ప్రధానంగా చర్చించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యూహంలో భాగంగా ప్రాంతీయ పార్టీలు తమకు బాగా పట్టున్న నియోజవర్గాల్లో బిజెపిపై నేరుగా బరిలోకి దిగుతాయి. ఇక జాతీయ పార్టీలు అధికార బిజెపికి ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న రాష్ట్రాల్లోకాంగ్రెస్, ఆయా జాతీయ పార్టీల అభ్యర్థులను నిలబెట్టనున్నారు. ఈ ఫార్ములాను తొలుత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. అయితే ఆచరణలో ఇది సాధ్యమేనా?అన్నదే ఇక్కడ ప్రధాన సమస్య. ఎందుకంటే జాతీయ స్థాయిలో విపక్షాలైన రెండు పార్టీలు కొన్ని రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. దీంతో ఈ అంశంపైనా విపక్షాలు చర్చించనున్నట్లు సమాచారం. విపక్షాల భేటీకి పాట్నా వేదికగా ఎంచుకున్నందుకు ఓ కారణం ఉంది. ఈ నగరం విపక్ష రాజకీయాలకు హబ్‌గా పేరొందింది. గతంలోనూ ఇక్కడ ప్రతిపక్షాల సమావేశం జరిగింది. ఎమర్జెన్సీ తర్వాత నాటి అధికార కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఆ భేటీ జరిగింది. అయితే ఈ సారి బిజెపికి వ్యతిరేకంగాజరుగుతున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ కూడా పాల్గొంటుంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలో జరిగే సమావేశానికి కాంగ్రెస్ అగ్రతనే రాహుల్‌గాంధీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, హాజరయ్యేందుకు అంగీకరించారు. ఇంకా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఝార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, ఎన్సీపి, శివసేన అధినేతలు శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే తదితరులు పాల్గొంటున్నారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్, జెడియూ అధ్యక్షుడు రాజీవ్ రంజన్‌సింగ్ లలన్, విలేకరులకు వెల్లడించారు. సిపిఐ, సిపిఎం, సిపిఐ లిబరేషన్ ప్రధాన కార్యదర్శులు డి.రాజా, సీతారాం ఏచూరి, దీపాంకర్‌లు కూడా ఈ భేటీలో పాల్గొన్ననున్నాట్లు తెలిపారు.



## ముక్కలుగా కోశాడు.. కుక్కర్‌లో ఉడికించాడు!

శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య

ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని ఘాతుకం

5లో



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## రూ.2 కోట్ల నకిలీ విత్తనాలు స్వాధీనం

### 15 మంది అరెస్టు

**వరంగల్ క్రై జూన్ 8 ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా కేంద్రంగా నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్న రెండు ముఠాలకు చెందిన పదిహేను మంది నిందుతులను టాస్క్ ఫోర్స్ మడికొండ, ఏనుమాముల పోలీసులు వ్యవసాయ విభాగం అధికారులతో సంయుక్తంగా అరెస్ట్ చేయగా మరో ముగ్గురు నిందుతులు పరారీలో ఉన్నారు. వీరి నుండి రెండు కోట్ల పదకొండు లక్షల విలువగల నకిలీ వితనాలు, ఏడు టన్నుల విడి విత్తనాలు 9వేల 756 నకిలీ విత్తనాల ప్యాకెట్లు ఒక డిసిఎం ఒక కారు 21 లక్షల నగదు నకిలీ విత్తనాల తయారీ కొరకు అవసరమయ్యే సామీగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అనెస్ట్‌కు సంబందించి వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ వివరాలు వెల్లడిస్తూ ఈ ముఠాలోని సభ్యులు రైతుల నుండి తక్కువ ధరకు విడిగా విత్తనాలు ≫2



గురువారం బెల్‌గ్రేడ్‌లో సెర్బియా అధ్యక్ష భవనం వద్ద భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఎ-8 అవినాష్

>> చేసిన నిమిషంలోనే అవినాష్‌రెడ్డి హత్యాస్థలికి చేరారు. ఉదయం 5.20కి ముందే అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో గంగిరెడ్డి మాట్లాడినట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు. కేసు పెట్టొద్దని పోస్టుమార్టం వద్దని సిఐ శంకరయ్యకు అవినాష్, శివశంకర్‌రెడ్డి చెప్పారు. సిబిఐకి,కోర్టుకు ఏమీ చెప్పొద్దని దస్తగిరిని ప్రలోభపెట్టే ప్రయత్నం చేశారు. ఇలా దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి అనేక ప్రయత్నాలు చేశారు. వివేకా హత్య విషయం సిఎం జగన్‌కు ఉదయం 6.15కి ముందే తెలుసని సిబిఐ పునరుద్ఘాటించింది. వివేకా పిఏ బయటకు చెప్పక ముందే జగన్‌కు తెలుసని దర్యాప్తులో గుర్తించామని సిబిఐ పేర్కొంది. ఈ దశలో భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే దర్యాప్తును,కీలక సాక్షులను ప్రభావితం చేస్తారు. కడప,పులివెందుల ప్రాంతాల్లో భాస్కర్‌రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి,అతన్ని అరెస్ట్ చేసినప్పుడు కడపలో జరిగిన ధర్నాలు,ప్రదర్శనలే భాస్కర్‌రెడ్డి బలానికి నిదర్శనం. భాస్కర్‌రెడ్డి బయట ఉంటే చాలు పులివెందులలో సాక్షులు ప్రభావితమైనట్లే. భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే. సాక్షులను,ఆధారాలను ప్రభావితం చేస్తే కేసుకు పూడ్చలేని నష్టం. దర్యాప్తును సహకరించానని భాస్కర్‌రెడ్డి చెప్పడం అబద్ధం. కడప ఎస్పీ సమాచారం మేరకు భాస్కర్‌రెడ్డిపై గతంలో 3 కేసులు ఉన్నాయి. పేలుడు పదార్థాల చట్టం సహా 3 కేసులు గతంలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో రెండు కేసులు వీగిపోగా, మరొకటి తప్పు కేసుగా తేల్చి కొట్టివేశారు. కేసుల ప్రకారం భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. వివేకా హత్య కేసులో ప్రమేయాన్ని చూసినా.... భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకమే. ఏప్రిల్ 16 నుంచి జైల్లో ఉన్నంత మాత్రాన బెయిల్‌కు కారణం కాదు. దస్తగిరి విషయంలో దర్యాప్తు నిష్పక్షపాతంగానే ఉంది. దస్తగిరికి కడప కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దస్తగిరి అరెస్ట్ చేసి రూ.20వేలు,ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌పై విడుదల చేశాం. రక్తం మరకలు తుడవక ముందే ఫొటోలు,వీడియో తీశారు కాబట్టి సాక్ష్యాలను ఆటంకం లేదన్న వాదన సరికాదు. బెయిల్ సమయంలోనే సాక్ష్యాలను లోతుగా పరిశీలించడం తగదు.ప్రస్తుత దశలో సాక్ష్యాలను పరిశీలించడం ప్రాసిక్యూషన్‌కు నష్టం అని సిబిఐ వెల్లడించింది. ఇదిలా ఉండగా, వివేకానందరెడ్డి హత్య కేసులో గోప్యంగా కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాశ్‌రెడ్డిని గత శనివారం(జూన్ 3,2023) అరెస్ట్ చేసి, ఆ వెంటనే విడుదల చేసినట్లు సమాచారం. మే 31న హైకోర్టు ముందస్తు బెయిల్ ఆదేశాల మేరకు ఇద్దరు వ్యక్తులు, రూ.5లక్షల పూచీకత్తుపై అవినాశ్‌రెడ్డిని విడుదల చేసినట్లు తెలిసింది. అవినాశ్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే విడుదల చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు విడుదల చేసిన సిబిఐ, వివేకా హత్య కేసులో ఇప్పుడు అవినాశ్‌రెడ్డిని ఏ8గా చేర్చడం గమనార్హం. అవినాశ్‌రెడ్డి అరెస్ట్‌ను సిబిఐ గోప్యంగా ఉంచడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్ అని పేర్కొనవచ్చు.

**భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు: సునీత**

వైఎస్ భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని వివేకా కుమార్తె సునీత కోరారు. ఈ మేరకు సిబిఐ కోర్టులో లిఖితపూర్వక వాదనలు సమర్పించారు. వివేకా హత్య కేసు లోతుగా దర్యాప్తు జరుగుతున్న దశలో, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే సాక్షులను,దర్యాప్తును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. భాస్కర్‌రెడ్డి ప్రమేయంపై పలువురు సాక్షుల వాంగ్మూలాలు ప్రస్తావించారు. మరోవైపు వివేకా హత్య కేసులో సిబిఐ న్యాయవాదికి సాయం చేసేలా అనుమతించాలని సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 16కు సిబిఐ కోర్టు వాయిదా వేసింది.

## కరవు పాటల నేలలో కాళేశ్వరం నీళ్లు!

>> తెలుస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు వచ్చియి కాబట్టే పెద్ద యెత్తున వరి ధాన్యం పండిందన్నారు. గత పాలకుల హయాంలో ఎనాడు కూడ కరెంటు సరిగా ఉండలేదన్నారు. నేడు సిఎం కెసిఆర్ అధ్వర్యంలో 24 గంటలు కరెంటు ఇస్తున్నారని తెలిపారు. హైదారాబాద్ హైటెక్ సిటిలో కరెంటు ఎలా వస్తుందో అలాగే గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. పచ్చని పంటలతో కోన సీమను తలదన్నింది సిద్దిపేట అన్నారు. తెలంగాణ అభివృద్ధిని జీర్ణించుకోలేని వారు అర్థం పర్థం లేకుండా మాట్లాడుతున్నారని వారి వ్యాఖ్యాలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రాజేందర్, సుమలత చందు, సారయ్య, జాప శ్రీకాంత్‌రెడ్డి, మహేష్,రాజుగౌడ్, మల్లేశం, సత్తయ్య, యాదగిరి, కొల రమేష్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 687593
2nd Prize Rs.7000/- 79209
3rd Prize Rs.3500/-
15609 43430 43789 45997 61457
64758 76845 84326 91150 92656
4th Prize Rs.200/-
1986 2237 2352 3274 5631 7533 7774
7800 8104 9113
5th Prize Rs.100/-
0139 0709 2143 2443 2642 3036 7139
7653 7874 8305
6th Prize Rs.50/-
0012 1978 3828 5252 6194 7453 8886
0263 2035 3973 5290 6217 7470 9019
0408 2177 3987 5295 6334 7512 9118
0463 2240 4144 5367 6398 7591 9152
0567 2345 4220 5368 6431 7608 9256
0796 2408 4274 5565 6453 7709 9446
0814 2672 4533 5570 6495 7935 9577
0819 2946 4576 5588 6566 8066 9682
0825 3021 4602 5603 6671 8162 9711
1220 3323 4765 5630 6706 8339 9792
1376 3440 5006 5641 6770 8446
1445 3485 5031 5752 6885 8620
1694 3563 5047 5861 6990 8661
1720 3646 5098 6088 7019 8761
1739 3740 5127 6142 7039 8870

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 168530
2nd Prize Rs.7000/- 27913
3rd Prize Rs.3500/-
00068 03620 07000 30132 39574
43829 53204 72094 83834 89692
4th Prize Rs.200/-
0070 2641 3230 3813 5206 5256 5774
6081 6281 8705
5th Prize Rs.100/-
0855 1718 3048 3154 5057 5528 6601
7748 9594 9956
6th Prize Rs.50/-
0076 1348 2440 4696 5976 7318 8484
0147 1350 2626 4841 6004 7326 8498
0293 1361 3015 5118 6200 7463 8607
0428 1392 3096 5219 6251 7609 8820
0444 1450 3162 5244 6292 7803 8916
0472 1477 3247 5261 6348 7834 9030
0556 1527 3347 5266 6362 7954 9184
0582 1554 3492 5327 6371 7964 9430
0727 1682 3525 5359 6376 7966 9501
0783 1780 3794 5496 6430 7972 9746
0849 1886 4009 5579 6437 8146
1047 2027 4451 5595 6679 8169
1061 2183 4474 5796 6879 8221
1334 2290 4664 5884 6917 8301
1339 2336 4681 5925 7028 8338

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:08/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 858644
2nd Prize Rs.7000/- 05829
3rd Prize Rs.3500/-
01595 12332 13477 24786 50325
54361 80837 85440 87154 93284
4th Prize Rs.200/-
0274 2549 3101 3210 4504 4761 6435
6535 7238 9846
5th Prize Rs.100/-
0344 1915 2782 3725 4207 4582 4686
7274 8478 9549
6th Prize Rs.50/-
0078 0945 2318 4434 5369 7309 8646
0081 1098 2616 4435 5546 7510 8783
0090 1360 2784 4562 5704 7526 8911
0222 1365 2901 4567 5739 7556 9090
0267 1376 2924 4614 6117 7772 9333
0476 1466 3282 4650 6144 7824 9376
0506 1481 3481 4714 6183 7930 9406
0556 1681 3684 4763 6199 8124 9608
0615 1686 3736 4916 6307 8213 9773
0655 1806 3821 4970 6322 8236 9784
0687 1890 4021 4991 6579 8304
0754 1964 4260 5197 6606 8306
0757 2048 4305 5281 6855 8401
0913 2060 4364 5296 6988 8490
0924 2301 4407 5336 7127 8541

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 665525
2nd Prize Rs.7000/- 08880
3rd Prize Rs.3500/-
02406 14489 22860 31148 43079
51303 59701 80141 81618 94787
4th Prize Rs.200/-
0799 1003 1318 1923 2773 2889 5839
8454 8815 9332
5th Prize Rs.100/-
0084 0378 2076 2661 2969 7034 7639
8313 8514 8733
6th Prize Rs.50/-
0109 1491 2086 3354 5151 7350 8912
0197 1544 2162 3492 5183 7518 9001
0253 1628 2171 3574 5222 7529 9192
0255 1667 2196 3628 5392 7589 9266
0325 1688 2203 3931 5956 7626 9375
0417 1727 2483 4029 6166 7627 9575
0538 1759 2488 4106 6223 7657 9631
0615 1770 2735 4180 6227 7738 9742
0638 1782 2769 4246 6287 7864 9743
0729 1823 2834 4346 6342 7900 9864
0746 1836 2985 4483 6467 7920
0920 1843 3033 4531 7015 8051
0978 1892 3081 4590 7225 8415
1052 1987 3091 4741 7237 8420
1277 2072 3127 5049 7274 8716

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 194276
2nd Prize Rs.7000/- 17587
3rd Prize Rs.3500/-
15666 20098 21180 26394 27735
45457 60409 65250 79083 98594
4th Prize Rs.200/-
0992 1016 1924 4362 4691 5235 5355
6087 6267 7708
5th Prize Rs.100/-
2105 3577 3742 4578 4730 5238 5282
5649 6351 8897
6th Prize Rs.50/-
0005 1621 3780 5187 6212 7385 8869
0146 1669 3791 5190 6324 7616 8957
0180 1810 4070 5221 6695 7789 8993
0389 2318 4136 5421 6768 7791 9154
0485 2365 4161 5429 6886 7802 9250
0507 2485 4254 5436 6889 7851 9334
0680 2650 4284 5483 6894 7871 9393
0720 2705 4365 5487 6921 7886 9618
0963 2834 4497 5576 6925 8062 9748
1050 3105 4581 5688 7005 8088 9959
1252 3238 4600 5967 7012 8172
1331 3269 4864 5992 7134 8370
1357 3355 4880 6086 7214 8523
1492 3371 4902 6134 7254 8688
1545 3532 5050 6174 7368 8817

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 469687
2nd Prize Rs.7000/- 38157
3rd Prize Rs.3500/-
06617 09482 36144 46266 47174
47392 54357 54693 83133 96826
4th Prize Rs.200/-
0228 1723 3716 4958 5364 6360 7724
7866 8617 8914
5th Prize Rs.100/-
0198 0447 1284 1720 2557 3777 4700
4962 6813 9897
6th Prize Rs.50/-
0033 1454 4056 5631 7177 8390 9477
0274 2000 4084 5672 7199 8394 9493
0294 2283 4085 5722 7457 8396 9596
0305 2298 4118 5792 7543 8405 9612
0325 2390 4475 5869 7594 8414 9621
0361 2590 4521 5881 7794 8446 9622
0372 3062 4645 5888 7879 8601 9631
0460 3096 4739 6265 7892 8631 9661
0497 3102 4812 6356 7943 8790 9869
0521 3372 4929 6427 7972 8844 9972
0628 3612 5312 6483 8030 8925
0854 3673 5315 6588 8108 8987
0938 3842 5440 6596 8133 9224
1227 3949 5491 6654 8218 9277
1236 4007 5504 6672 8296 9437

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 213145
2nd Prize Rs.7000/- 93812
3rd Prize Rs.3500/-
28533 31677 47777 58138 61182
72331 80425 95160 95598 97715
4th Prize Rs.200/-
1418 2310 2666 3696 3871 4159 4638
5549 5854 9440
5th Prize Rs.100/-
0156 0723 1419 2172 3221 4513 4842
5121 6361 9180
6th Prize Rs.50/-
0044 2522 3461 4552 6263 7423 8940
0358 2806 3484 4614 6292 7436 9098
0665 2877 3537 4654 6305 7724 9215
0767 2903 3699 4731 6401 7752 9356
0818 2954 3739 4892 6418 7984 9420
1100 3015 3760 4976 6508 8042 9586
1125 3077 3809 5146 6542 8044 9717
1256 3096 3839 5663 6568 8060 9823
1396 3226 3866 5770 6610 8284 9922
1786 3245 3991 5794 6634 8301 9968
2015 3295 4100 5998 6676 8536
2139 3357 4121 6008 6693 8545
2292 3368 4243 6021 6827 8807
2302 3384 4324 6251 6961 8893
2307 3443 4368 6257 7371 8926

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 786988
2nd Prize Rs.7000/- 54388
3rd Prize Rs.3500/-
01460 04263 18563 26289 26604
55610 61118 68483 83168 83172
4th Prize Rs.200/-
0635 0703 0970 4123 5049 5608 6086
6244 6421 7309
5th Prize Rs.100/-
0276 0826 3244 4328 4498 4518 6393
7194 7917 9032
6th Prize Rs.50/-
0000 1090 3206 4910 6678 7999 9305
0053 1774 3248 5118 6829 8025 9337
0098 1874 3384 5247 6911 8224 9425
0129 1926 3514 5265 6922 8297 9625
0162 2353 3608 5327 7132 8309 9638
0192 2422 3784 5678 7200 8625 9790
0318 2438 3901 5710 7372 8737 9797
0331 2487 4051 5802 7499 8892 9828
0337 2489 4225 5828 7504 8895 9879
0419 2490 4271 5983 7584 8980 9984
0437 2513 4386 6004 7770 9013
0529 2676 4459 6007 7916 9131
0758 2679 4479 6211 7926 9186
0833 2806 4542 6215 7928 9203
1016 3186 4604 6269 7958 9304

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 946207
2nd Prize Rs.7000/- 26134
3rd Prize Rs.3500/-
05883 06675 27536 29567 34884
36799 38502 53762 91014 94997
4th Prize Rs.200/-
0036 0959 1215 2473 2867 3050 3316
3571 4132 8155
5th Prize Rs.100/-
1936 3315 3514 5387 5573 5585 6736
7098 7719 8660
6th Prize Rs.50/-
0094 1095 3714 4947 6236 7693 8515
0119 1169 3895 5117 6269 7762 8543
0148 1307 3916 5123 6286 7795 8859
0245 1329 4022 5219 6288 7927 8969
0316 1905 4048 5226 6567 7952 9118
0444 2182 4066 5396 6791 8013 9169
0654 2311 4142 5566 6897 8033 9177
0714 2382 4149 5682 6914 8130 9527
0852 2487 4290 5687 7065 8152 9663
0891 2894 4296 5827 7084 8167 9927
0904 2909 4375 5963 7088 8339
0982 3087 4408 5966 7180 8349
1019 3138 4417 6086 7303 8399
1021 3363 4759 6145 7557 8500
1022 3413 4921 6176 7564 8503

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 373501
2nd Prize Rs.7000/- 65739
3rd Prize Rs.3500/-
09613 12943 31521 52512 58273
78918 82002 83873 95435 98509
4th Prize Rs.200/-
0047 1276 2372 2477 3980 5404 6832
8131 8424 9223
5th Prize Rs.100/-
0418 0428 0785 2274 2994 4230 5360
8145 8886 9944
6th Prize Rs.50/-
0041 1875 3263 4784 6647 7657 8930
0078 1899 3447 5121 6669 7712 8950
0391 1927 3477 5359 6837 7867 9030
0484 1964 3522 5385 6872 7951 9049
0706 2068 3596 5394 6924 8033 9306
0867 2078 3753 5611 7036 8075 9329
0989 2376 3894 5712 7042 8078 9589
1096 2725 3904 5863 7148 8165 9746
1114 2796 3939 5949 7240 8225 9835
1126 2801 3989 6077 7333 8297 9994
1177 2876 4095 6080 7441 8498
1335 2917 4164 6178 7443 8534
1446 3051 4505 6419 7458 8800
1686 3136 4632 6454 7589 8829
1751 3180 4652 6633 7599 8879

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 351327
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
16679 27213 27802 38508 49649
51767 62211 73500 84504 84964
4th Prize Rs.200/-
1708 2118 3696 3819 4062 6852 7116
8298 8480 8750
5th Prize Rs.100/-
1838 4815 5465 5664 6202 6556 7164
8789 8999 9389
6th Prize Rs.50/-
0025 1727 3391 4448 5868 7437 8915
0209 1818 3404 4753 6011 7449 9084
0270 1926 3532 4807 6128 7537 9102
0442 2012 3541 4975 6219 7673 9281
0472 2028 3606 5012 6231 7736 9331
0535 2070 3828 5064 6242 7790 9642
0562 2080 3858 5295 6365 7795 9648
0599 2109 3876 5315 6401 7838 9674
0845 2302 3877 5363 6712 7936 9778
0970 2438 3895 5439 6805 8002 9875
1111 2470 3935 5587 7078 8431
1458 2547 3984 5606 7141 8490
1511 2728 4001 5818 7226 8590
1686 2841 4193 5823 7260 8666
1705 2886 4358 5866 7262 8701

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 948563
2nd Prize Rs.7000/- 61108
3rd Prize Rs.3500/-
15829 26617 37369 48802 59429
61624 72489 83452 83710 94517
4th Prize Rs.200/-
0515 2155 2538 4346 5006 6496 6753
8268 8880 9093
5th Prize Rs.100/-
3091 3724 5331 5633 6640 6716 7367
7518 7592 8475
6th Prize Rs.50/-
0055 1489 2754 3918 5578 7376 8994
0056 1571 2799 4045 5761 7563 9164
0059 1584 2800 4048 5814 7572 9216
0083 1672 2896 4380 5816 8225 9426
0193 1697 2961 4490 5914 8319 9508
0205 1704 3093 4509 6093 8378 9658
0367 1737 3287 4545 6213 8428 9719
0421 1739 3346 4596 6573 8533 9863
0485 1749 3419 4600 6593 8544 9875
0722 1819 3499 4683 6976 8568 9897
1092 1853 3526 4738 6977 8577
1241 1889 3827 5039 7052 8611
1300 2054 3833 5101 7168 8667
1351 2149 3889 5215 7268 8704
1415 2160 3891 5372 7361 8874

# ‘చేప ప్రసాదం’ రెడీ

>> తెలంగాణ పాడిపరిశ్రమ,పశుసంవర్ధకశాఖ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ కోరారు.వివిధ విభాగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్షించారు.పోలీసు,రెవెన్యూ,అర్అండ్‌బి.వాటర్ వర్క్స్,మత్స్య, సమాచార, విద్యుత్, వైద్య,జిహెచ్‌ఎంసి,అగ్నిమాపక,జలమండలి,ట్రాఫిక్ తదితర శాఖల సమన్వయంతో రోగులకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యం కలుగ కుండా అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.ముఖ్యంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేస్తూ తగు చర్యలు తీసుకునేందుకు ప్రజలకు తగు సూచనలు అందించేందుకు వీలుగా పోలీసు సమాచార,రెవెన్యూతదితర శాఖల అధికారులతో కూడిన కంట్రోల్ రూంను ఏర్పాట్లు చేశారు.ఇందులో తెలుగు,హిందీ,ఉర్దూ తదితరభాషలో ప్రజలకు సూచనలు ఇచ్చేందుకు అనౌన్సర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే బ్యారికేడింగ్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,సూచికలు,మంచినీరు,షెడ్లు,పారిశుద్ధ్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేశారు.రోగులకు అత్యవసర పరిస్థితుల్లో చికిత్సలు అందించడానికి వీలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఆరోగ్య శిభిరాలు 4,అంబులెన్స్ 4,సర్వీసులు,కూడా సిద్ధం చేశారు.మత్స్య శాఖ ద్వారా ఇప్పటికే లక్షకు పైగా చేపపిల్లలు సిద్ధం చేశారని,34 టోకెన్ కౌంటర్లు,34 చేప పిల్లల కౌంటర్లు ఏర్పాటు చేశారు. తెలిపారు.జలమండలి ద్వారా మంచి నీటి ట్యాంకర్లు త్రాగునీటి ప్యాకెట్లు సిద్ధం చేసినట్లు చేశారు.హైదరాబాద్ ఆర్‌డిఓతో పాటు ఆయామండల తహాసిల్దార్లు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

**75చోట్ల సిసి కెమోరాలు ఏర్పాట్లు....**

నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో జరిగే చేపప్రసాదాన్ని తిలకిచేందుకుగాను సమాచారశాఖ తో పాటు పోలీసులువిభాగం ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతి కదలికను తెలుసుకు నేందుకు గాను 75సిసి కెమెరాలు ఏర్పాట్లు చేశారు.చేప ప్రసాదం ముగిసే వరకు కొన సాగుతుంది. నగర అదనపు ట్రాఫిక్ కమీషనర్ సుధీర్ బాబు పర్యవేక్షణలో ఈనెల9,10 తేదిలలో చేప ప్రసాదం కోసం వాహనాదారుల కోస ం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అఫ్జల్‌గంజ్‌వైపునుంచి వచ్చే వాహనాలను ఎంజె మార్కెట్ చౌరస్తానుంచి అబిడ్స్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు.అదే విధంగా నాంపల్లివైపునుంచి గాంధీభవన్ వైపు వచ్చే వాహనాలను బషీర్‌బాగ్ జగ్జీవన్ రాం విగ్రహం నుంచి అబిడ్స్‌వైపు మళ్లించనున్నట్లు వివరించారు.అదేవిధంగా ఎక్మినార్ వైపు ట్రాఫిక్ రద్దీని బట్టి తగ్గిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.చేపప్రసాదం కోసం వచ్చేవారు తమ వాహానాలను ఇందిరా ప్రియదర్శిని జూనియర్ కళాశాల,గగహన్ విహార్,గృహ కాంప్లెక్స్,గాంధీభవన్ టిఎన్‌జి భవన్ ముందు పార్కింగ్ చేసుకో వచ్చునన్నారు. బత్తిని హరినాథ్‌గౌడ్ సోదరులు ఈనెల 9వ తేదిన దూద్‌బౌలిలో తమ నివాసంలో ప్రత్యేక పూజలు చేసి చేం ప్రసాదాన్ని భారీ పోలీసు బందోబస్తుమధ్య నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానికి తీసుకు రానున్నట్లు చెప్పారు.34 కౌంటర్ల ద్వారా చేప ప్రసాదాన్ని అందచేయడ జరుగుతుందనా న్నరు.బత్తిని సోదరులు ఉచితంగా చేపప్రసాదం ఆస్తమా రోగులకు అందిస్తున్నారు.ఆర్‌టిసి రైల్వేస్టేషన్లు,బస్‌స్టాండ్‌లతో పాటు విమానాశ్రయం తదితర ప్రాంతాల నుంచి 60 ప్రత్యేక బస్సులు నడుపుతారన్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ అజంతా గేట్ వద్ద ఏర్పాటు చేసిన 34భారీ కేడ్‌లలోవెళ్లే ఆస్తమా రోగులు అర కిలో మీటర్ తరువాత గాంధీదర్శన్ ముందు 34 కేంద్రాల ద్వారా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చేప ప్రసాద టోకెన్‌లను కౌంటర్‌లలో తీసుకు వలసి ఉంటుంది.ఈ ప్రాంతంలో ఎలాంటి తొక్కి సలాటకు తావులేకుండా అన్ని విభాగాల అధికారులు ఏర్పాట్లు చేశారు.25రూపాయలు చెల్లించి టోకెన్ తీసుకున్న తరు వాత నేరుగా భారీ కేడ్‌ల వెంబడి మరో అరకిలోమీటర్ వెళ్లి ఆస్తమా రోగులు కమలా నెహ్రూపాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో చేపపిల్లలను తీసుకుని కొద్ది దూరంలో చేపప్రసాదాన్ని స్వీకరించాల్సి ఉంటుంది.అక్కడేనేరుగా చేపిల్లల ద్వారా ప్రసాదాన్ని అందించే బత్తిని సోదరులు ఉచితంగా కార్తె ప్రసాదాన్ని అందచేస్తారు.

**భారీ పోలీసు బందోబస్తు...**

చేపప్రసాద పంపిణిలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా భారీ ఎత్తున్న భారీ కేడ్లను ఏర్పాటు చేశామన్నారు.1400పోలీసుతో భారీ బందోబస్తు చేపడుతున్నట్లు సెంట్రల్‌జోన్ అబిడ్స్ ఎసిపి పూర్ణచందర్ వివరించారు.వీరితోపాటు మంది వ్యాలంటీర్ల కూడా విధులు నిర్వహిస్తున్నారన్నారు.సిసికెమెరాల ద్వారా గ్రౌండ్స్‌లోని అని మూలలా నిఘా ముమ్మరం చేశామన్నారు.ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని మెటల్ డిటెక్టర్‌లతో క్షుణంగా తనిఖీలు చేసి లోనికి అనుమతిస్తామన్నారు.చేపప్రసాదం కోసం పొరుగు రాష్ట్రాల నుంచి ఆస్తమా రోగులు పెద్దఎత్తున్న తరలిరానున్నారు.

# కేరళను తాకిన ‘నైరుతి’

>> మన్నార్‌తో పాటు, ఆగ్నేయ, మధ్య, ఈశాన్య బంగాళాఖాతానికి గురువారం నైరుతి రుతుపవనాలు వ్యాపించాయని పేర్కొంది. రుతుపవనాల ఆగమన ప్రభావంతో కేరళలో గత 24 గంటలుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అలప్పుజా, ఎర్నాకుళం ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రానున్న రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కర్నాటక, తమిళనాడు మీదుగా కదిలేందుకు వాతావరణం అనుకూలంగా ఉందని తెలిపింది. మరో వారం రోజుల్లో ఈ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమలోకి ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1వ తేదీన కేరళను తాకుతుంటాయి. కొన్ని సార్లు ఏడు రోజుల అటూ ఇటూ అయ్యే అవకాశం ఉంది. రుతుపవనాలు జూన్ 4వ తేదీన కేరళ తీరాన్ని తాకుతాయని గత నెలలో భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే ఈ అంచనాలకు నాలుగు రోజుల పాటు, ఆలస్యంగా రుతుపవనాలు రావడం జరిగింది. ఇదే సందర్భంలో ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమేట్ మాత్రం ఈ నెల 7వ తేదీన నైరుతి రుతుపవనాలు వస్తాయని అంచనాలు వెల్లడించింది. మూడు రోజులు అటూ ఇటూ కావచ్చని తెలిపింది. అరేబియా సముద్రంలో ఏర్పడ్డ బైపా తుపాను ప్రభావం వల్ల రుతుపవనా రాక ఆలస్యం అయ్యే అవకాశం ఉందని ఇదివరకే వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. రుతుపవనాలు కేరళ తీరానికి బలహీనంగా కదలొచ్చని పేర్కొన్నారు. భారత ద్వీపకల్పంలోని ఇతర ప్రాంతాలకు రుతుపవనాలు వ్యాపించడం సైతం జాప్యం జరిగే అవకాశం ఉందని చెప్పారు. బిపర్జాయ్ ప్రభావంతో వర్షాలు కురిసినా, రుతుపవనాల విస్తరణ ఆలస్యం అయ్యే వీలుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. అయితే ఇది రుతుపవనాలపై తుపాను ప్రభావం పెద్దగా పడలేదని స్పష్టం చేశారు.

**తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలే**

తెలంగాణలో మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వార్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వర్షాతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలియచేశారు. దక్షిణ చత్తీస్‌ఘడ్ పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం బలహీనపడిందని పేర్కొంది. దీని ప్రభావంతో మూడు రోజుల పాటు రాస్టంలో అక్కడక్కడ వడ గాల్పులు వీచే అవకాశం ఉందని తెలియచేసింది.



ఉక్రెయిన్‌లో కఖోవ్కా డ్యామ్‌ను రష్యా పేల్చేయడంతో వీధుల్లోకి చేరిన వరద నీరు

## రూ.2 కోట్ల నకిలీ విత్తనాలు స్వాధీనం

>> కోనుగోలు చేసి వాటిని కర్ణాటక రాష్ట్రంలో నిర్వహిస్తున్న విత్తనాల కంపెనీలకు తరలించి అక్కడ విత్తన శుద్ధీ చేసేవారు. రాష్ట్ర ప్రభుత్వం నిషేదించిన బిజి3, ఎచ్‌టి పేరుగల పత్తి విత్తనాలు గడ్డి మందును తట్టుకోని ఎక్కువ మార్లు కలుపు తీయాల్సిన అవసరం ఉండదని పేరున్న విత్తనాల కంపెనీల పేర్లతో ఆకర్షనీయంగా ప్యాకెట్లను తయారు చేసి తెలంగాణ మహారాష్ట్రకు చెందిన డీలర్లకు రైతుకు విక్రయించేవారు. అనుమతులు కలిగిన రుషి, శ్రీగణేశ్ విత్తన శుద్ధీ కంపెనీ ద్వారా గుజరాత్ రాష్ట్రంలోని నర్మదాసాగర్ కంపెనీ నుండీ దిగుమతి అయిన విత్తనాలు ఈ కంపెనీల ద్వారా ఉప విక్రయ అనుమతి దారుడిగా తెలంగాణలోని వివిద జిల్లాలకు విత్తనాలు విక్రయించేవారు. ఇదే అదనుగా భావించి అసలైన నర్మదా కపంపెనీకి చెందిన విత్తన ప్యాకెట్లను తీసిపోని విధంగా విత్తన ప్యాకెట్లను చేసి తెలంగాణలోని వివిధ జిల్లాలో మరో ముఠా విక్రయించేవారు. నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి జితెందర్ రెడ్డి, మామునూర్ ఎసిపి కృపాకర్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి తిరుమల్, వరంగల్ హన్యకొండ జిల్లాల వ్యవసాయ అధికారులు ఉషాధయాల్, దవిందర్ సింగ్, ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, అల్లం రాంబాబు, ఎస్.శ్రీనివాస్, మడికొండ సిఐ జి.వేణు, ఏనుమాముల ఇన్స్‌పెక్టర్ ఎ.మహెందర్ ఎస్సైలు సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించారు.

## తెలంగాణలో 12, ఎపిలో 5.. కొత్త మెడికల్ కాలేజీలు

>> కాలేజీలు మంజూరు కావడం చాలా గర్వకారణమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లో మంకమ్మతోట పురాతన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నగర మేయర్ సునీల్‌రావుతో కలిసి ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేయడంతో పాటు కరీంనగర్ జిల్లా మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వారం - వర్జ్యం

9-6-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
షష్ఠి రా.08-12; ధనిష్ఠ రా.09-10
వర్జ్యం తె.03-53 ల 05-22
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వారఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విద్యార్థులకు విజయం. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**సింహం:** వ్యాపారులకు యథాతథం. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** వ్యాపారులకు పోటీ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని దృఢ నిశ్చయం చేసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. వివాదాలకు దూరంగా వుండండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## దూసుకెళ్లిన ‘అగ్ని’ జ్వాల

>> వెల్లడించారు. ఎపిజె అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డివో) బుధవారం రాత్రి ఈ ప్రయోగం నిర్వహించింది. అభివృద్ధి దశల్లో మూడు సార్లు విజయవంతంగా పరీక్షించారు. ఇక దళాల్లోకి ప్రవేశపెట్టే ముందు తొలిసారి అగ్ని ప్రైమ్‌ను రాత్రి సమయంలో టెస్ట్ చేశారు. రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ వంటి వాటిని విభిన్న లొకేషన్లలో అమర్చి దీన్ని ప్రయోగించారు. క్షిపణి పూర్తిస్థాయి సామర్థ్యం అందుకుందని ఈ పరీక్షతో తేలింది. దీన్ని సాయుధ దళాల్లో ప్రవేశపెట్టేందుకు మార్గం సుగమమైందని డిఆర్‌డివో సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ ప్రయోగం ఫలించడంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, డిఆర్‌డివో, సాయుధ దళాలను అభినందించారు. షార్ట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి అయిన ఇది 1000-1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను సునాయాసంగా ఛేదించగలదు. 1000కిలోల వరకు అణువార్ హెడ్‌ను మోసుకెళ్లగల సామర్థ్యం దీని సొంతం. రెండు స్టేజీలు గత ఈ క్షిపణి అగ్ని-1 కంటే తేలికగా ఉండడం విశేషం. 4000 కిలోమీటర్ల రేంజ్ కలిగిన అగ్ని-4, 5000 కిలోమీటర్ల రేంజ్ కలిగిన అగ్ని-5 ఫీచర్లను కూడా అగ్ని ప్రైమ్‌లో మిళితం చేశారు. అగ్ని సిరీస్‌లో ఇది ఆరో క్షిపణి.

## మాగుంట రాఘవ్‌కు బెయిల్ -సుప్రీంకు ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** ఢిల్లీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవ్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు బెయిల్ పిటీషన్‌ను తిరస్కరిస్తే ఢిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చిందని కోర్టు దృష్టికి అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) తీసుకొచ్చారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌పై వెంటనే విచారణ చేపట్టి స్టే ఇవ్వాలని ఏఎస్‌జీ కోరారు. ఈడీ దాఖలు చేసిన పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపడతామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ రమేశ్ బిందాల్‌తో కూడిన వెకేషన్ బెంచ్ తెలిపింది. మాగుంట రాఘవకు 15 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ బుధవారం ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బెయిల్ కోసం ఆయన చూపిన కారణాలు సరైనవి కావని, సమీప బంధువుల ఆరోగ్యం బాగోలేదని కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌లో ఈడీ పేర్కొంది. ఈ నేపథ్యంలో శుక్రవారం విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ అంగీకారం తెలిపింది.

## దేశీయ రూట్లలో 61% తగ్గిన విమాన టికెట్ ధరలు

### కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా



**న్యూఢిల్లీ, జూన్ 8:** విమానయాన రంగంలో ఢిల్లీనుంచి బయలుదేరే కొన్ని రూట్లలో ఈనెల ఆరవ తేదీ భారీగా తగ్గించాయని, 14నుంచి 61శాతం రేట్లు తగ్గినట్లు ఆశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. ఈనెల 6వ తేదీ జరిగిన ఎయిర్‌లైన్స్ సలహా కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. డిజిసిఎ, మంత్రిత్వ శాఖల నిత్యపర్యవేక్షణ కారణంగానే విమానయానరంగంలో రేట్లు గణనీయంగా తగ్గినట్లు సింధియా వివరించారు. ఢిల్లీనుంచి శ్రీనగర్, లేహ్, పూణె, ముంబయి రూట్లకు విమానఛార్జీలు గణనీయంగా తగ్గినట్లు ఆయన చెప్పారు. డిజిసిఎ, మంత్రిత్వశాఖలు నిత్యం ఈ రేట్ల వివరాలను పర్యవేక్షిస్తున్నాయని సింధియా అన్నారు. టికెట్ల ధరలను నిర్ణయించేందుకు ఆల్గోరిథమ్ వ్యవస్థను అనుసరిస్తుందని, వివిధ అంశాలను పరిగణనలోనికి తీసుకోవడంతోపాటు మార్కెట్‌స్థితిగతులను కీలకంగా అంచనావేస్తామన్నారు. విమానసంస్థలకు టికెట్లధరలు ఫిక్స్‌చేసుకునేందుకు హక్కులు ఉన్నాయని, మార్కెట్ నియంత్రణకు అనుగుణంగా ఏవియేషన్ మార్కెట్ వృద్ధిని బట్టి టికెట్లు ఉంటాయన్నారు. మార్కెట్ సీజనల్ డిమాండ్‌కు అనుగుణంగాధరలు ఉంటాయని సామర్థ్యం తక్కువగా ఉండి డిమాండ్ ఎక్కువ ఉన్నా, నిర్వహణ వ్యయాలు తగ్గనిపక్షంలో రేట్లు ఎక్కువ ఉంటాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అయితే ప్రైవేటు ఎయిర్‌లైన్లకు కూడా సామాజిక బాద్యత ఉన్నదని, నిర్ణీత పరిమితికి లోబడి టికెట్లధరలు పెంచాల్సి ఉంటుందన్నారు. ఈ రంగంలో మంత్రిత్వశాఖ ఫెసిలిటేటర్‌గా మాత్రమే ఉంటుందని, నియంత్రణాధికారాలు ఉండవన్నారు. ఎయిర్‌లైన్స్ అడ్వయిజరీ గ్రూప్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. స్వీయనియంత్రణలో ధరలు ఫిక్స్‌చేసుకోవచ్చని, అయితే అందుబాటుధరలను కల్పించాలని సింధియా సమావేశంలో ఎయిర్‌లైన్స్‌కు సూచించారు. మణిపూర్‌లోను, ఇటీవల ఒడిశాలో కూడా అనుకోని సంఘటనలు జరిగాయని, వీటిదృష్ట్యా ధరలను కొంతమేర జాగ్రత్తగా అమలుచేయాలనిసూచించారు. ఢిల్లీనుంచి శ్రీనగర్, లేహ్, ముంబయి, పూణె, అహ్మదాబాద్, బెంగళూరు నగరాలకు ధరలు ఎక్కువ ఉన్నాయని కూడా వెల్లడించారు. దేశీయ రూట్లలో టికెట్‌ధరలు అత్యధికంగా ఉండటంవల్లనే ప్రయాణీకులను అంతగా విమానయానం ఆకర్షించడంలేదని ఆయన అభిప్రాయం వ్యక్తంచేసారు.

## పేపర్ లీకేజ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో మరో ఇద్దరికి బెయిల్ లభించింది. ఈ కేసులో నిందితులైన తండ్రీకుమారుడు మైబయ్య,జనార్దన్‌లకు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ఆ ఇద్దరు నిందితులను ఏప్రిల్ 21న సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. డాక్యా నాయక్ నుంచి తన కుమారుడి కోసం ఏఈ ప్రశ్నపత్రాన్ని మైబయ్య రూ.2లక్షలకు కొనుగోలు చేసినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. తాజాగా ఈ ఇద్దరికి బెయిల్ మంజూరు చేయడంతో ఈ కేసులో ఇప్పటివరకు బెయిల్ పొందిన వారి సంఖ్య 17కి చేరింది. దీంతో ఇప్పటి వరకు ఈ కేసులో 39 మంది అరెస్ట్‌లో ఉన్నారు.



## చైనా నుంచి వచ్చే ప్రతి ఒక్క నిపుణుడిపై కేంద్రం నిఘా

### వీసాల జారీలో జాప్యం

**చైనా, జూన్ 8:** భారత్‌ను సందర్శించేందుకు ఆసక్తి చూపిస్తున్న చైనా జాతీయులపై కేంద్ర ప్రభుత్వం సునిశిత పరిశీలన అమలు చేస్తోంది. వారికి వీసాలను మంజూరు చేసే విషయంలో భారత్‌లో వారి పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. దీంతో ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయని పరిశ్రమ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. డిక్సన్ టెక్నాలజీస్ అనే భారత కంపెనీ రూ.400 కోట్లతో రిఫ్రిజిరేటర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనతో ఉంది. చైనా నుంచి ఇంజినీర్లు వస్తే కానీ పని కాదు. కానీ వారికి వీసాలు లభించడం లేదు. దీంతో తమ ఇంజినీర్లను శిక్షణకోసం చైనా తైవాన్ పంపించాలని పలు కంపెనీలు భావిస్తున్నాయి. దాదాపు అన్ని కేసుల్లోనూ ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొంది.

మన దేశంలో పిఎల్‌ఐ కింద పరిశ్రమల ఏర్పాటుకు చాలా కంపెనీలు ముందుకు వస్తున్నాయి. కానీ వాటి ఏర్పాటుకు చైనా కంపెనీల సహకారం కావాల్సి వస్తోంది. తమ ప్లాంట్ల ఏర్పాటుకు చైనా సాంకేతిక అనుభవం అవసరమని, వారిని అనుమతించకపోతే భారత్‌లో తయారీ లక్ష్యాలకు విఘాతం కలుగుతుందని డిక్సన్ టెక్నాలజీస్ ఎండీ అతుల్ లాల్ పేర్కొన్నారు. టాటా గ్రూపు కంపెనీ వోల్టాస్, చైనా కంపెనీ హైలీ ఇంటర్నేషనల్‌తో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రతిపాదించింది. ఇరు సంస్థల సంయుక్త కంపెనీ రూ.500 కోట్లతో ఇన్వర్టర్ ఏసీ కంప్రెషన్లను తయారు చేయనున్నాయి. దీనికి కూడా అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయి. చైనాకు చెందిన స్మార్ట్ ఫోన్ కంపెనీకు భారత్‌లో సిఇఒలు లేరు.

వీసాలకు ఆమోదం రాకపోవడంతో కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. వివో ఇండియా సిఇఒ జెరోమ్ చెన్, ఒప్పో ఇండియా సిఇఒ ఎల్విస్ జూ, సేల్స్ డైరెక్టర్ చెన్ మిన్, షావోమీ ఇండియా హెడ్ అల్విన్ సే వీసా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. కరోనా ముందు నాటితో పోలిస్తే భారత్‌లో పనిచేసే చైనీయుల సంఖ్య మూడింట ఒక వంతకు తగ్గిపోయినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. భారత్‌లో పనిచేసే కంపెనీలు ఇక్కడి నైపుణ్యాలపైనే ఆధారపడాలన్నది కేంద్రం ఉద్దేశ్యంగా ఉంది. కానీ ఇందుకు సమయం తీసుకుంటుందని పరిశ్రమ అంటోంది.

## దివ్యాంగ గురుకులాల్లో టీచర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలోని దివ్యాంగ గురుకుల పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర దివ్యాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ పర్సన్స్ సాధికారత విభాగం దరఖాస్తులను అహ్వానిస్తోంది. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైన్డ్ టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తంగా 30 పోస్టులను భర్తీ చేయనుండగా, ఇందులో టైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు 15, సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైన్డ్ టీచర్ పోస్టులు 15 ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్, బ్యాచిలర్ డిగ్రీ, బీఈడీ, డీఈడీ, స్పెషల్ బీఈడీ ఉత్తీర్ణతతో పాటు, టెట్ స్కోరు సాధించి ఉండాలని స్పష్టం చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 14వ చివరి తేదీగా పేర్కొంది.

# 21 రోజుల సంబురాల పేరిట కోట్లు వ్యయం

### 18.25 లక్షల ఎకరాలకు కొత్తగా నీరిచ్చినట్లు చెప్తున్నారు.. శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో 21 రోజుల సంబురాలు చేసుకోంటుందని, మంచినీళ్ల సంబురాల పేరుతో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు నీటిపారుదల రంగానికి రూ.1లక్షా 55వేల 210 కోట్ల 86లక్షలు రూపాయలు ఖర్చు చేసిందన్నారు. దీనిద్వారా 17లక్షల 23 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించినట్లు చెబుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో విడుదల చేసిన ప్రగతి నివేదికలో చెప్పిందన్నారు. అదే నివేదికలో ఇంకో విచిత్రమైన మాట చెప్పారన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే 18.25లక్షల ఎకరాలకు కొత్తగా సాగు నీరిచ్చామని చెప్పింది. ఇది కాకుండా ఆ ప్రాజెక్టు ద్వారానే 18.82లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని చెబుతోంది. ఇదెట్టా సాధ్యం అన్నారు.

అదే నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తావన వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా 19లక్షల 63 వేల ఎకరాల ఆయకట్టును సృష్టించనట్లు చెప్పారు. అట్లాగే ఇరిగేషన్‌శాఖ వెబ్‌సైట్‌లో కాళేశ్వరం ద్వారా 57వేల ఎకరాలకు సాగునీరిందించనట్లు చెప్పారు. ఇందులో ఏది నిజం? మీ వన్ని తప్పుడు లెక్కలు, అంకెల గారడి చేస్తున్నారడనానికి చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు.

రీ డిజైన్ల పేరుతో లక్షలపైగా కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో సాధించేదేమిటయ్య అంటే గుండు సున్నా అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల యేటా విద్యుత్ చార్జీల ద్వారా ప్రజలు మీద పడే భారం ఎంతో తెలుసా? అన్నారు. 8వేల 677 కోట్ల రూపాయలు అన్నారు. అంటే ఒక్క రూ.47వేల ఖర్చు అవుతుందన్నారు. 18.25లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరిచ్చినట్లు చెబుతున్నారు, దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ ఛేశారు. 2014 టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా కట్టిన ప్రాజెక్టుల వల్ల ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. డిఓఈఎస్ లెక్కల ప్రకారం తెలంగాణ భౌగోలిక విస్తీర్ణం 2.76కోట్ల ఎకరాలు ఉంటే 61.77లక్షల ఎకరాలు అని, అటవీ భూమి 34.59లక్షలు, భీడు భూములు 22.33లక్షల ఎకరాలు ఉన్నాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కారణంగా మన వాటా నీళ్లు కూడా మనకు దక్కకుండా పోయాయన్నారు. ప్రధానంగా కృష్ణా నదీ జలాలను కాపాడడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు.

నేను చెప్పేవన్ని పచ్చి నిజాలే అన్నారు నీకు దమ్ముంటే నేనే చెప్పేది అబద్దాలనుకుంటే బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. నీటి ప్రాజెక్టుల పేరుతో నవ్వు దోచుకున్నదెంత? నీళ్లు ఇచ్చింది ఎంత? సొంత ఫాంహౌజ్‌కు వాడుకున్నదెంత? నీటి కేటాయింపులలో ఏపికి, మహారాష్ట్రకు దొచిపెట్టింది ఎంత? అంటూ ప్రశ్నించారు. ఈ వివరాలు బయట పెట్టేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు సంబంధించిన ఏర్పాటు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు అవుతున్నారన్నారు.

### సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యరంగాల్లో

# దేశంలోనే అగ్రభాగాన తెలంగాణ

- **చెరువుల పండుగ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యం తదితర రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. తాళ్ల చెరువు, అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులపై నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో సాగునీటికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు , పట్టణ ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... సమైఖ్య పాలనలో సాగునీటి కోసం ఎదుర్కొన్న కష్టాలు మళ్లీ రావద్దనే రాష్ట్రంలో సాగునీటి కోసం ప్రత్యేకంగా ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో 60, 70 ఏళ్లుగా ఉన్న రాష్ట్రాల కంటే 9 ఏళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి వ్యవస్థ తెలంగాణ రూపాన్ని మార్చిందని వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ఒకప్పుడు దుర్గంధానికి నిలయంగా ఉండేదని తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి ఆహ్లాదాన్ని పంచుతున్నామని మంత్రి తెలిపారు. నేడు కృష్ణా నీటితో వనపర్తి చుట్టూ ఉన్న చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయన్నారు. అన్యాక్రాంతమైన రాజనగరం అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులను



బతుకమ్మ, బోనాలతో చెరువుల దగ్గరికి వెళ్తున్న మహిళలు

ఆధునీకరించామని గతంలో చెప్పిన విధంగా ఎవరూ ఊహించని విధంగా చెరువులను బాగు చేయడంతో పట్టణంలో ఇళ్లల్లో ఉండే బోర్లు రీచార్జ అయ్యాయని గతంలో నీళ్లు లేక పాడి పశువులు మేతలకు వలస పోయేవని, నేడు పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని మంత్రి తెలిపారు. మురికినీళ్లు చెరువుల్లో చేరకుండా నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామని అది పూర్తయితే వనపర్తి మరింత సుందరంగా కనిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో

## ముస్లింలకు ఒబిసి రిజర్వేషన్లు

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్ గంగారాం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రిజర్వేషన్లపై జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 4 శాతం ఒబిసి రిజర్వేషన్లను ముస్లిం వర్గాలకు ఇస్తున్నారని ఆరోపించారు. దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్ల వ్యవస్థ లేదని, కుల ప్రాతిపదికన జనగణన నిర్వహించడం మా పని కాదన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే తాము జనగణన నిర్వహిస్తామని తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో ఒబిసి రిజర్వేషన్లలో రిగ్గింగ్ జరుగుతోందని బంగ్లాదేశ్ నుండి వచ్చే ముస్లింలతో పాటు, రోహింగ్యాలను కూడా ఒబిసి జాబితాలో చేర్చారన్నారు. దాంతో 118 ముస్లిం కులాలు ఒబిసి రిజర్వేషన్లు పొందుతున్నాయని ఆరోపించారు.

## భారీగా పెరిగిన చికెన్ ధరలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** చికెన్ ధరలు భారీగా పెరిగాయి. కిలో చికెన్ ధర ఇప్పటి వరకూ 240 రూపాయలు ఉండగా, అది ఇప్పుడు 300 రూపాయలకు చేరింది. దీంతో చికెన్ కొనాలంటేనే మాంసాహార ప్రియులు ఠారెత్తుతున్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో కోళ్ల సంఖ్య తగ్గి చికెన్ ధరలపై ప్రభావం పడుతోంది. దీనికి తగినట్లుగా వివాహాలు, ఇతర ఫంక్షన్లు వంటి కార్యక్రమాలు జరుగుతుండడంతో చికెన్‌కు డిమాండ్ పెరిగింది. గత నెల కిలో 154 రూపాయలు ఉన్న ధర నెల మధ్యలో 200 రూపాయలకు, నెలాఖరుకు 250 రూపాయలు దాటింది. తాజాగా 300 రూపాయలను చేరుకుంది. ఈ నెల మొత్తం ఇదేధర కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

### మృగశిర కార్తె తొలి రోజు..

## రాష్ట్రంలో కిటకిటలాడిన ఫిష్ మార్కెట్లు



**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** మృగశిర కార్తెతో తెలంగాణ వ్యాప్తంగా చేపల మార్కెట్లు కిటకిటలాడాయి. ప్రధానంగా మృగశిర కార్తె తొలి రోజులలో చేపలు తినడం ఆనవాయితీ కావడంతో గురువారం రాష్ట్రంలోని చేపల మార్కెట్లలో రదీన్ద నెలకొంది. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ దయారా చేపల మార్కెట్‌కు వందల కొద్దీ లారీల్లో చేపలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, కృష్ణ, గుంటూరు, విశాఖపట్నంతో పాటు, ఇతర ప్రాంతాల నుండి వేలాది టన్నుల బొచ్చ, కొర్రమీను, బంగారుతీగ తదితర రకరకాల చేపలు హైదరాబాద్ మార్కెట్లకు వచ్చాయి. చేపలకు డిమాండ్ పెరగడంతో వాటి ధరలు మరింతగా పెంచేశారు. హోల్ సేల్ మార్కెట్లలో సాధారణ రోజుల్లో బొచ్చ తదితర చేపలు కిలో 70 రూపాయల నుండి 90 రూపాయలకు అమ్ముతుం టారు. అయితే మృగశిర కార్తె నేపథ్యంలో వీటి ధరను ఏకంగా కిలోకు 120 రూపాయల నుండి 200 రూపాయల వరకూ పెంచి అమ్ముతున్నారు. ఇక హైబ్రిడ్ కొర్రమీను కిలో 300 రూపాయల నుండి 400 రూపాయలకు చేరింది. అదే నాటు కొర్రమీను అయితే కిలో 500 రూపాయల నుండి 800 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు.

### 39 గంటల తర్వాత..

## రష్యా నుంచి అమెరికాకు ఎయిరిండియా విమానం

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఢిల్లీ నుంచి బయల్దేరి సాంకేతిక లోపం కారణంగా రష్యాలో దిగిన ఎయిరిండియా విమాన ప్రయాణికులు ఎట్టకేలకు అమెరికా బయల్దేరారు. దాదాపు 39 గంటల తర్వాత ముంబై నుంచి వెళ్లిన ప్రత్యేక విమానం, గురువారం ఉదయం ఆ ప్రయాణికులను తీసుని శాన్‌ఫ్రాన్సిస్కోకు టేకాఫ్ అయింది. ఈ విషయాన్ని ఎయిరిండియా ఓ ప్రకటనలో వెల్లడించింది. ఢిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కోకు బయల్దేరిన ఎయిరిండియా ఎఐ173 విమానంలోని ఓ ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో అది రష్యాలో అత్యవసరంగా దిగిన విషయం విదితమే. జూన్ 6న ఉదయం 4.05 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరిన ఈ విమానంలో సాంకేతిక సమస్యను గుర్తించిన పైలట్లు, వెంటనే విమానాన్ని రష్యా వైపు మళ్లించారు. మధ్యాహ్నం 2.10 గంలకు ఈ విమానాన్ని మదగన్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దించారు. ఈ విమానంలో 216 మంది ప్రయాణికులతో పాటు 16 మంది సిబ్బంది ఉన్నారు. అయితే ఈ మగదన్ ప్రాంతం రష్యా రాజధాని మాస్కోకు 10వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాంతంలో హోటళ్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణి కులను డార్మిటరీల్లో ఉంచారు. అదే సమయంలో ప్రయాణికులను వీలైనంత త్వరగా అక్కడి నుంచి తరలించేందుకు ఎయిరిండియా ప్రయత్నాలు మొదలు పెట్టింది. అయితే కొన్ని అనుమతులు ఇతరత్రా కారణాల వల్ల ఈ ప్రయత్నాలు కొంత ఆలస్యమయ్యాయి. చివరకు బుధవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ఎయిరిండియా ప్రత్యేక విమానం ముంబై నుంచి మగదన్‌కు బయలుదేరింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ విమానం రష్యా చేరుకుంది.

## జెఎన్‌యు విద్యార్థినులపై లైంగిక వేధింపులు.. కిడ్నాప్ ప్రయత్నం



**న్యూఢిల్లీ, జూన్ 8:** దేశ రాజధాని ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ క్యాంపస్‌లోకి విద్యార్థినులను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించడం కలకలం రేగింది. మద్యం మత్తులో ఉన్న కొందరు వ్యక్తులు ప్రవేశించి తమను కిడ్నాప్‌చేయడానికి ప్రయత్నించారని ఆరోపిస్తూ ఇద్దరు విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వసంత్ కుంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఐపిసి సెక్షన్ 354, 363 సహా రెండు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌తో పాటు విద్యార్థినులను వేధింపులకు గురిచేయడం. అదే అల్లరిమూక పిహెచ్‌డి విద్యార్థిని చితకబాదారు.

నిందితులు క్యాంపస్‌చుట్టూ తిరుగుతూ మరికొందరు విద్యార్థులను కూడా వేధించినట్లు గుర్తించారు. వీరిలో ఓ అనుమానితుడు అభిషేక్ అనే బిటెక్ విద్యార్థినిపోలీసులు అరెస్ట్ చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారని, వసంత్‌కుంజ్, కిషన్‌గఢ్ పోలీస్‌స్టేషన్‌లో రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లను నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.

ఇద్దరు విద్యార్థినులు డిన్నర్‌చేసిన తర్వాత బయట వాక్ చేస్తుండగా మద్యం సేవించి ఉన్న కొందరు వచ్చి వేధించారు. అనంతరం విద్యార్థినులను అపహరించే ప్రయత్నం చేశారు. ఈ ఘటన రాత్రి 11 నుంచి 1 గంట మధ్య చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొందరు ఇద్దరు విద్యార్థులను తమ కారులోకి లాగేందుకు ప్రయత్నించారని మరోక విద్యార్థికి కాల్ చేసి చెప్పాడు అని ఒక అధికారి తెలిపారు. నిందితులు కారును గుర్తించనట్లు తెలిపారు.

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు కారులో అయిదుగురు ఉన్నారని, వారంతా మద్యం సేవించి ఉన్నారని చెప్పారు. లోపలికి లాగేందుకు ప్రయత్నించగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారయ్యారన్నారు. వసంత్‌కుంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయని ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.

## ఆదాయంలో దూసుకుపోతున్న రవాణా శాఖ

### పన్నుల రూపంలో రూ.1,045 కోట్లు వసూలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఆదాయంలో రవాణా శాఖ దూసుకుపోతోంది. మే నెలలో ఒక్క పన్నుల ద్వారానే 1,045.30 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. ఇందులో క్వార్టర్లీ ట్యాక్స్ ద్వారా 9.64 కోట్ల రూపాయలు, లైఫ్ టాక్స్ ద్వారా 699.65 కోట్ల రూపాయలు, గ్రీన్ ట్యాక్స్ ద్వారా 9.64 కోట్ల రూపాయలు, ఫీజుల కింద 83.02 కోట్ల రూపాయలు, సేవ పన్నుల ద్వారా 33.10 కోట్ల రూపాయలు, డిటెక్షన్‌తో 33.10 కోట్ల రూపాయలు ఇలా కేవలం పన్నుల ద్వారానే రవాణా శాఖకు 1,045.30 కోట్ల రూపాయలు చొప్పున ఖజానాకు చేరింది. గత ఏడాది మే నెలలో 865.73 కోట్ల రూపాయల పన్నులు వసూలు అయితే ఈ ఏడాది ఇదే నెలలో అంతకన్నా 179.57 కోట్ల రూపాయలు ఎక్కువ. ఇక వార్షిక సంవత్సర ఆదాయం విషయానికి వస్తే ఏటా రవాణా శాఖ ఆదాయం పెరుగుతూ వస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి 6,055 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం సమకూరింది. ఇదే 2021-22 సంవత్సరంలో 3,971 కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చింది. కాగా ప్రతీ ఏటా లక్ష్యాలకు మించి రవాణా శాఖకు ఆదాయం సమకూరుతోంది. కొత్త వాహనాల కొనుగోళ్లు భారీగా పెరగడంతో పాటు, వివిధ పన్నుల వసూళ్లను అధికారులు భారీగా వసూలు చేశారు. ముఖ్యంగా పన్నులు చెల్లించకుండా తిరుగున్న వాహనదారులపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ప్రత్యేక దృష్టి సారించింది. కొన్నేళ్లుగా వాహనాల పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనదారుల నుండి సైతం ఈ సారి పన్నులు వసూలు చేశారు.

**BEFORE THE HONOBLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**

**O.A. No. 120 of 2023**

**BETWEEN :**
**HDFC Bank Ltd ...APPLICANT**
**AND**
**Mr. SURAKANTI OMKAR REDDY ...DEFENDANT**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Mr. Surakanti Omkar Reddy, S/o. Mr. Surakanti Lachaiah,** H:No:5-433/34/B, Hanuman Nagar, Chotuppal, Nalgonda, Telangana-508252.

**GUARANTOR:**
2. **Ms. Surakanti Vani,** H:No:5-433/34/B, Hanuman Nagar, Chotuppal, Nalgonda, Telangana-508252. **... Defendants**

Please take the summons in the above **O.A No 120/2023** filed by the Applicant for Recovery of Money **Rs.21,04,863.58/- (Rupees Twenty One Lakhs Four Thousand Eight Hundred Sixty Three And Fifty Eight Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of Paper Publication in **Vartha** telugu Newspaper, Nalgonda and posted matter to **14/07/2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **14/07/2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1stfloor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

**Given under my hand and the seal of this tribunal on this the 30 of May, 2023.**

**(By Order of the Court)**

**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL - II**
**HYDERABAD.**

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

–సెనెకా

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులై కోట్లకు పడగలెత్తాలనే కొందరి దురాశ అన్ని రంగాలతోపాటు విద్యారంగంలో పెచ్చరిల్లుతుండడంతో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని పరీక్షల్లో ర్యాంకులు సంపాదించుకోవాలని కొందరు విద్యార్థులను రంగంలోకి దించి కోట్లాది రూపాయలు దండుకుంటుంటే మరికొందరు దళారులు నిరుద్యోగులను ప్రశ్నపత్రాల ఆశచూపి చేస్తున్న మోసాలు అంతకంతకు శృతిమించిపోతున్నాయి. ప్రశ్నపత్రాలు సంపాదించుకున్న కొందరు, వాల్యూయేషన్‌లో మార్కులు వేయించుకొని ఇంకొందరు, ఏకంగా జవాబుపత్రాలను మార్చి వేసే ప్రయత్నంలో మరికొందరు ఇలా ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ ర్యాంకులు సాధించేందుకు, ఉద్యోగాలు పొందేందుకు ఆరాటపడడంతో రాత్రింబవళ్లు కష్టపడి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమవుతుందని చెప్పకతప్పదు. ఈ పరీక్షా ఆ పరీక్షా అని కాదు. పదో తరగతి నుంచి మొదలుపెడితే ఎంసెట్‌తోపాటు ఉద్యోగాలకు జరిగే పరీక్షల్లో కూడా ప్రశ్నపత్రాలు సంపాదించుకునేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు బయటకు వస్తున్నా, మరికొన్ని సార్లు మూడోకంటికి తెలియకుండా జరిగిపోతున్నాయి. లీక్ అయినట్లు స్పష్టంగా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి దిగజారిపోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు లీక్ అయిన కేసుల్లో సిఐడి చేస్తున్నదర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి మరో రెండుమూడు రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ కేసులో ఇప్పటివరకు యాభైమంది అరెస్టుకాగా పదిహేను మంది బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. ప్రధాన నిందితులు ఇద్దరితోసహా 35 మంది జైలులో ఉన్నారు. ఈ యేడాది మార్చి ఎనిమిది టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ వెలుగుచూడడంతో ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. గత మూడు నెలలుగా జరుగు తున్న ఈ దర్యాప్తులో రకరకాల కొత్తకోణాలు వెలుగు చూస్తున్నాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఇప్పటికే దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితుల్లో ఒకరు కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే డెబ్బైఎనిమిది మంది అభ్యర్థులకుపైగా ప్రశ్నపత్రాలు అమ్మి కోటి రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు సిట్ అధికారులు కనుగొన్నారు. మూడు ముఠాలు దాదాపు ఐదు కోట్ల రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించినట్లు చెప్తున్నారు. ఇక మొన్నఆదివారం జరిగిన జెయియి మెయిన్, అడ్వాన్స్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కుపాల్పడిన ఐదుగురు విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవు తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ పరీక్షలు ఈసారి నిర్వహించిన గుహవతి ఐఐటి అధికారులు వచ్చినతర్వాత వారినిర్ణయం మేరకే చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించినట్లు సమాచారం. భారతదేశంలోనే 23ఐఐటిల్లో వచ్చే విద్యాసంవత్సరం (2023-2024)కోసం బిటెక్ సీట్లభర్తీకి ఆదివారంనాడు జెయియి అడ్వాన్సుడ్ పరీక్షలునిర్వహించారు. జెయియి మెయిన్‌లో కట్టాఫ్ మార్కులు పొంది ఉత్తీర్ణులైన రెండున్నర లక్షలమంది అభ్యర్థులు అడ్వాన్సుడ్ పరీక్ష రాయడానికి అర్హులుకాగా వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి ముప్పైఐదువేల మంది ఉంటారని అంచనా. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈపరీక్షల్లో కూడా మాస్ కాపీయింగ్‌కు శ్రీకారంచుట్టారు. ఇవేకాదు ఏపరీక్షలు జరిగినా ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రశ్నపత్రాలు లీక్ కావడం సర్వసాధారణమైపోయింది. దీంతో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. అధికారంలో ఎవరున్నా పరీక్షల నిర్వహణలో అవకతవకలను నివారించలేక పోతున్నారు. గతంలో బయటపడిన సందర్భాల్లో విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నారే తప్పఅందుకు కారకులపై పటిష్టమైన చర్యలు తీసుకున్నదాఖలాలు లేవు. ఇలా ప్రశ్నపత్రాలు లీక్‌అయి బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. దీంతో సంవత్సరాల తరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన ఎందరో నిరుద్యోగులు వెనుకబడిపోతున్నారు. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం దురదృష్టకరం. ఇందుకు ముందుగా ఈ పరీక్ష నిర్వహణకు వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యతవహిస్తున్న అధికారులను నిలదీయాలి. ఇప్పటికైనా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాలనుంచి తొలగించడమే కాక క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. వారి ఫొటోలను పత్రికలకు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియపరచాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే డబ్బులకు ప్రశ్నపత్రాలు అమ్మేవారికి కొనేవారికిభయంఉండదు. ఇవి మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉంటాయి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### విద్యాశాఖ సమీక్షించాలి

ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో హైస్కూలు విద్యార్థుల పాఠ్యగ్రంథంలో దేశంలో నిరుద్యోగ సమస్యకు మూలకారణం మహిళలు అన్న అంశాన్ని తొలగించమని ఆరాష్ట్రంలోనే కాకుండా యావత్ దేశమంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ చక్కని విద్యను అభ్యసిస్తూ అన్ని రకాల ఉద్యోగాల్లో చేరుతూ ఉండడం వల్ల సహజంగానే పోటీ ఎక్కువైంది. ఉద్యోగాలలోఅభ్యర్థులసంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. ఫలితంగానే నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని ఎంతో చక్కగా ఒక పాఠంలో వివరించడం నిజంగా మహిళా సమాజాన్ని కించపరచడమే అవుతుంది. స్త్రీ, పురుషులందరూ దేశ పౌరులయినప్పుడు పౌరులకు సమాన హక్కులున్నప్పుడు అందుకు తగిన విధంగా ప్రభుత్వాలు పనిచేయాలి. ఉద్యోగావకాశాలు కల్పించాలి. అంతేగాని మహిళలుచదువుకొని ఉద్యోగాలకు పోటీపడడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందనడం అసంబద్ధంగా ఉంది. ఇటువంటి అంశాలను తక్షణం పాఠ్యగ్రంథం నుండి తొలగించాలి.

-సిహెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సిపిఎస్ తుస్!

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి రెండు వందల వారాలుదాటిన తర్వాత అమల చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవైశాతం ఉన్నఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, పధ్నాలుగు ఏళ్లక్రితం విధుల్లో చేరిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే అదీ కండిషన్ మీద పర్మినెంట్ చేస్తామనడం జాబ్ క్యాలెండర్, రెండు లక్షల నలభైవేల ఖాళీలపూరింపు ప్రస్తావించకపోవడం, ఏడుడిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, ప్రభుత్వం మరో మారు మోసగించేదిగా రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### రైలు దుర్ఘటన అత్యంత విషాదకరం

ఇది భారత రైల్వేచరిత్రలో జరిగిన అత్యంత తీవ్ర విషాదకరమైన సంఘటన. ఎంతో మంది అమాయకులు చనిపోవడం అత్యంత విషాదకరం. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులు అందరూ త్వరగా కోలుకోవాలి. ఈ ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. .

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### న్యాయం కోసం కుస్తీ

దేశానికి తమ క్రీడా నైపుణ్యంతో వన్నె తెచ్చిన మల్లయోధులు తమకు సహజంగా అందాల్సిన న్యాయం కోసం నెలల తరబడి పోరాడాల్సి రావడం జాతికే అవమానకరం. దేశంలో అధికార కేంద్రానికి వ్యతిరేకంగా జరిపే పోరాటం ఎంత కష్టమో తెలియ చెప్తున్న ఉదంతం. దేశంలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు జనాభా ప్రకారం చూస్తే అతి తక్కువ. అందులోనూ మహిళా క్రీడాకారులు మరీతక్కువ. ప్రభుత్వం, సమాజం వారిని ప్రోత్సహించడం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. క్రీడలవైపు యువత చూడడం మొదలైంది. ఇలాంటిసత్ఫలితాలుంటాయి. పైగా ఎన్నో అవరోధాల్ని అధిగమించి తమనుతాము రుజువు చేసుకున్న కొందరు క్రీడాకారులు తమకు అన్యాయం జరిగిందని ప్రభుత్వం దృష్టికితెస్తే సత్వరంస్పందించాలి. అమలులో ఉన్న చట్టాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భూకబ్జా చోరులు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జిల్లాలో భూకబ్జాల మండలంగా కోట్లాదివిలువచేసే ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జాలకు గురవుతూ ఉన్నాయి. కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లో కబ్జాలపర్వం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూములు మండలంలో రెవెన్యూ అధికారుల రికార్డులో ప్రతి అంగుళం నమోదు చేయబడి ఉంటుంది. అట్టి ప్రభుత్వ భూమి అధికారుల అండతో చోటామోటా లీడర్లు, ప్రజాప్రతినిధులు భూమి కబ్జాలపై భయం భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి భూమి అక్రమాలు జరిగినట్లు తెలిసినా కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. భూమిని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సినఅధికారులు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

### బస్సులను పునరుద్ధరించాలి

చాలా రూట్‌లలో కరోనా కారణంగా ఆర్టీసీ వారు బస్సులను రద్దుచేశారు. కరోనా వైరస్ విజృంభణ కారణంగా అప్పట్లో తీసుకున్న నిర్ణయం సబబే అయినప్పటికీ ప్రస్తుతం వరకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరణ చేయకపోవడం చాలా బాధాకరం. చాలా రూట్‌లలో బస్సు లేని కారణంగా ప్రయాణం చేయడానికి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రద్దు చేసిన రూట్‌లలో బస్సులు పునరుద్ధరణ చేయడానికి చర్యలు తీసుకుంటే చాలా మంచిది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైల్వే నిర్లక్ష్యానికి పరాకాష్ట కోరమాండల్ ప్రమాదం

*వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యా యి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

కోరమాండల్ రైలుకు జరిగిన ప్రమాదం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనం. దీనిని గతం లో జరిగిన ఏ ప్రమాదంతో పోల్చ దానికి వీలులేదు. ఒక రైలు ప్రమా దానికి గురై బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడివున్నా రైల్వే స్టేషన్ల కు సమాచారం అందించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సమా చారం అందించి ఉంటే ఇంత పెద్ద మొత్తంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగి ఉండేది కాదు. రైలు ప్రమాదం వల్ల జరిగిన నష్టం కంటే రానున్న ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం జరుగుతుందనే ఆందోళనే అధికార పార్టీనేతలలో కనిపిస్తోంది. అందువల్ల మానవ తప్పిదమో, సాంకేతిక లోపమో అని కాకుండా ప్రమాదానికి కుట్ర కారణమని ప్రచారం చేస్తున్నారు. కొంత మంది నీచాతినీచంగా రైల్వే ఉద్యోగుల కులాలు, మతాల అంశం కూడా ముందుకు తీసు కువచ్చారు. ప్రమాదం జరిగి అయిదారు గంటలు కూడా కాకుం డానే బిజెపి అనుకూల సోషల్‌మీడియా కుట్ర కోణం అంటూ పోస్టులు ప్రారంభించాయి. కుట్ర పేరుతో జరిగిన ఘోరం నుంచి భయపడాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. మంత్రిగారు చెప్పినట్లే కుట్ర జరిగిందే అనుకున్నా కుట్రను నివారించలేకపోవడం కూడా రైల్వేశాఖ వైఫల్యమే అవుతుంది. చివరకు మూడు రైళ్లు ఢీకొన్న 12 గంటలు దాటిన తర్వాత కూడా తగిన సమాచారం అందలేదు. సమాచారం వెంటనే అందించకపోవడం వెనుక కూడా కుట్ర దాగివుండేమో ఏలినవారే చెప్పాలి. రైల్వే మంత్రి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార నేతలు మాత్రం గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు రాజీనామా చేయలేదుగా అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజమే రైలు ప్రమాదాలు కొత్త కాదు. గతంలోనూ జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్నాయి. భవిష్యత్తులో జరగవనే గ్యారంటీ లేదు. గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఏ మాత్రం కూడా రాజీనామా చేయలేదు. కానీ 1956లో జరిగిన ప్రమాదానికి ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గం లో రైల్వే మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా చేశారు. లాల్ బహదూర్ తర్వాత వచ్చిన మంత్రులందరూ పదవి వ్యామోహంతో వ్యవహరించారు. నీతి వ్యాఖ్యలు మాట్లాడే బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రుల మాదిరిగానే పదవి వ్యామో హంలోనే



ఉన్నా మని చెప్పకనే చెబుతున్నారు. భారతదేశ రైల్వేలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేస్తోంది. ట్రాక్‌కు సంబంధించిన పాయింట్ మారిన తర్వాత మాత్రమే గ్రీన్‌సిగ్నల్ వస్తుంది. కోరమాండల్‌కు ముందు మెయిన్ ట్రాక్‌పై ఉన్న గూడ్స్ పాయింట్ మారడం వల్ల లూప్ లైన్‌లోకి వెళ్లింది. గూడ్స్ వెళ్లిన తర్వాత పాయింట్ యధావిధిగా మెయిన్‌కు రావాలి. అయితే పాయింట్ మారకుండానే కోరమండల్‌కు గ్రీన్ సిగ్నల్ రావడం వల్ల కోరమండల్ కూడా లూప్‌లైన్‌లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. మూడు దశాబ్దాల క్రితం 2000 రైళ్లు నడిచేవి. ప్రస్తుతం 12,600 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల సంఖ్య పది రెట్లు పెరిగినా ట్రాక్‌ల అభివృద్ధి కనీసం 50 శాతం కూడా పెరగలేదు. పాత ట్రాక్‌లే 12వేల రైళ్లను భరిస్తున్నాయి. రైల్వేశాఖలో ప్రస్తుతం 3.15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అందులో రెండు లక్షల ఉద్యోగాలు భద్రత విభాగానికి సంబంధించినవే. కుట్ర పేరుతో ప్రమాద తీవ్రత తగ్గించాలని చూస్తున్న రైల్వేపెద్దలు ఖాళీల గురించి మాత్రం పెదవి విప్పరు. సర్వరోగ నివారిణి జిందాతిల్లిస్మాత్ అన్నట్టుగా అన్నింటికి ప్రైవేటీకరణ మంత్రాన్ని జపిస్తున్నారు. చివరకు కీలకమైన విభాగాలను కూడా ప్రైవేటీకరణ చేయడం. ఉదాహరణకి అత్యంత కీలకమైన ట్రాక్ నిర్వహణను కూడా ప్రైవేటీకరణ చేశారు. ప్రైవేటీకరణ చేయకముందు ఒక ట్రూప్‌లో వంద కార్మికులు (ట్రాక్‌మెన్‌లు) ఉండేవారు. రైల్వే ట్రాక్ (పట్టాలు) నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ఎంత గొప్ప రైలు అయినా పట్టాలపై నడవాల్సిందే. అటువంటి పట్టాలను కలిపే చోట చిన్న నట్ ఊడిపోయినా రైళ్లు పట్టాల మీద ఉండవు. ఇంత కీలకమైన ట్రాక్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సమంజసంకాదు. ప్రైవేట్ కాంట్రాక్టర్లు ప్రజాసేవ కోసం రారు. కేవలం లాభాల కోసమే పనిచేస్తారు. అందువల్ల ట్రాక్ నిర్వహణ 100 మందితో చేయించే పనిని పది మందితో చేయిస్తారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సుందరీకరణ, సదుపాయాల పేరుతో రైల్వే స్టేషన్లలో ఫ్లోర్లను రెండేళ్లకు ఒకసారి మారుస్తుంటారు. ప్రయాణీకుల భద్రత గురించి పట్టించుకోవడం లేదనేది అందరికి తెలిసిన విషయం. వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యాయి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు. ●

# అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం కావాలి

డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గే

వ్యవసాయం దేశానికి వెన్నెముక అన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. భారతదేశం వ్యవసాయాధారిత దేశమైనప్పటికీ, భారతదేశంలో రైతులకు తరచుగా అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయాన్ని ఛేదించేందుకు అనేక రైతు సంఘాలు, అనేక పార్టీలు అహోరాత్రులు శ్రమించినా ఇప్పటి వరకు ఏ రైతులకు న్యాయం జరగలేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి ఆల్‌టైమ్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కష్టపడి తనకు న్యాయం చేసి భారతదేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్రలో అమలైతే మహారాష్ట్ర రైతాంగం ఆనందంగా ఉంటుందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి అది సాధ్యంకాదు కాబట్టి బాలి రాష్ట్రాన్ని తీసుకురావడానికి భారత రాష్ట్రసమితి పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్ధమయ్యారు. తెలంగాణరాష్ట్రం వంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేలా సబ్సిడీ పథకాలు అమలు చేస్తేనే రాష్ట్రంలోని రైతులు అభివృద్ధి చెంది వ్యవసాయ వ్యాపారం అభివృద్ధి చెంది మహారాష్ట్ర సుజలం సుఫలం అవుతుందనడంలో సందేహం లేదు. మహారాష్ట్రలో రైతులకు 8 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనిని నియంత్రించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఒక్కోసారి మోటారు కాలిపోవడం, పైప్‌లైన్ పగిలిపోవడం, ఒక్కోసారి విద్యుత్ షాక్‌కు గురై రైతు మృత్యువాతపడుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు యోజన కింద సీజన్ ప్రారంభం కాకముందే రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.10వేలు సాయంగా అందచేస్తోంది. రైతులు, కార్మికులను కేంద్రంగా భావించి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలు అమలు



చేస్తూ రాష్ట్రంలో హరితహారం పథకాన్ని ప్రారంభించారు. ధన్‌గర్, యాదవ్, గొల్ల సమాజం వారి కుటుంబాలకు జీవనోపాధి అందించడానికి, సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. తెలంగాణలో ఆయన హయాంలో వైద్యం, విద్య, 24 గంటల కరెంటు, పరిశ్రమలు, వ్యవసాయం, తదితర రంగాలకు చేసిన కృషిని సరిహద్దు ప్రాంతాల్లోని పల్లెలు మెచ్చుకుంటున్నాయి. రైతు చనిపోతే లేదా ఆత్మహత్య చేసుకున్నట్లయితే, రైతుబంధు యోజన పేరుతో ప్రభుత్వం 8 నుండి 15రోజులలోపు అతని ఇంటికి ఐదులక్షల రూపాయలను పంపుతుంది. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటిచూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటిచూపు అనే ఉచిత పథకాన్ని అమలుచేస్తోంది. తెలంగాణరాష్ట్రంలో24గంటల కరెంటు, వ్యవసాయానికి సమృద్ధిగా నీరు, నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు, దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళ్లులేనివారికి పథకాలు, రాష్ట్రంలేదా ఇంత అభివృద్ధి దృక్పథంతో సత్తాచాటిన రాష్ట్రం. అభివృద్ధి చేసి చూపించాలనే దృక్పథంఉన్న నాయకుడు తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్. వ్యవసాయానికి పారిశ్రామిక హోదా లభించేవరకు దేశం పేరుకు మాత్రమే వ్యవసాయాధారంగా ఉంటుందని, వ్యవసాయానికి పారిశ్రామిక హోదా వస్తేనే ఆదాయం ఉత్పత్తి పెరుగుతాయని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. సంప్రదాయ వ్యవసాయాన్ని వదలి ఆధునిక వ్యవసాయం ఎలాచేయవచ్చో ప్రతి రాష్ట్రప్రభుత్వం కూడాచర్యలు తీసుకోవాలి. చాలామంది రైతు తండ్రులు కూడా రైతు అల్లుడుని కోరుకోరు. ఎందుకంటే వారు పడిన కష్టాన్ని నా అల్లుడు భరించకూడదనే భావనకూడా ఉంది. భారతదేశం వంటి వ్యవసాయాధారిత దేశంలో రైతుల దుస్థితి తరచుగా తలెత్తడం దురదృష్టకరం. మనం రైతులంకాకపోయినా మనం ఖచ్చితంగా రైతుల కుమా రులం అనేవిషయాన్ని భారతదేశంలో ఎవరూ మరచిపోకూడదు. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తామని హామీలు గుప్పి స్తున్న రాజకీయ నేతలు, వాటిని అమలు చేసేటప్పుడు ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నారు. ●

# ఉద్దండులను ఉపయోగించుకోలేని బిజెపి!



శ్రీనివాస్ గుండోజు

తెలంగాణలో గత పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే బిజెపి ఎందరో ఇతర పార్టీలకు చెందిన ఉద్దండులను, ప్రముఖులను తమ పార్టీలో చేర్చుకొంది. బిజెపిలో చేరిన కొత్తలో ఆ లీడర్లపై ప్రజల్లో ఎంతో ఇమేజ్ ఉండేది. ఎప్పుడైతే బిజెపి తీర్థం పుచ్చుకున్నారో అప్పటి నుండి వారి ఇమేజ్ క్రమక్రమంగా వారు ప్రజల మనస్సులో చెరిగిపోతూ, మసకబారిపోతూ వస్తూండడం గమనించదగ్గ విషయం. ఇందుకు బిజెపిలో చేరిన ఆయా నాయకుల, నాయకురాళ్ల వ్యక్తిత్వం అలాగే ఉన్నప్పటికీ వారి వారి శక్తియుక్తులను ఇతర పార్టీలు వినియోగించుకున్నంతగా బిజెపి వినియోగించుకోకపోవడమే అనడంలో అభ్యంతరమేమి లేదని భావించవచ్చు. సినీనటి విజయశాంతిని తెరాస తరువాత కాంగ్రెస్ తరువాత బిజెపిలో చేరడం జరిగింది. అయితే ఆమెను బిజెపిలో చేర్చుకోవడంతో ఆమె సినీ గ్లామర్‌ను పార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటూనే కెసిఆర్‌తో ఆమెకున్న వైరుధ్యాన్ని సరైన రీతిలో వినియోగించుకొని బిజెపి మైలేజి పొందుతుందని అందరూ భావించారు. కానీ అదేమీ బిజెపి చేయకుండా ఆమె శక్తియుక్తులను ఆవగింజంతైనా వినియోగించుకోకపోవడం మనం కళ్లారాచూస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఒక నాయకురాలిగా ఆమెకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో వచ్చిన గుర్తింపులో కనీసం సగమంతైనా బిజెపిలో రాకపోవడం గమనార్హం. ఒకప్పుడు నాగం జనార్దన్‌రెడ్డి తన దైన వాగ్ధాటితో నిప్పులు కురిపించే పదునైన విమర్శలతో ఎదుటి పార్టీ నాయకులకు కొరకరాని కొయ్యగా ఆయన టిడిపి పార్టీలో ముఖ్యభూమిక పోషించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రీత్యా తెలంగాణలో టిడిపి బలహీనపడడంతో చేసేది లేక ఆయన పార్టీ మారాల్సిన గత్యంతరం వచ్చింది. దీనితో ఆయన 2013 సంవత్సరంలో బిజెపిలో చేరారు. ఆయన బిజెపిలో చేరినప్పుడుబిజెపి అమ్ములపొదిలో పదునైన ఆయుధం వచ్చి చేరిందని అందరూ భావించారు. కానీ ఆయన సేవలను, శక్తియుక్తులను, వాగ్ధాటిని బిజెపి సరైన రీతిలో వినియోగించుకోలేకపోయింది. అంతేకాదు బిజెపిలో చేరిన నాటి నుండి ఆయన పార్టీలో కనుమరుగవుతూ చివరికి ఎవరీ నాగం జనార్దన్‌రెడ్డి అన్నంతగా దయనీయ స్థితికి చేరుకోవడంతో 2018లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు ఆయన ఏపార్టీలో ఉన్నారోకూడా ప్రజలకు తెలియకుండా పోయింది. డికె అరుణ కాంగ్రెస్‌లో పేరుగాంచిన మహిళా లీడర్. ఈమె విమర్శలు ప్రత్యర్థిపార్టీకి ఊచకోతను తలపించేవి. కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ రాష్ట్రనాయకురాలిగా పేరుగాంచిన డికె అరుణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలహీనపడడంతో చేసేది లేక మరో జాతీయపార్టీ అయిన బిజెపిలో చేరింది. ఆమె బిజెపిలో చేరినప్పుడు సైతం ప్రజలు బిజెపికి ఓ పవర్‌ఫుల్ లేడీ టైగర్ లాంటి లీడర్ దొరికిందని, ఇక బిజెపికి తెలంగాణలో తిరుగేలేదనిఅందరూ భావించారు. కానీ డికె అరుణలోని నాయకత్వ పటిమను, వాగ్ధాటిని శక్తియుక్తులను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకున్నంతలో బిజెపి ఆవగింజంతైనా ఆమె నాయకత్వాన్ని శక్తియుక్తులను వినియోగించుకోలేదన్నది కాదనలేని వాస్తవం. దీనితో ఒకప్పుడు స్టేట్ రాజకీయాల్లో మీడియా హెడ్‌లైన్స్‌లో చక్కర్లుకొట్టి ప్రజల చర్చల్లో మునిగితేలే శక్తివంతమైన నాయకురాలిగా ఉన్న డికె అరుణ ఇప్పుడు ఏస్థితిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకుంటా. కెసిఆర్ నాయకత్వంలోని తెరాస పార్టీ తొలినాళ్లలో ఉన్న నాయకులలో రఘునందన్ రావు ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసిన తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు. వాక్చాతుర్యానికి పెట్టింది పేరు. స్వయంగా లాయర్ కావడంతో ప్రత్యర్థిని ఇరుకున పెట్టే న్యాయపరమైన వ్యాఖ్యలతో పదునైన విమర్శలు చేయడం, ప్రజలను తన ఉపన్యాసాలతో ఆకట్టుకోవడం రఘునందన్ రావు ప్రత్యేకత. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్ధల కారణంగా ఆ పార్టీని వీడిన రఘునందన్‌రావు 2014లో బిజెపిలో చేరారు. ఈయన చేరిక సైతం బిజెపికి అద్భుతంగా కలిసొస్తుందని, బిజెపికి రఘునందన్ రావు రూపంలో మరో వజ్రాయుధం దొరికిందని తెలంగాణ రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే ఆయనను, ఆయనలోని రాజకీయ చతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని వక్తను తెరాస పార్టీ వాడుకున్నంతలో బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోలేదని బిజెపిలో రఘునందన్ రావు ప్రస్తుత స్థాయిని చూస్తుంటే అర్థమవుతుంది. తెరాస పునాది రాళ్లలో ఒకరుగా భావించే నాయకులలో ఈటెల రాజేందర్ ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసి తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు, వాక్చాతుర్యం కలిగిన బిసి నేతగా ఈటెలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఇమేజ్ ఉంది. ప్రత్యర్థి పార్టీ నాయకులను పదునైన విమర్శలతో సమాధానం ఇస్తూ తెరాసను కంటికి రెప్పలా కాపాడే నాయకునిగా ఈటెల ప్రత్యేకతను చాటారు. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్ధలతో ఆ పార్టీని వీడిన ఈటెల 2021లో బిజెపిలో చేరారు. ఈయన చేరికతో బిజెపిలో అద్భుతాలు జరగవచ్చునని, తెలంగాణలో బిజెపి దిశదశ మారిపోనుందని, ఇతన్ని సరిగా వాడుకుంటే తెలంగాణ బిజెపికి తిరుగుండదని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే, ఆయనను ఆయనలోని రాజకీయచతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని, శక్తియుక్తులను తెరాస వాడుకున్నంతగా బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోకుండా, ఆయనను కేవలం చేరికల కమిటీకి వినియోగించుకోవడం గమనార్హం. పైపెచ్చు బిజెపిలోచేరాక ఆయనకు ప్రజల్లో ఉన్న గుర్తింపు క్రమక్రమంగా తగ్గుతూవస్తోందని ప్రజల్లో అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా చెప్పుకుంటూ పోతే 2022లో బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిపోయిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ 2021లో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో సహా తెలంగాణలో రాష్ట్రస్థాయి నుండి జిల్లాస్థాయివరకు ఎంతోమందిప్రముఖ శక్తివంతమైన నాయకులు పలుపార్టీల నుండి బిజెపిలో చేరి లిస్ట్ చెంతాడంత ఉన్నా వారితో పార్టీ లబ్ధి పొందకపోవడంపై పైపెచ్చు చేరినవారు వారిగతంకన్నా బిజెపిలో చేరిన తరువాత క్రమక్రమంగా వారి ఇమేజ్‌ను దిగజార్చుకుంటూ లైంలైట్‌లో లేకుండాపోవడం మనం గమనిస్తూనేఉన్నాం. అయితే ఇతర పార్టీల నుండి చేరిన శక్తివంతమైన నాయకులద్వారా బిజెపి బలపడకుండా, చేరినవారి ఇమేజ్‌ను దిగజార్చేలా ఇలాంటిచర్యలకు ఎందుకు పాల్పడుతున్నట్లో ఆపార్టీ అభిమానులకుసైతం తెలియకపోవడం ఆశ్చర్యకరమే. అయితే కొందరు విశ్లేషకులు మాత్రం ఈ విషయమై ఎంత బయటిపార్టీల నుండి బిజెపిలోకివచ్చినా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలపై విశ్వసనీయత లేనివారు, ఆర్ఎస్ఎస్ సంస్థలో పని చేయనివారిని బిజెపి పరాయివారిగానే చూస్తుందని అభిప్రాయపడు తున్నారు. వారివాదన నిజమే అయితే ఇక ఇతర పార్టీల నుండి శక్తివంతమైన నాయకులను తమపార్టీలో చేర్చుకోవడం ఎందుకు? పాపం వారిని చేర్చుకొని వారి రాజకీయ భవిష్యత్‌ను కాలరాయడం ఎందుకు? దాని మూలంగా అటు బిజెపి, ఇటు బిజెపిలో చేరిన నాయకులు ఇరువురికీ ఎలాంటిలాభం ఉండదుగా! కేవలం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలున్నవారు, ఆర్ఎస్ఎస్ సంస్థలో పని చేసిన వారిని మాత్రమే బిజెపిలోనాయకులుగా ఎదగనిస్తే బండిసంజయ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులతో తెలంగాణలోనేకాదు మరే ఇతర దక్షిణాదిరాష్ట్రాలలో సైతం బిజెపి అధికారం అటుంచి కనీసంప్రధాన ప్రతిపక్షహోదాను దక్కించుకోగలదా?అనేవి విశ్లేషకుల ప్రశ్నలుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా తమపార్టీలో చేర్చుకునే శక్తివంతమైన నాయకుల శక్తియుక్తులను తమపార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటేనే దక్షిణాదిలో బిజెపికి మనుగడఉంటుంది. లేదంటేఅదే నాలుగైదు స్థానాలకు పరిమితమైపోక తప్పదనిరాజకీయ విశ్లేషకుల అభిప్రా యం. ఇప్పటికైనాబిజెపి దక్షిణాదిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణరాష్ట్రంలో పార్టీభవిష్యత్ రీత్యాతమపార్టీలోని శక్తివంతమైన నాయ కుల శక్తియుక్తులను రాబోయేఎన్నికల్లో తమ గెలుపునకు అనుకూలంగా వినియోగించుకుంటుందో లేదా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అంటూ తనటమికి తామేబాటలు వేసుకుంటుందో తెలియాలంటే రాష్ట్ర రాబోయే అసెంబ్లీఎన్నికల సమయందాకావేచి చూడాల్సిందే. ●

# మెర్సీ కిల్లింగ్‌కు అనుమతి కోరిన జ్ఞానవాపి పిటిషనర్



**లక్నో, జూన్8:** వారణాసి జ్ఞానవాపి మసీదు కేసుకు సంబంధించి పిటిషన్లు వేసిన అయిదుగురు బృందంలోని రాఖీసింగ్ అనే మహిళ తన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. తనకు అనాయాస మరణం ప్రసాదించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆమెలేఖ రాయడం సంచలనంగా మారింది. జ్ఞానవాపిపై కేసు దాఖలు చేసిన అయిదుగురు మహిళల మధ్య విభేదాలు తలెత్తడం వల్లే రాఖీసింగ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురవుతున్నానని, అందుకే మెర్సీ కిల్లింగ్‌కు అనుమతించాలని ఆమె కోరారు. అయితే ఈ విషయంలో రాష్ట్రపతి స్పందన కోసం వేచి చూస్తానని ఆ తర్వాతతాను ఓ నిర్ణయాన్ని తీసుకుంటారని ఆమె వెల్లడించారు. తోటి పిటిషనర్లు తనను వేధిస్తున్నట్లు రేఖాసింగ్ రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. జ్ఞానవాపి మసీదు కేసులో హిందువుల తరఫున పిటిషన్ వేసిన విశ్వవేదిక్ సనాతన సంఘం అధ్యక్షుడు జితేంద్రసింగ్‌విసేన్‌కు రాఖీసింగ్ బంధువు. తమ కుటుంబం ఆకేసు నుంచి విత్‌డ్రా చేసుకుంటున్నట్లు జితేంద్ర విసేన్ గతవారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన భార్య కిరణ్‌సింగ్, కోడలురాఖీసింగ్ కూడాజ్ఞానవాపి సంబంధితకేసుల ఉంచి విముక్తి కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జానవాపిపై కేసు వేయడం పెద్ద తప్పు అని, హిందూ పిటిషనర్లతో పాటు అనేక మంది నుంచి వేధింపులు ఎదుర్కొంటున్నట్లు ఆయన వాపోయారు. అటువంటి పరిస్థితిలో పరిమిత బలం, వనరులకారణంగా నేను ఇకపై ధర్మం కోసం ఈ యుద్ధం చేయను. అందుకే నేనుఈ కేసు నుంచి వైదొలగుతున్నాను. మతం పేరుతో జిమ్మిక్కులుచేసి తప్పుదోవ పట్టించే వారి చుట్టూ మాత్రమే ఈ సమాజం తిరుగుతోంది అని ఆరోపించారు.

## భారత సంతతినుద్దేశించి 23న అమెరికాలో మోడీ ప్రసంగం

**వాషింగ్టన్, జూన్ 8:** ప్రధాని మోడీ తన అమెరికా పర్యటనలో ఈనెల 23వ తేదీ ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అమెరికాలో ఈనెల 21నుంచి 24 వరకూ ప్రధాని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆహ్వానం మేరకు పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌లు మోడీ గౌరవార్థం శ్వేతసౌధంలో విందును కూడా ఇస్తున్నారు. అలాగే అదేరోజు ప్రధాని అమెరికా పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. అదే క్రమంలో ఈనెల 23వ తేదీ భారతీయ అమెరికా సంతతినుద్దేశించి ప్రసంగిస్తారని ప్రవాస భారతీయప్రజల నాయకుడు డా.హరత్ బారాయి వెల్లడించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ పేరిట ఈ వేదికను ఏర్పాటుచేసారు. 23వ తేదీ సాయంత్రం ప్రధానిమోడీ ఈ వేదికపై ప్రవాసభారతీయులతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. ఇదిలా ఉంటే ప్రధాని మోడీ రాకను అటు




రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లుకూడా స్వాగతిస్తున్నారు. అమెరికా ప్రతినిధులసభ సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటన ప్రాధాన్యతను హైలేట్‌చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపి జో విల్సన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అమెరికాపర్యటనకు రావడం సంతోషకరమని, రెండుదేశాలమధ్య ఉన్న ఉన్నతస్థాయి సంబంధాలకు ఇదొక నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను రెండుదేశాలు ఎంతో గౌరవించుకుంటాయని, చట్టాలను గౌరవించే సాంప్రదాయం ఉన్న రెండుదేశాలమధ్య మరింత సంబంధాలు పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో హూస్టన్‌లో జరిగిన హౌడీమోడీ ఈవెంట్, గార్డెన్స్ హౌస్ ఛాంబర్ కార్యక్రమంలో మోడీకి లభించిన ఆదరణలే ఇందుకు నిదర్శనమని ఈసందర్భంగా పార్లమెంటు ప్రతినిధులు వెల్లడించారు. అమెరికాలో అత్యంత బిజీ షెడ్యూలులో పర్యటిస్తున్న ప్రధానిమోడీ భారతీయ పారిశ్రామిక వేత్తలనుద్దేశించి ప్రసంగించడంతోపాటు పారిశ్రామిక సిఇఒలతో భేటీ అవుతారు. అనంతరం భారతీయ సంతతి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కూడా పాల్గొని ప్రసంగించనున్నారు.



## కెనడాలో ఇందిర హత్యను వేడుక చేసుకున్న ఖలిస్థానీలు

**న్యూఢిల్లీ,జూన్ 8:** దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యను కెనడాలో ఖలిస్థాన్ మద్దతుదారులు వేడుకలు చేసుకున్నారన్న వార్తలపై విదేశాంగ మంత్రి జైశంకర్ ఆగ్రహం వ్యక్తంచేసారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత్‌తో మంచి సంబందాలు కోరుకునే కెనడాకు ఇది సరికాదని స్పష్టంచేసారు. కెనడాలో వేర్పాటువాదులు, తీవ్రవాదులు హింసను సమర్థించే వ్యక్తులకు అవకాశం ఇవ్వడం సరికాదని, ఇది భారత్‌తోను సత్సంబంధాలకు మంచిది కాదన్నారు. ఇందిర హత్యను కెనడాలో వేడుకచేసుకున్నవారిపై స్పందిస్తూ ఇందులో పెద్ద సమస్య ఉన్నట్లు తాను భావిస్తున్నానన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాల అవసరాలు కాకుండా ఎవరైనా ఇలా ఎందుకు చేస్తారో మనం అర్థంచేసు కోలేకపోతున్నామన్నారు. వేర్పాటువాదులకు, తీవ్రవాదులకు హింసను సమర్థించే వ్యక్తులకు చోటు కల్పించడం సమంజసం కాదని, ఇది కెనడాకు మంచి సాంప్రదాయం కాదని అన్నారు. కెనడాలోని బ్రాంప్టన్ నగరంలో ఇందిరాగాంధీ హత్యను వేడుకగా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. దీనిపై కాంగ్రెస్‌పార్టీ స్పందించింది. ఈ అంశంపై తీవ్రంగా పరిగణించి కెనడాతో మాట్లాడాలని కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. బ్రాంప్టన్ నగరంలో ఇందిర హత్యను వేడుకలుచేసుకున్న విడియోను కాంగ్రెస్‌నేత మిలింద్ డియోరా సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో ఈ వివాదం పతాకస్థాయికి చేరింది.



## ట్రంప్‌తో పోటీకి పెన్స్ సై!

**వాషింగ్టన్, జూన్ 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఊహించని వైపు నుంచి పోటీ ఎదుర్కొంటున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరఫున రంగంలోకి దిగాలని భావిస్తున్న ట్రంప్‌ను ఆయన సన్నిహితుడు, మాజీ ఉపాధ్యక్షుడు పెన్స్ సవాలు చేస్తున్నారు. తాజాగా అధ్యక్ష ఎన్నికల కోసం పెన్స్ తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూనే ప్రచారాన్ని ప్రారంభించారు. 2021లో ట్రంప్ మద్దతుదారులు కేపిటల్ హిల్స్ భవనంపై చేసిన దాడిని తీవ్రంగా విమర్శించారు. ఐయోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పెన్స్ మాట్లాడుతూ, ఎవరైనా రాజ్యాంగం కంటే తాము అధికులమని భావిస్తే వారు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవ్వకూడదు. అంతేకాకుండా తమను రాజ్యాంగం కన్నా అధికులుగా చూడాలని కోరిన వారిని కూడా మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకోకూడదు అని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలకు రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వానికి దీంతో పోటీ మొదలైనట్లయింది. వాస్తవానికి పెన్స్ వాఖ్యలు ట్రంప్ ఏమాత్రం జీర్ణించుకోలేనివిగా విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ట్రంప్‌ను విమర్శించడానికి పెన్స్ దూరంగా ఉన్నారు. దీనికి తోడు చాలా మంది రిపబ్లికన్ ఆశావహులు కూడా జనవరి 6 నాటి ఘటనను ప్రస్తావించేందుకు వెనుకాడారు.

## కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ దాల్‌లేక్
## సాలీనా 70వేల టన్నుల వ్యర్థాల శుద్ధి

**శ్రీనగర్, జూన్ 8:** శ్రీనగర్‌లోని దాల్ సరస్సును కాలుష్యరహిత సరస్సుగా మార్చేందుకు కేంద్ర పాలితప్రాంతప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న కంపెనీ క్లీన్ ఎఫెన్‌టెక్ ఇంటర్నేషనల్ సంస్థ నాఫెడ్‌తో కలిసి వృధా నిర్వహణ కార్యాచరణను చేపట్టింది. సరస్సునుంచి వెలికి తీసిన వ్యర్థాలు లిల్లీలను సేంద్రియ ఎరువుగా మారుస్తోంది. ఈ వ్యర్థాలనుంచి తయారుచేసిన ఎరువులను రైతులకు కనీసధరలకే విక్రయించనున్నట్లు వెల్లడించింది. సెఫ్‌గ్రూప్ సిఇఒ మనీందర్‌సింగ్ నయ్యర్ మాట్లాడుతూ కంపెనీ గుప్త్ గంగా ప్రాంతంలో ఒక వ్యర్థాల శుద్ధికేంద్రాన్ని ఏర్పాటుచేసిందని, దాల్ సరస్సులో ఘనవ్యర్థాలను శుద్ధిచేసేందుకు ఈ ప్లాంట్ పనిచేస్తోందన్నారు. దాల్ సరస్సునుంచి సాలీనా 70వేల టన్నుల వ్యర్థాలు బయటకు వస్తున్నట్లు సిఇఒ తెలిపారు. కాశ్మీర్ సరస్సు సంరక్షణ పర్యవేక్షణ అథారిటీ ఎల్సీఎంఎ వివరాలప్రకారం వ్యర్థాలను శుద్ధిచేసి ఎరువులుగా మారుస్తున్నట్లు తెలిపారు. సెఫ్‌గ్రూప్ అధ్యయనంలో వ్యర్థాలు అత్యధికంగా రావడానికి కల అసలు కారణాలను అన్వేషించి పరిష్కారం కూడా గుర్తించింది. ఈ ఏడాది ఆగస్టునుంచే 70వేల టన్నులనుసైతం శుద్ధిచేస్తామని 24వేల టన్నుల సేంద్రీయ ఎరువును ఇతర ఉత్పత్తులను రూపొందించనున్నట్లు నయ్యర్ తెలిపారు. తాము ఏర్పాటుచేసిన యూనిట్‌లో రోజుకు 300 టన్నులు వేస్ట్‌ను శుద్ధిచేస్తామని, సాలీనా 90వేల టన్నుల వ్యర్థాలను శుద్ధిచేసే సామర్థ్యం ఉందని అన్నారు. నాఫెడ్ ఎంపికచేసిన ఆర్థిక, సాంకేతిక భాగస్వాములతో ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోందని, నాఫెడ్ ఇప్పటికే బయో ఎరువులను సొంతంగా తయారుచేస్తోందని, వాటి సొంత యూనిట్ ఇండోర్‌లో ఉందని తెలిపారు. తాము ఉత్పత్తిచేసే శుద్ధిచేసిన ఎరువులను రైతులు నామమాత్రపు ధరలకే కొనుగోలుచేసుకోవచ్చన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వానికి కూడా తక్కువ రేట్లకే అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టుద్వారా శ్రీనగర్‌లోని దాల్‌సరస్సును పూర్తిగా పర్యావరణ హితంగా మార్చనున్నట్లు తెలిపారు.



## నాకూతురు మైనర్ కాదు
### రెజ్లర్ల ఆందోళనలో మరో బిగ్ ట్విస్ట్

**న్యూఢిల్లీ, జూన్8:** రాజదాని ఢిల్లీలో రెజ్లర్ల ఆందోళన రోజుకో మలుపు తిరుగుతోంది. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లలో ఒకరు మైనర్ ఉన్న విషయం తెలిసిందే. అయితే తనపై బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడే సమయానికి తాను మైనర్‌ను కాదని తాజాగా కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో బాధితురాలు వెల్లడించారు. ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఆమె తండ్రి ఈ విషయాన్ని తెలిపారు. వయసుకు సంబంధించిన విషయం మాత్రమే మారిందని చెప్పారు. లైంగిక వేధింపుల ఫిర్యాదు అలాగే ఉందన్నారు. ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని మీడియాలో వస్తున్న కథాలను ఆయన ఖండించారు. ఇవన్నీ పూర్తిగా నిరాధారమైనవని తేల్చి చెప్పారు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తాను మైనర్ అని చెప్పడంతో పోస్కో చట్టం కింద కేసు నమోదుచేశారు. కోర్టుకు ఆమె తాను మైనర్‌ను కాదని చెప్పడంతో బ్రిజ్ భూషణ్‌పై ఉన్న కేసులో పోస్కో సెక్షన్‌ను తొలగించనున్నారు. ఒకవేళ నిందితుడిపై పోస్కో చట్టం కింద కేసు నమోదై దోషిగా నిర్ధారణ అయితే గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. మహిళలపై అత్యాచారం అయితే రెండేళ్ల శిక్ష ఉంటుంది. బ్రిజ్‌భూషన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయనకు వ్యతిరేకంగా ఏడుగురు రెజ్లర్లు ఏప్రిల్ 29 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆయనపై ఫిర్యాదు చేసినా ఎఫ్‌ఐఆర్ నమోదు కాక పోవడంతో సుప్రీంకోర్టు స్పందించింది. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపట్టాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. దీంతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు, విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో జూన్15లోగా చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌తో జరిగిన చర్చల్లో పాల్గొన్న రెజ్లర్ల డిమాండ్‌లో ఇదీ ఒకటి. తమకు మద్దతిచ్చే వ్యక్తులు, సంస్థల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత తమ స్పందనను తెలియచేస్తామని రెజ్లర్లు చెప్పారు. ఈ సందర్భంగా రెజ్లర్లు ప్రధానంగా 5 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయడంతో పాటు రెజ్లింగ్ సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలిని నియమించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.



## ప్రపంచదేశాల్లో 69.06 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు
## 68.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిద రకాల వేరియంట్లతోమానవాళిని సతమతంచేస్తున్న ఈవైరస్‌కు సర్వత్రా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 69.06కోట్లమందికికరోనాసోకి వారిలో 68.89 లక్షలమందిచనిపోయారు. మరో 37,656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాదితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6015 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.23 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు.15,229 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మృతుల్ని గుర్తించేందుకు కృత్రిమ మేధ



## 45 మంది విషయంలో కచ్చితమైన సమాచారం
### కీలకంగా 'సంచార్ సా' పోర్టల్ సేవలు
### సిమ్‌ల ద్వారా దొరికిన ఆచూకీ

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొట్టిన ప్రమాద ఘటనలో గుర్తింపునకు నోచుకోని మృతుల విషయంలో అధునాతన సాంకేతికతపై రైల్వేశాఖ ఆధారపడుతోంది. వేలిముద్రలు, సిమ్‌కార్డులు సహా సాంకేతికంగా ఏ చిన్న ఆధారం లభ్యమైనా మృతదేహాలను ఆయా కుటుంబాల వారికి అప్పగించాలని ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది మృతుల్లో 83 మంది గుర్తింపు ఇంతవరకు పూర్తికాలేదు. మృతుల వేలిముద్రలు సేకరించి, వారి ఆధార్ వివరాల ద్వారా కుటుంబసభ్యుల గురించి తెలుసుకునేందుకు 'విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) బృందాన్ని బాలేశ్వర్‌కు పిలిపించాలని తొలుత భావించారు. చాలా మంది చేతుల వేళ్లు బాగా దెబ్బతినడంతో అది ఫలించలేదు. దీంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా పనిచేసే సంచార్ సాథీ పోర్టల్‌ను ఉపయోగిస్తునానరు. 64 మృతదేహాల విషయంలో ఈ పోర్టల్‌పై ఆధారపడగా 45 కేసుల్ని విజయ వంతంగా గుర్తించగలిగింది. వినియోగదారులు తమ పేరుపై ఎన్ని సిమ్ కార్డులు జారీ అయ్యాయో తెలుసుకునేందుకు, పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్లను బ్లాక్ చేసేందుకు ఈ వెబ్‌సైట్‌ను ఉద్దేశించిన విషయం విదితమే. ఐటి శాఖకూ మంత్రిగా ఉన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవే దీనిని ఇటీవల ప్రారంభించారు. మృతుల ఫొటోల ఆధారంగా వారి ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలను ఈ పోర్టల్ సమకూర్చింది. వీటి ఆధారంగా కుటుంబసభ్యుల్ని సంప్రదించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరగడానికి కొద్దిసేపటి ముందు అక్కడి సెల్‌ఫోన్ టవర్ల ద్వారా ఏయే కాల్స్ వెళ్లాయో తెలుసుకుని, ఆ తర్వాత ఆగిపోయిన ఫోన్లతో ఆ వివరాలను క్రోడీకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే కోరమండల్ దుర్ఘటన జరిగాక అక్కడ తీవ్రంగా దెబ్బతిన్న రైలు మార్గాన్ని 51 గంటల్లోనే పునరుద్ధరించిన విషయం విదితమే.

దీని కోసం మంత్రిత్వ శాఖ ఎనిమిది బృందాలను నియ మించింది. ఒక్కో దానిలో 70 మంది ఉన్నారు. నాలుగు బృందాలకు డిఆర్‌ఎంలు, మరో నాలుగు బృందాలకు జీఎంలు నేతృత్వం వహిం చారు.

ఐదు కెమెరాలు నిరంతరం ప్రత్యక్ష ప్రసా రాన్ని ఢిల్లీలోని రైల్‌భవన్‌కు అందించాయి. ఈ సమన్వయం వల్లనే రికార్డు సమయంలో రైళ్ల రాకపోకల్ని పునరుద్ధరించగలిగామని అధికార వర్గాలు తెలిపాయి. 2022లో జర్మనీలోని హానోవెర్‌లో రెండు గూడ్స్‌రైళ్లు ఢీకొంటే పునరుద్ధరణకు 24 రోజులు పట్టిందనీ, గ్రీస్‌లో ఒక ప్రయాణికుల రైలు, గూడ్స్ రైలు ఢీకొంటే ఐదు వారాల తర్వాతే అక్కడ మళ్లీ రైళ్లు నడిచాయనీ గుర్తుచేశాయి.

## ముక్కలుగా కోశాడు కుక్కర్‌లో ఉడికించాడు
### శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య
### ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని నిర్వాకం
### పక్కింటి వాళ్లకు అనుమానం రావడంతో వెలుగులోకి

**ముంబయి, జూన్8:** ముంబయిలో సహజీవన భాగస్వామిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన సంచలంగా మారింది. మహిళను కొట్టి చంపి చెట్లను నరికే యంత్రంతో ఆమె శరీరాన్ని ముక్కలుగా చేసిన నిందితుడు కొన్నింటిని కుక్కలకు ఆహారంగా వేశాడు. మరికొన్ని శరీరభాగాలను ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికించి ప్లాస్టిక్ కవర్లో వేసి పడేశాడు. నిందితుడు మనోజ్ సహానీను పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్లుగా హతురాలు సరస్వతి వైద్య సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిరీ రోడ్డులోని ఆకాశగంగ అపార్ట్‌మెంట్ ఏడో అంతస్తులోని ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నట్లు తెలిపారు. ఫ్లాట్ నుండి దుర్వాసన రావడంతో పొరుగువారు గమనించిన అధికారులకు సమాచారం అందించడంతో హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. దుర్వాసన రావడంతో పక్క ఫ్లాట్‌లో ఉండేవారు కాలింగ్ బెల్‌కొట్టినా ఎవరూ తలుపు తీయలేదు. స్ప్రే శబ్దం వినిపించింది. మనోజ్‌సేన్ బయటకు వచ్చాడు. పనిమీద నేను బయటకు వెళుతున్నాను అని చెప్పాడు. అనుమానం వచ్చి అపార్ట్‌మెంట్ యాజమాన్యాన్ని అప్రమత్తం చేయగా పోలీసులకు సమాచారం ఇచ్చారు అని శ్రీవాస్తవ వెల్లడించారు. పోలీసులు ఫ్లాట్‌లోకి వెళ్లేసరికి రెండు కట్టర్లు ఉన్నాయని, అందులో ఒకటి ఎలక్ట్రిక్‌ది ఉందన్నారు. అలాగే మృతదేహాన్ని ముక్కలు చేసి వేసిన మూడు బకెట్లను కిచెన్‌లో గుర్తించారు. కొన్ని శరీరబాగాలు కనిపించకుండా పోయాయని, ఆ వ్యక్తి వాటిని క్రమంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో పడేసి ఉంటాడని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫ్లాట్‌లో దుర్వాసన రావడంతో పోలీసులు వెతకడం కష్టంగా ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. నేరం తనమీదకు రాకుండా నిందితుడు ఆధారాలను నాశనం చేసే ప్రయత్నం చేశాడన్నారు.

మనోజ్‌సహానీ, సరస్వతి వైద్య గత మూడేళ్లుగా అక్కడ ఉంటున్నా ఎప్పుడూ తమను కలిసేవారు కాదని శ్రీవాస్తవ, మరో పక్కింటి ఆయన చెప్పారు. గత ఏడాది మే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో శ్రద్ధావాకర్‌ను ఈ విధంగానే ఆమెప్రియుడు అఫ్తాబ్ పునావాలా దారుణంగా హత్యచేసి మృతదేహాన్ని ముక్కలు చేసి వేర్వేరు ప్రాంతాల్లో విసిరేసిన విషయం తెలిసిందే. హత్య జరిగిన ఆరు నెలల తర్వాత వెలుగులోకి వచ్చింది. మే 18న శ్రద్ధా హత్యకు గురికాగా ఆమె తల్లిదండ్రులు అక్టోబరులో పోలీసులను ఆశ్రయించడంతో ఉదంతం బయటపడింది. దేశవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది. ప్రస్తుత కేసులో నిందితుడు తన పైశాచికత్వాన్ని బయటపెట్టాడు. ముక్కలు కోసి కొన్ని కుక్కలు ఇతర జంతువులకు ఆహారంగా వేయడంతోపాటు మరికొన్నింటిని కుక్కర్‌లో వేసి ఉడికించి ప్లాస్టిక్ బాగ్‌లలో కట్టి పడేసినట్లు తెలుస్తోంది. ఆతడి మానసిక ప్రవృత్తిని ఈచర్యలు స్పష్టంచేస్తున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడికి 56 ఏళ్లుకాగా హతురాలికి 32 ఏళ్లుమాత్రమే. వీరిద్దరికి ఎలా పరిచయం అయిందో తెలియదని, గతమూడేళ్లుగా కలిసి జీవిస్తున్నట్లుపోలీసులకు తెలిపారు.



## తొలితరం న్యూస్‌ప్రెజెంటర్ గీతాంజలి అయ్యర్ కన్నుమూత

**న్యూఢిల్లీ,జూన్ 8:** దూరదర్శన్‌లో ఆంగ్లవార్తల ప్రసారంలో కీలక యాంకర్‌గా పనిచేసిన గీతాంజలి అయ్యర్ కన్నుమూసారు. 71 ఏళ్ల అయ్యర్ గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వ రంగపరిధిలోని ప్రసార మాధ్యమం దూరదర్శన్‌లో ఇంగ్లీషు వార్తలు చదివే యాంకర్‌గా గీతాంజలి చిరపరిచితురాలు. న్యూస ప్రెజెంటర్‌గా ఆమె ధారాళంగా వార్తలు చదవడంలో ప్రసిద్ధి గాంచారు. అప్పట్లో దూరదర్శన్‌లో గీతాంజలితోపాటు నీతి రవీంద్రన్, రినిసైమన్‌లు బహుముఖ ప్రచారం పొందారు. వారి తరహాలోనే ఇంగ్లీషు మాట్లాడటం నేర్చుకోవాలని అప్పట్లో టీచర్లుసైతం విద్యార్థులకు బోధించేవారు. గీతాంజలి పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. బుధవారం మార్నింగ్ వాక్ అనంతరం ఆమె ఒక్కసారిగా కుప్పకూలి తుదిశ్వాస విడిచారు.



## గ్యాంగ్‌స్టర్ హత్యకు 20 లక్షల సుపారీ
### పోలీస్ విచారణలో హంతకుడు వెల్లడి

**లక్నో, జూన్ 8:** జిల్లాకోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్ సంజీవ్‌జీవా హత్యపై పోలీసులు ప్రాథమిక నివేదికనుపూర్తిచేసారు. హంతకుడు విజయ్‌యాదవ్ అనే 24 ఏళ్ల యువకుడిని అరెస్టుచేసారు. విచారణలో ఆతడు సంజీవ్‌ను హత్యచేసేందుకు 20 లక్షలరూపాయలు ఆఫర్ ఇచ్చారన్నాడు. ఏడునుంచి తొమ్మిదిరౌండ్ల బుల్లెట్లను కాల్చినట్లు తెలిపాడు. చెకోస్లోవేకియాలో తయారుచేసిన మాగ్నమ్ ఆల్ఫా రివాల్వర్‌ను వినియోగించాడు. ఆతడినుంచే పోలీసులు రివాల్వర్‌ను స్వాధీనంచేసుకున్నారు. పోస్టు మార్టం నివేదికప్రకారం సంజీవ్ శరీరంలో ఎనిమిది బుల్లెట్ గాయాలున్నట్లు తేలింది. మరో ఆరు బుల్లెట్లు శరీరంలోకి దూసుకువచ్చి మరోవైపునుంచి బయటకు వచ్చేసాయి. రెండు బుల్లెట్లు చెరొకచేతిలోను గాయాలుచేసాయి. అన్ని బుల్లెట్లు కూడా సంజీవ్ వెనుకవైపు ఎడమభాగంలోనే తగిలినట్లు వెల్లడించారు. జానుపూర్‌ప్రాంతంలోని కేరాకత్‌కు చెందిన విజయ్ ఉపాధికోసం అన్వేషిస్తుండగా సంజీవ్‌జీవాను హత్యచేసే ఆఫర్ వచ్చిందని చెప్పాడు. అయితే ఎవరు ఆఫర్ ఇచ్చింది మాత్రం చెప్పలేదు. ఆతడు తనకు గుర్తులేదని చెపుతున్నాడు. యాదవ్‌కు రెండు క్రిమినల్‌కేసులున్నాయి. పోక్సో చట్టం కింద ఆజామ్‌ఘర్‌లో 2016లో ఒక మైనర్‌పై అత్యాచారం చేసినందుకుగాను ఆరునెలలపాటు జైలులో గడిపాడు. కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను జాన్‌పూర్‌లో 2021లో మరోసారి ఆతనిపై కేసునమోదయింది. ఆతని తమ్ముడు సత్యం యాదవ్ 11వ తరగతి చదువుతున్నాడు. విజయ్ నిరంతరం విలాసంగా గడపాలన్న కాంక్షతో ఉండేవాడు. కొన్నిరోజులనుంచి ఆతని మొబైల్ స్విచాఫ్‌లో ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 199, మృతులు ఇద్దరు
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,293

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 199 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,293కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు కోలుకోగా 2687 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,886 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,428కి చేరగా,80,20,706మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,597కి చేరింది.అందులో 68,33,271మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,484కి చేరింది.అందులో 40,48,042మంది కోలుకున్నారు.40,356మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,531కి చేరింది.అందులో 35,72,423మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

## పాక్ మాజీ ప్రధానిపై 'ఉగ్ర'చట్టం కింద కేసు

**కరాచి, జూన్ 8:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నే ఉగ్ర' కేసులు వెంటాడుతున్నాయి. ఇపుడాయన మెడకు సుప్రీంకోర్టు న్యాయవాది అబ్దుల్‌రజాక్ హత్యకేసు చుట్టుకుంది. పోలీసులు ఆయనపై ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసునమోదుచేసారు. అబ్దుల్‌రజాక్ రెండురోజులక్రితం హైకోర్టుకువెళుతుండగా బెలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గుర్తుతెలియని దుండుగులు ఆయనపై కాల్పులుజరిపి హతమార్చారు. తన తండ్రి హత్యవెనక ఇమ్రాన్ హస్తం ఉందని ఆయన కుమారుడు సిరాజ్ అహ్మద్ ఆరోపిస్తూ కేసునమోదుచేసారు. ఇమ్రాన్‌పై కేసునమోదయిన విషయాన్ని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) నిర్ధారించింది. 2022 ఏప్రిల్‌లో జాతీయ అసెంబ్లీని చట్టవిరుద్ధంగా రద్దుచేసారని ఆరోపిస్తూ మాజీ ప్రధాని ఇమ్రాన్, డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూరికి వ్యతిరేకంగా న్యాయవాది అబ్దుల్ రజాక్ బెలూచిస్తాన్ హైకోర్టులో రాజ్యాంగపిటిషన్ దాఖలుచేసారు. ఈ ఘటన తర్వాత తన తండ్రిని చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు ఆయనకుమారుడు సిరాజ్ ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. కాగా ప్రభుత్వ బహుమతులను తక్కువ ధరలకు కొనుగోలుచేసి బహిరంగ మార్కెట్‌లో అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై ఇమ్రాన్‌ఖాన్ ఇప్పటికే తోషాఖానా కేసు ఎదుర్కొంటున్నారు. అలాగే ఖదీర్‌ట్రస్టు భూముల కేటాయింపు వ్యవహారంలో భారీ అవినీతికి పాల్పడ్డారంటూ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో కూడా ఆయనపై కేసులునమోదుచేసింది. ఈకేసులో బెయిల్‌మంజూరయినప్పటికీ మరికొన్ని కేసులు ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. కాగా తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను ఈనెల 21వరకూ అరెస్టుచేయకుండా పాక్ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.



# రాష్ట్రంలో చేప మాంసం వినియోగం పెంచాలి



గురువారం వనపర్తి జిల్లాలో ఫిష్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

- చికెన్, మటన్ వినియోగం తగ్గించాలి
- మత్స్య కళాశాల విద్యార్థులు చేపల వంటలు చేసి అమ్మడం అభినందనీయం : మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త:** చికెన్, మటన్ వినియోగం తగ్గించి తెలంగాణలో చేప మాంసం వినియోగాన్ని పెద్దఎత్తున పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫిష్ పెస్టివల్‌ను మంత్రి నిరంజన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో సమృద్ధిగా చేపలు లభిస్తున్నాయని ప్రతి గ్రామంలో కృష్ణా నీళ్లతో నిండుగా చెరువులు కళకళలాడుతున్నాయని, వానకాలం వస్తే తప్పా గతంలో చేపలు దొరికేవి కావని, ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో రిజర్వాయర్‌లో ఏడాది పొడవునా చేపలు లభిస్తున్నాయని మంత్రి తెలిపారు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువులను ఆధునీకరణ, పటిష్టంచేసి నీటి సౌలభ్యతను ఏర్పాటు చేయ డం వల్ల చెరువులు చేపపిల్లలతో కళకళలాడుతున్నాయని ఇందుకు తోడుగా ప్రభుత్వం కూడా ఉచితంగా మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేయడంతో మత్స్యకారులను ఆర్థిక అభివృద్ధి చేయడంతో పాటు మత్స్య సంపదను గణనీయంగా పెంచుకున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు తెలంగాణ ప్రాంత చేపలను ఇతర రాష్ట్రాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో తొలి మత్స్య కళాశాలను పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేశామని ఆ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని వెళ్లిపోయారని మంత్రి తెలిపారు. మత్స్య కళాశాలకు చెందిన విద్యార్థులు స్వయంగా చేపల వినియోగం పెంచేందుకు వంటలు తయారు చేసి అమ్మడం అభినందనీయమని మంత్రి కళాశాల విద్యార్థులను కొనియాడారు. మత్స్య సహకార సంఘంలోని సభ్యులు ఉచిత చేప పిల్లలతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఆర్థికంగా పురోగతి సాధించాలని మంత్రినిరంజన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి మత్స్య పారిశ్రామిక అసోసియేట్ అధ్యక్షుడు బొలెమోని కృష్ణయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట బాల రాజు, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది మత్స్య సహకార సంఘం సభ్యులు, మత్స్య కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌క్యామ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్యదర్శి అల్కేష్ కుమార్, ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్, విసి ప్రొ.రవీందర్ యాదవ్

## దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకు కృషి

### కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్‌కుమార్

### ఓయులో ఎన్‌క్యామ్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ సెంటర్ ప్రారంభం

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 8, ప్రభాతవార్త:** భారత దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చేందుకుకేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖ కార్యదర్శి అల్కేష్‌కుమార్ పేర్కొన్నారు. ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక నేషనల్ సెంటర్ ఫర్ ఆడిటివ్ మ్యానిఫ్యాక్చరింగ్ (ఎన్‌క్యామ్)నుసెంటర్‌ను గురువారం ప్రభుత్వ ఐటిఈ అండ్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్కేష్ కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఆరోగ్యం సహా వాటి అనుబంధ రంగాల్లో మరింత వృద్ధికి మన వద్ద అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సహకారం,సమిష్టి కృషి ద్వారనే ఇది సాధ్యమవుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల అవసరాలను తీర్చడంతో పాటు వినూత్న స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ సంకలిత తయారీ( త్రీడీ ప్రింటింగ్) అంకితమైన అత్యాధునిక సాంకేతికతలకు ఇది మొదటి జాతీయ కేంద్రం అన్నారు. దేశంలో తయారీ రంగానేన్న ఇది మార్చివేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్‌క్యామ్ సీఈవో జస్‌ప్రీత్ సిద్దూ మాట్లాడుతూ త్రీడి ప్రింటింగ్ ఆవిష్కరణలతో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి, తయారీ భవిష్యత్తును రూపొందించడానికి ఈ సెంటర్ ఎంతో తోడ్పడుతుందన్నారు. వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ నిపుణులు, పరిశ్రమ భాగస్వాములు, పరిశోధకులను ఒకచోట చేర్చడం ద్వార సంకలిత తయారీ మరింత వేగంగా వృద్ధిని నమోదు చేయవచ్చన్నారు. ఈ కేంద్రం దేశ త్రీడి తయారీ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ఛీఫ్ ఇనివిస్టిగేషన్ ఆఫీసర్ రమాదేవి, డా. సందీప్ చటర్జీ, టెక్నీకల్‌అండ్ఇండస్ట్రీ ఆఫీసర్ రాకేష్ కొప్పునూర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ‘దళిత బంధు’లో మాలలకు 50 శాతం యూనిట్లు కేటాయించాలి

### మాల సంఘాల జెఏసి డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 8, ప్రభాతవార్త:** ‘దళిత బంధు’ రెండో విడతలో మాలలకు 50 శాతం యూనిట్లను కేటాయించాలని, మాల సామాజిక భవనంకు స్థలం, నిధులు కేటాయించి తక్షణమే నిర్మాణం చేపట్టాలని మాల సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అధ్యక్షతన పెద్ద ఎత్తున మాలల మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వివిధ రూపాలలో ముందు వరసలో నిలబడి పోరాడిన పోరాట యోధులైన మాలలు నేటికీ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తు న్నారని గుర్తు చేశారు. అటువంటి మాలల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని, తక్షణమే సామాజిక భవనం నిర్మించాలని, దళితబందులో 50 శాతం యూనిట్లను కేటాయించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, పుశ్య భానుప్రకాష్, పేరోజు మహేశ్వర్, గోపోజు రమేష్, కే.ఇందిర, ఆవుల సుధీర్, మన్నె శ్రీధర్, మన్నె రంగ, జంగా శ్రీనివాస్, బైండ్ల శ్రీనివాస్, రఘురాం, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంక్షేమ రంగంలో తెలంగాణ స్వర్ణయుగం

**ఇప్పటి వరకు రూ.5 లక్షల కోట్ల ఆసరా పెన్షన్లు, సంక్షేమ పథకాలు**

**హైదరాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:** స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు, ఆసరా అవసరమైన సకల జనులకు కనీస జీవన భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. సిఎం కెసిఆర్ దార్శనికతతో దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా ప్రతి యేటా రూ.50వేల కోట్ల రూపాయలను ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. పదేళ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పాలన కాలంలో దాదాపు రూ.5లక్షల కోట్ల రూపాయలను ఆసరా పెన్షన్లతో పాటు ఇతర సంక్షేమ పథకాల కోసం కేటాయించారు. 2014-2023 తొమ్మిది సంవత్సరాలలో ఆసరా పెన్షన్ల కోసం రూ.58,696 కోట్లు ఖర్చు చేసింది. 2014లో తెలంగాణాలో పెన్షన్లు పొందే వారి లబ్దిదారుల సంఖ్య 29,21,828 మందికి రూ.861 కోట్లు ఖర్చు అయిందని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 44,82,254 మంఇకి రూ.11,628కోట్లు ఖర్చు అవుతుందన్నారు. 4,25,793 మంది బీడీ కార్మికులకు రూ.2016 చొప్పున పెన్షన్లు ఇస్తుంది. దీని కోసం రూ.5712.30కోట్లు ఖర్చు చేస్తుంది. దివ్యాంగులు, పైలేరియా బాధితులు, గీత కార్మికుల పెన్షన్ ఇస్తున్నారు. నేత కార్మికులకు, డయాలసిస్ బాధితులకు పెన్షన్లు, ఏయిడ్స్ బాధితులు, కళాకారులకు పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, నేతన్న సంక్షేమం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. నేత కార్మికులు చేనేత మిత్ర ద్వారా 40శాతం సబ్సిడీతో పాటు పావలా వడ్డీకే రుణ సదుపాయాన్ని అందిస్తున్నారు. బ్రాహ్మణులకు ధూపదీప నైవేద్యం పథకం ద్వారా ఆలయాలలో విధులు నిర్వహించే అర్చకులకు ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు అందిస్తుంది. రూ.2500 నుంచి రూ.5000లకు పెంచారు. ప్రస్తుతం 2645 దేవాలయాలకు ఈ పథకాలను అమలు చేస్తున్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలి

### ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి



గురువారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్రం కార్యాలయంలో పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఏడాదిపాటు పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవు, మెడికల్, జీపీఎఫ్ తదితర బిల్లులను ఆమోదిస్తూ ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్రం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం పొందిన మెడికల్ బిల్లులు, తామే నెలనెలా దాచుకున్న జీపీఎఫ్ నుంచి అనారోగ్య మరియు పిల్లల వివాహ ఖర్చుల నిమిత్తం రుణాన్ని పొందినప్పటికీ అట్టి బిల్లులు నగదుగా మారకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్సీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల ఇబ్బందిని ఆసరాగా తీసుకొని జిల్లా ట్రెజరీ కార్యాలయాల్లో పర్సెంటేజీలు తీసుకుని బిల్లులు మంజూరు చేస్తూ పలు అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బందిపై సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 13వ తేదీ అనంతరం కోర్టు తీర్పును అనుసరించి బదలీలు వీలుకాని పక్షంలో అడ్‌హక్ పద్ధతిలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మోడల్ స్కూల్ బదలీలు, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, రెసిడెన్షియల్ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ఏం సాధించారని ఉత్సవాలు జరపుకుంటున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కర్ణాటక ఫలితాలు కూడా తెలంగాణలో పునరావృతం అవుతాయన్నారు. ధరణితో భూస్వాములు బాగుపడ్డారన్నారు. పేద రైతులు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తొలగిస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చారన్నారు. పక్క రాష్ట్రాలలో మున్సిపల్ కౌన్సిలర్లు గెలువని పార్టీ జాతీయ పార్టీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పార్టీ కార్యాలయాలకు డబ్బు ఎక్కడిదని, అది కేవలం ప్రజలదన్నారు. బడా కంపె నీలకు కట్టపెట్టిన స్థలాన్ని ప్రజలకు పంచి పెడతామని తెలిపారు. తొమ్మిది సంవత్సరాల పాలనలో ఏంచేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం సాధించారని బిఆర్‌ఎస్ నాయకులు ప్రజలకు ఓట్లు అడుగతారని నిలదీశారు. 100 రోజుల్లో పసుపుబోర్డు అని చెప్పి ఎంపి అరవింద్ ఎటూ పోయారని మహేష్ కుమార్ ప్రశ్నించారు.

## తెలంగాణ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ క్రియాశీలక పాత్ర

### టిపిసిసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ ఎలక్షన్‌లో యూత్ కాంగ్రెస్ క్రియా శీలక పాత్ర పోషించబోతుందని టిపిసిసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లోకి ఉండే వారికి పదవులు అన్నారు. బునియాద్ పుర్ యూత్ కన్వెన్షన్‌పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యూత్ కాంగ్రెస్‌లో మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు. గ్రామస్థాయిలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా బలోపేతంపై కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌ను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామస్తాయికి తీసుకెళ్లే కార్యాచరణపై చర్చించడం జరిగిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఎఎస్ అకునూరి మురళి తదితరులు

## చెన్నూరు ఎత్తిపోతలను ఆపి.. తుమ్మిడిహెట్టిని పూర్తిచేయాలి

### జలసాధన సమితి రౌండ్‌టేబుల్ సమావేశంలో డిమాండ్

**హైదరాబాద్, జూన్ 8,ప్రభాతవార్త:** చెన్నూరు ఎత్తిపోతల ప్రాజెక్టుకు శంకుస్థాపన ఆపేసి ..తుమ్మిడి హెట్టిని యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని పలువురు అఃలపక్షం నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జలసాధన సమితి ఆధ్వర్యంలో ,గ్రావిటీ నీళ్లు వస్తుంటే ..చెన్నూరు ఎత్తిపోతలకు సిఎం ఎందుకు శంకుస్థాపన చేస్తున్నారు ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ వినాయకరెడినడ అధ్యక్షత వహించగా ..తెలంగాణ సమితి నాయకులు నైనాల గోవర్ధన్ చెన్నూరు ఎత్తిపోతలకు ప్రత్యామ్నాయంగా గ్రావిటతీ ప్రత్యామ్నాలపై టోపో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్‌తో ప్రజెంటేషన్ఇచ్చారు. శ్రీరామ్ సాగర్ ఉత్తర కాలువ సెకండ్ ఫేస్ నెహ్రూ ప్రణాళిక ప్రకారం అదే ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన రెండవ దశ మందానికి కాలువతో చెన్నూరు ప్రాంతం అంతంటికి గ్రావిటీ నీరు ఇవ్వవచ్చునన్నారు.

డిపిఆర్ పూర్తయిన కుప్టి ప్రాజెక్ట్ ,కడెం, ఎల్లంపల్లి , తుమ్మిడి హెట్టితో కూడా ఈప్రాంతానికి నీరివ్వచ్చునన్నారు. సిఎం కెసిఆర్ ప్రారంభించిన గూడెం ఎత్తిపోతల ప్రాజెక్ట్ 55సార్లు విఫలమైందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కెసిఆర్ పెట్టే ఎత్తిపోతల పథకాలన్నీ భారీ వ్యయంతో కూడుకున్నవని పక్కరాష్ట్రాల్లో మన రాష్ట్రంలో ఎత్తిపోతలన్నీ విఫలమైన అనుభవాలు ఉన్నాయన్నారు. అందుకు ఉదాహారణ కాళేశ్వరం ఎత్తిపోతల పథకమేనన్నారు. పంట సాగు చేస్తే 20వేల రూపాయల లాభం వస్తే ,కాళేశ్వరంతో నీళ్ళిస్తే ఎకరాకు లక్ష రూపాయల ఖర్చు వస్తుందన్నారు. సిఎం కెసిఆర్ తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని కానీ ..అప్పులను అవినీతిని విపరీతంగా పెంచాడని విమర్శించారు.

రిటైర్డ్ ఇంజనీర్ విటల్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలువైపులా భారీ నదులు ఉన్నా ...అన్ని ఉండి అల్లుని నోట్లో శని ఉన్నట్లు ఆనీరు జిల్లా ప్రజల బతుకు మార్చడం లేదన్నారు. చెన్నూరుకు వెళ్లే గ్రావిటీ కాలువలను సర్వే ఆఫ్ ఇండియా మ్యాచ్‌ద్వారా వివరించి చెప్పారు. ఈకర్యాక్రమంలో సిపిఎంఎల్ నేత వేములపల్లి వెంకటరామయ్య, కాంగ్రెస్ నేత కోదండరెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, అదిలాబాద్ అభివృద్ధి వేదిక అధ్యక్షులు కొండేటి సత్యనారాయణ, నాగరాజు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని గురువారం నగరానికి చేరుకున్నారు. అమెరికాలో ఇండియన్ ఓవర్సిస్ కాంగ్రెస్ చేపట్టిన న్యూజెర్సీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా న్యూయార్క్‌లో రాహుల్‌గాంధీ సభలలో కూడా రేవంత్‌రెడ్డి హాజరు అయ్యారు. అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి నగరానికి చేరుకున్నారు.

## టిఎస్‌ఎంఎస్‌ఐడిసికి ఐఎస్‌ఓ 9001: 2015 సర్టిఫికెట్

- ఐఎస్‌ఓ సర్టిఫికెట్ సాధించిన మొదటి కార్పొరేషన్
- దేశంలో రెండో మెడికల్ కార్పొరేషన్

సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ)కు ఐఎస్‌వో 9001: 2015 సర్టిఫికెట్‌ను సాధించింది. ఐఎస్‌వో సర్టిఫికెట్ సాధించిన రాష్ట్రంలోని మొదటి కార్పొరేషన్ అని.. దేశంలో రెండవ మెడికల్ కార్పొరేషన్ అని టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఛైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు.

ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పటిష్టమైన నాణ్యత నిర్వహణ పద్ధతులను అమలు చేయడం మరియు కార్యాచరణన సామర్థ్యం నిరంతర అభివృద్ధి మరియు కస్టమర్ కేంద్రీకృత సేవల కోసం మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటం వల్ల కార్పొరేషన్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు ప్రోత్సాహం హరీష్‌రావ్ నిరంతర కృషితో టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ బృందానికి, ఆరోగ్య శాఖలోని అధికారులకు వైద్య సిబ్బందికి మనోధైర్యం పెరగడం వలన ఇది సాధించగలిగామన్నారు. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుంటూ కేసీఆర్ నాయకత్వం దేశానికి ఆదర్శంగా నిలిచేలా కృషి చేస్తామని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు.

## చేతకాని దద్దమ్మలంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నారు

### వైఎస్సార్‌టిపిఅధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 8. ప్రభాతవార్త:** చేతకానీ దద్దమ్మలంతా బందిపోట్ల రాష్ట్ర సమితిలోనే ఉన్నారన్నది జగమెరిగిన సత్యం అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మీలాంటి చేతకాని దద్దమ్మలను, సన్నాసులను ఆశీర్వదించడం కాదు తన్ని తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తెలివిలేనోళ్లు కాంగ్రెసోళ్లయితే, ఆ పార్టీ ఎమ్మెల్యేలను కొన్ని మీద అతి తెలివి కాదా చిన్న దొర అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు చేతాకాని దద్దమ్మలు అయితే 2014లో ఆరుగురిని కొన్న మీరు పెద్ద దద్దమ్మలు కాదా అన్నారు. 2018లో 12 మందిని కొన్నందుకు మీరు పెద్ద సన్నాసులు అన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వెంకటనారాయణరావు మృతి



పి.వెంకటనారాయణరావు (ఫైల్)

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 8, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుడు, హైకోర్టు న్యాయవాది, గొప్ప సంఘసంస్కర్త పి.వెంకటనారాయణరావు (93) గురువారం ఉదయం హిమాయత్‌నగర్‌లోని స్వగృహంలో మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. నారాయణరావు పెద్ద కుమారుడు, లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వరరావు. వెంకటనారాయణరావు విద్యార్థి దశలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. కొన్ని రోజులపాటు జైలుశిక్ష అనుభవించారు. ఆ తర్వాత హైకోర్టు న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా విశేషమైన సేవలు అందించారు.

## కాంగ్రెస్ నేతలపై మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యానికి నిదర్శనం

### టిపిపిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు సన్నాసులు, దద్దమ్మలు అంటూ మంత్రి కెటిఆర్ మాట్లాడటం ఆయన రాజకీయ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. మంత్రి కెటిఆర్ అహంకారంతో రాజకీయ దుర్బుద్ధితో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీపైన, నాయకులపై కెటిఆర్ చేస్తున్న అసంబద్ధ మాటలు అవాకులు చవాకులు అహంకారానికి పరాకాష్ట అన్నారు. కాంగ్రెస్ పార్టీది 140 సంవత్సరాల రాజకీయ చరిత్ర, కాంగ్రెస్ పార్టీ పుట్టిన తరువాత 100 సంవత్సరాలకు కెటిఆర్ పుట్టాడని, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే కనీస అర్హతకూడా మంత్రి కెటిఆర్‌కు లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే ఈ దేశం. ఈ దేశ చరిత్ర అంటేనే కాంగ్రెస్ చరిత్ర అన్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తేవడం కోసం కాంగ్రెస్ నాయకులు వందలాది మంది అనేక రకాల త్యాగాలు చేశారు. తెలంగాణ భౌగోలిక సంఘం ఏర్పడి తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా కెటిఆర్, మంత్రి కెటిఆర్ పదవులు అనుభవిస్తున్నారంటూ అది కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో మంత్రిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం రాజకీయ కుటిల నీతికి నిదర్శనం అన్నారు. కెటిఆర్ ఎన్ని పిచ్చి ప్రేలాపణలు చేసినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయం అన్నారు.

## 12న నిర్వహించే తెలంగాణ రన్‌ను విజయవంతం చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



గురువారం సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేదీన నిర్వహించే తెలంగాణలో రన్‌లో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కోరారు. తెలంగాణ రన్ నిర్వహణ గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిపి అంజనీకుమార్‌తో సహా పలు వురు సీనియర్ పోలీసులు అధికారులు, వివిధ శాఖల ఉన్న తాధికారు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హం సమీపంలోని మైదానం నుంచి జరిగే 2కె, 4కె రన్‌లను ప్రధానంగా నిర్వహిస్తున్నామని, ఈ రన్‌లో కనీసం నాలుగువేల మంది రన్నర్లు పాల్గొం టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబిచేలా ఈ రన్‌లలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ సమావేశానికి జిఎడి కార్యదర్శి శేషాద్రి, ఎస్‌సి అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనోల్ రోస్, అదనపు డిజి సంజయ్‌కుమార్ జైన్, ఐజి రమేష్‌రెడ్డి, అదనపు సిపిలు విక్రమ్‌సింగ్‌మాన్, సుధీర్‌బాబులు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులను అందలమెక్కించడంలో కెసిఆర్ తనకుతానే సాటి

- టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఉల్టా చోర్ కొత్వాల్ కో డాటే లా మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు ఉన్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మాటల వలలో పడి మోస పోయి ప్రజలు గోసపడుతుంటే, మంత్రి కెటిఆర్ మాత్రం కాంగ్రెస్ వలలో పడి మోసపోవద్దని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ములుగు, వరంగల్ జిల్లాల్లో మాట్లాడిన కెటిఆర్ కాంగ్రెస్‌పై విషయం జిమ్మడం, ప్రజలను తప్పుదోవడ పట్టించడమే అన్నారు. దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరచేతిలో స్వర్గం చూపెట్టడం, ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు దిట్టలు అన్నారు. ఒకరిని మించి ఒకరు ప్రజలను నమ్మబలుకుతున్నారన్నారు. ధరణి గురించి మొన్న గొప్పలు చెప్పిన కెసిఆర్‌కు అందులో ఉన్న లోసగులతో లక్షలాది మంది రైతులు పడుతున్న వ్యథలు కానరావడం లేదా అంటూ ప్రశ్నించారు. రైతులపై ప్రేమ వెళ్లగక్కుతున్న కెసిఆర్, ధరణి దరఖాస్తులపై చెల్లించాల్సిన రూ.1200లను ఎందుకు మాఫీ చేయడం లేదన్నారు. ప్రభుత్వ భూములను పొదుపుగా వాడి, భవిష్యత్తు తరాల అవసరాలకు అందించాల్సింది పోయి విచ్చల విడిగా కేటాయించడం, నిధులు గురించి అమ్మడం ఎంత వరకు సబబు అంటూ ప్రశ్నించారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల ముందు వర్షాలతో మునిగిన కుటుంబాలకు రూ.10వేల చొప్పున నగదు పంపిణీ చేసి, ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఆపి ఎన్నికల తరువాత చెల్లిస్తామని చెప్పిన కెటిఆర్ ఎన్నికల తరువాత మిగిలిన వారికి ఆర్థిక సహాయం అందించారా అంటూ ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ తమ సొంత డబ్బా కొట్టుకోవడాన్ని ప్రజలు హర్షించరన్నారు. చెరువుల పండగల పేరుతో సర్పంచ్‌లపై భారం వేసి పబ్బం గడుపుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోమేష్‌కుమార్ జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా ఉన్నప్పుడు కెసిఆర్ సూచనల మేరకు లక్షలాది ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎలక్షన్ కమిషన్ ప్రస్తుతం సిఈఓ, డిఈఓలకు ఓటర్ల జాబితాలపై ఎటువంటి జోక్యం లేకుండా మార్పు చేసిందన్నారు. అటువంటి అధికారిని సిఎం తన ప్రధాన సలహాదారుడిగా నియమించుకుని వ్యవహారాలు నడపడం శోచనీయం అన్నారు. అనర్హులను అందలం ఎక్కించడంలో కెసిఆర్ తనకు తానే సాటి అన్నారు.

# నేటికీ దీనావస్థలో కొట్టుమిట్టాడుతున్న దళితులు



పల్లె నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరిస్తున్న జస్టిస్ ఎంజి.ప్రియదర్శిని, లక్ష్మయ్య, చేతన్, చక్రపాణి, ప్రసాదరావు, జెబి.రాజు తదితరులు

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి.ప్రియదర్శిని
## హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు
## పల్లె నాగేశ్వరరావు దంపతులకు ఘనసత్కారం

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 8, ప్రభాతవార్త :** బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమంతా సామాజిక న్యాయం, కులమతాల కతీతంగా, స్త్రీ పురుష బేధాలు లేకుండా అందరికీ సమన్యాయం ఉండాలని పోరాడారని, దేశంలో 50శాతానికిపైగా నిరక్షరాస్యులున్నారని, అందులో విద్యావకాశాలు లేని దళితులు ఎక్కువగా ఉన్నారని, పాఠశాలల్లో దళిత విద్యార్థులతో అనేక చేయించరాని పనులు చేయిస్తున్నారని, జనాభాలో 60శాతానికిపైగా నిరుపేదలైన దళితులున్నారని, జైళ్లఓ ఉన్న దళితులు సరైన న్యాయవాదులను నియమించుకోలేక జైళ్లలోనే మగ్గుతున్నారని, సరైన అవకాశాలు లేక అనేకమంది అత్యున్నతస్థాయికి చేరుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తపరుస్తూ నేటికీ దళితులు ఎన్నో సమస్యలు, అన్యాయాలకు గురవుతూ దీన, హీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి.ప్రియదర్శిని వాపోయారు. సామాజిక న్యాయం, ఆర్థికంగా ఎదగాలంటే విద్యవల్లనే సాధ్యమని, ప్రతీఒక్క దళితుడు తప్పనిసరిగా విద్యావంతుడు కావాలన్నారు. దేశంలో ప్రతీ 20నిముషాలకు ఒక దళిత మహిళ అత్యాచారం, మానభంగానికి గురవుతుందని, అంతేకాక కొవిడ్ సమయంలో ఎంతోమంది మరణిస్తే ఆ మృతదేహాలను దళితులచేతే తరలించారని, ఈ విషయం బయటకు పొక్కనీయరని, ఎవ్వరైనా నోరెత్తితే ఆ కుటుంబాన్నంతా చంపివేయడం లేకపోతే ఎన్నో విధాలా బాధించడం జరుగుతుందని, మిగతా మహిళలకంటే దళిత మహిళలు చాలా హీనస్థితిలో ఉన్నారని వాపోయారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. సిహెచ్.బాలకృష్ణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైకోర్టు జస్టిస్ ఎంజి.ప్రియదర్శిని గౌరవ అతిథులు మల్లేపల్లి లక్ష్మయ్య, డా. ఎం.చేతన, ప్రొఫెసర్ గంటా చక్రపాణి, డి.ప్రసాదరావు, నిమ్మ నారాయణ, జెబి.రాజు తదితరులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించి తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించి ప్రసంగిస్తూ పల్లె నాగేశ్వరరావు మితభాషి అని, కోర్టుకు వచ్చి తన పని తాను చేసుకొని వెళ్లిపోతుంటారని, ఎక్కువగా ఎవ్వరితోనూ అనవసరంగా మాట్లాడరని, అందువల్ల ఎవ్వరితోనూ ఏవిధమైన వివాదాలు కలిగి ఉండరని, అందరితో కలిసిమెలిసి ఉంటారని తెలిపారు. పల్లె నాగేశ్వరరావు అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికై చరిత్ర సృష్టించారని, భవిష్యత్‌తరాలకు బాటలువేశారని కొనియాడారు.
గంటా చక్రపాణి మాట్లాడుతూ హైకోర్టులో దళిత న్యాయవాదికి గొప్పగౌరవ దక్కడం దేశచరిత్రలోనే ప్రథమమని, జాతికి గర్వకారణమన్నారు. నేటికీ దళితులకు రక్షణ కల్పించలేని దీనస్థితిలో న్యాయవ్యవస్థ ఉండడవ భాదాకరమన్నారు. అనంతరం మల్లెపల్లి లక్ష్మయ్య, నారాయణ, ప్రసాదరావు, జెబి.రాజు తదితర అతిథులు ప్రసంగించారు.



## నలుగురు చిన్నారులపై కత్తితో దాడి
### ఫ్రాన్స్‌లో సిరియా శరణార్థి ఘాతుకం

**ప్యారిస్, జూన్ 8:** ఆగ్నేయఫ్రాన్స్‌లోని ఆల్ప్స్ ప్రాంతంలో జరిగిన కొత్తిపోట్ల సంఘటనలో నలుగురుచిన్నారులు, ఒక యువకుడికి తీవ్రస్థాయిలో గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరిపరిస్థితి విషమంగా ఉంది. దాడిచేసిన ఆగంతకుడు సిరియానుంచి వచ్చిన శరణార్థిగా వెల్లడి అయింది. ఆల్ప్స్ ప్రాంతంలోని అన్నెసీ నగరంలో ఉదయం 9.45 గంటలకు ఈసంఘటన చోటుచేసుకుంది. అంతర్గత వ్యవహారాలమంత్రి గెరాల్డ్ డారమ్మానిన్ మాట్లాడుతూ అన్నెసీలోని ఒక స్క్వేర్‌లో ఈసంఘటన జరిగిందని, ఆగంతకుడు కత్తితో హల్‌చల్‌చేసాడన్నారు. స్థానికప్రజాప్రతినిధి అంటోనీ ఆర్మండ్ మాట్లాడుతూ పిల్లల్ని ఒక ప్లేగ్రౌండ్‌లో దాడిచేసాడని, ఇదొక పిరికిపందల చర్య అని అన్నారు. ప్యారిస్‌లోని పార్లమెంటులో ప్రజాప్రతినిదులందరూ ఈచర్యకు నిరసన తెలుపుతూ ఒక క్షణం మౌనం పాటించారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ప్రధానమంత్రి ఎలీసాబెత్ బోర్న్ మాట్లాడుతూ ఇదికేవలం పిరికిపందల చర్య అని తాము సంఘటన ప్రాంతానికి వెళుతున్నట్లు తెలిపారు. గడచిన దశాబ్దకాలంలో ఫ్రాన్స్ ఇస్లామిక్ దాడులకు గురవుతూ వస్తోంది. 2015లో ఛార్లీ హెబ్డో మ్యాగజైన్‌దాడితోపాటు ప్యారిస్‌లోని నేషనల్ స్టేడియం, బాటాక్లాన్ కచేరి హాల్‌లో కూడా దాడులుజరిగాయి. 2016లో సిటీఆఫ్‌నైస్‌లో కూడా ఈ దాడులు చోటుచేసుకున్నాయి. ఇటీవలి కాలంలోనే ఒక ఉపాధ్యాయుడిని పట్టపగలు తలనరికివేసారు. చెచెన్ శరణార్థి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. రాడికల్ ఇస్లామ్ సిద్ధాంతాలకు ప్రేరేపితుడయి ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తేలింది. అన్నెసీ నగరంలో 1.35 లక్షలమందిప్రజలు నివసిస్తారు. స్విస్ రాజధాని జెనీవాకు 30 కిలోమీటర్ల దూరంలో ఫ్రాన్స్ సరిహద్దుల్లో ఉంటుంది.

## రాజ్యసభలో టిఆర్ఎస్ పేరు బిఆర్ఎస్‌గా మార్పు.. బులెటిన్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత రాష్ట్ర సమితిగా మారింది. ఈ మేరకు రాజ్యసభ సచివాలయం గురువారం బులిటెన్ విడుదల చేసింది. రాజ్యసభలో బిఆర్ఎస్ తరఫున ఏడుగురు సభ్యులు ఉన్నట్లు బులిటెన్‌లో పేర్కొంది. బిఆర్ఎస్ నేతగా కేశవరావు ఉన్నారని తెలిపింది. పార్టీ పేరు మార్చాలని రాజ్యసభ చైర్మన్‌కు ఫ్లోర్ లీడర్ కె.కేశవరావు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చైర్మన్ ఆమోదంతో సచివాలయం బులిటెన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన సభ్యుల వివరాలు,పార్టీలవారీగా సభ్యుల సంఖ్యను రాజ్యసభ సెక్రటేరియట్ ప్రకటించింది.



## సిఎం కెసిఆర్‌తో యువ హీరో శర్వానంద్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ గురువారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగే తన వివాహ రిసెప్షన్ వేడుకకు రావాల్సిందిగా సిఎం కెసిఆర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా శర్వానంద్‌కు సిఎం కెసిఆర్ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ మహిళా కమిషన్‌కు ఆధారాలు సమర్పించిన షెజల్
### 15 రోజుల్లో పూర్తిగా నివేదిక సమర్పించాలని ఆదేశం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆరిజన్ డైరీ వ్యవహారంలో తనను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వేధింపులకు గురి చేస్తున్నాడని,ఆవేదనతో ఇదివరకే సూసైడ్ నోట్ రాసి, ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విషయం విదితమే. ఆ సంస్థ నిర్వహకురాలు షెజల్ తన వద్ద ఉన్న ఆధారాలతో ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మను కలిశారు. ఎమ్మెల్యే తనను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేశారని షెజల్ ఆరోపిస్తు, ఈ మేరకు తాను ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించిన షెజల్ జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ గురువారం అపాయింట్‌మెంట్ ఇవ్వడంతో గురువారం వెళ్లి ఆమెకు తన వద్ద ఉన్న ఆధారాలు సమర్పించారు. కాగా సెజల్ విడుదల చేస్తున్న వీడియోలతో పాటు తాజాగా రెండు రోజుల కిందట మరో వీడియో విడుదల చేశారు.
ఈ వీడియోలో బిజినెస్ పేరుతో పిలిచి మందు పార్టీ ఏర్పాటు చేశారని ఆ వీడియోలో తెలిపింది. ఎమ్మెల్యే క్వార్టర్లలో 404 నంబర్లో సిట్టింగ్ ఏర్పాటు చేశారని స్పష్టం చేసింది. తన వద్ద ఉన్న కొన్ని ఆధారాలు పోలీసులు డిలిట్ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఐనప్పటికి తన వద్ద మరిన్ని ఆధారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జాతీయ మహిళా కమిషన్‌ను కలిసిన షెజల్ తన వద్ద ఉన్న వాటిని అందచేసింది. స్పందించిన మహిళా కమిషన్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యని అరెస్ట్ చేయాలని, 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని తెలంగాణ డిజిపిని ఆదేశించడం జరిగింది. పర్యవసనం ఏమవుతుందో వేచి చూడాల్సిందే.

# రెండోరోజు తేలిపోయిన టీమిండియా

### ఇక పోరాటం అంతా డ్రా కోసమే?



**లండన్, జూన్ 8 :** ఓవల్ గ్రౌండ్‌లో జరుగుతున్న ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌మ్యాచ్ రెండోరోజు భారత్ పూర్తిగా తడబడిపోయింది. పైగా పీకల్లోతు కష్టాల్లో ఉంది. ఆస్ట్రేలియాను కట్టడిచేసామనే ఆనందం ఫ్యాన్స్‌కు ఎంతో సేపు నిలవలేదు. రెండోరోజు ఆటముగిసేసమయానికి భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 38 ఓవర్లలో ఐదు వికెట్లకు 151 పరుగులుచేసింది. టీమిండియా పోరాటం అంతా ఇక డ్రాకోసమే అని తేలిపోయింది. భారత్ విజయావకాశాలు దాదాపుగా మూసుకుపోయినట్లే కనిపించాయి. టాపార్డర్ పూర్తిగా విఫలం కావడంతో వికెట్లు వరుసగా నష్టపోయింది. రవీంద్రజడేజా 51 బంతుల్లో ఏడుఫోర్లు ఒకసిక్స్‌తో 48 పరుగులుచేసి టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అజింకా రహానె 2=71 బంతుల్లో నాలుగుఫోర్లతో 29 పరుగులుచేసి కొనసాగాడు. శ్రీలంకర్‌భరత్ 14 బంతుల్లో ఐదు పరుగులుచేసిప్రస్తుతం క్రీజులోనిలిచారు. ఆసీస్‌తరపున ఐదుగురు బౌలర్లు తలా ఒక వికెట్‌సాధించారు. ప్రస్తుతం భారత్‌మరో 318 పరుగులు వెనుకంజలో ఉంది. రెండో సెషన్‌లో బ్యాటింగ్‌కువచ్చిన భారత్ వరుస వికెటున లనష్టపోయింది. ఓపెనర్లు రోమిత్‌శర్మ 15, శుభ్‌మన్‌గిల్ 13 పరుగులతోనే ఇన్నింగ్స్‌ను పాజిటివ్‌గానేఆరంభించారు. అయితే ఇద్దరూ ఒకేస్కోరువద్ద ఔట్ అయ్యారు. కౌంటీల్లో రాణించిన చతేశ్వర్‌పుజారా 14, ఐపిఎల్లఓ దంచికొట్టిన విరాట్‌కోహ్లీ 14 పరుగులుచేసి విఫలం అయ్యారు. దాంతో భారత్ 71 పరుగులకే నాలుగు వికెట్లుకోల్పోయింది. ఈ దశలో క్రీజులో ఉన్న రహానె జడేజా భారత ఇన్నింగ్స్‌ను నిలబెట్టేప్రయత్నంచేసాడు. ముఖ్యంగా జడేజా వేగంగా బ్యాటింగ్‌చేసాడు. ఐదో వికెట్‌కు 71 పరుగులుజోడించారు. అనంతరం లయన్‌బౌలింగ్‌లోజడేజా ఔట్ అయ్యాడు. శ్రీకర్‌భరత్‌తోకలిసి మరో వికెట్ పడకుండా రెండోరోజు ఆటను రహానె ముగించాడు.

## 20 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారంగా రాగి జావ
### విద్య దినోత్సవం అమలుపై మంత్రి సబిత సమీక్ష

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 20 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావను అందించనున్నారు. అలాగే ఇప్పటికే మన ఊరు- మన బడి పథకంలో మొదటి విడతలో పూర్తయిన 1000 ప్రభుత్వ పాఠశాలలను అదే రోజు నిర్వహిస్తున్న విద్యా దినోత్సవం సందర్భంగా ప్రారంభించాలని నిర్ణయించినట్టు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20న విద్యా శాఖ తరపున నిర్వహించనున్న విద్యా దినోత్సవం అమలుపై విద్యా శాఖ అధికారులతో మంత్రి గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన పాల్గొన్నారు. 20 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రార్థనా సమయానికి ముందు విద్యార్థులకు పావులీటర్ రాగి జావను అందించనున్నట్టు మంత్రి తెలిపారు.

## గుండెపోటుతో ఎస్సై ప్రభాకర్‌రెడ్డి మృతి



ఎస్సై ప్రభాకర్‌రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్ (దుండిగల్), జూన్ 8, ప్రభాతవార్త :** దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ప్రభాకర్‌రెడ్డి(33) గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆరోగ్య సమస్యలతో ఇరవై రోజులుగా సెలవులో ఉన్న ప్రభాకర్‌రెడ్డి ఇంటి వద్దనే ఉంటున్నారు. గురువారం రాత్రి 8గంల సమయంలో చాతిలో నొప్పి రావడంతో పాటు శ్వాసతీసుకోవడం ఇబ్బందిగా ఉన్నట్లు తెలపడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని సూరారంలోని ప్రైవేటు వైద్య శాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆయన మృతిచెందినట్లు నిర్ధారించారు. ప్రభాకర్‌రెడ్డికి భార్య ఒక పాప ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ సెక్టార్లలో ఎలాంటి కలంకం లేకుండా ఆయన పనిచేశారు. మృదుస్వభావిగా, పక్షపాతం లేకుండా పనిచేస్తారనే పేరును సొంతం చేసుకున్న ఎస్సై ప్రభాకర్‌రెడ్డి హఠాన్మరణం అందరిని కలిచివేసింది. విషయం తెలుసుకున్న సిఐ రామక్రిష్ణ, ఎస్సైలు వైద్యశాలకు చేరుకొని నివాళులు అర్పించి ఆయన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

# దేశవ్యాప్తంగా కులగణన కేంద్రమే చేపట్టాలి

### జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాంకు రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం వినతి



హన్సరాజ్ గంగారాంతో ప్రత్యేక భేటీలో వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 8, ప్రభాతవార్త :** దేశంలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలులోనున్న బిసి రిజర్వేషన్ల శాతం, జాబితాల పునర్విభజన, మార్పులు చేర్పులను శాస్త్రీయంగా నిర్ణయిం చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వమే కులగణన చేపట్టాలని కోరుతూ జాతీయ బిసి కమిషన్ సిఫారసు చేయాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కోరుతూ గురువారం జాతీయ బిసి కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం అహీర్‌తో ప్రత్యేకంగా సమావేశమై విజ్ఞప్తి చేశారు. తొలిసారి కలిసిన నేపథ్యంలో ఒకరినొకరు అభినందించుకొని పుష్పగుచ్ఛాలు అందజేసుకున్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో డా. వకుళాభరణం హన్సరాజ్‌తో పలుఅంశాలను చర్చిస్తూ దేశవ్యాప్తంగా బిసిలకు రిజర్వేషన్లు అమలులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల అమలుకు, రిజర్వేషన్ల శాతం స్థిరీకరణకు ఉన్న అవరోధాల నివారణకు కులగణన ఎంతగానో తోడ్పడుతుందని, దీన్ని కేంద్రమే చేయాలని సిఫార్సు చేయాల్సిందిగా కోరారు. దేశంలో సంక్షేమ పథకాల అమలులో రోల్‌మోడల్‌గా ఉన్న తెలంగాణ ఇక్కడ పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని, కేంద్రం కూడా వీటి అమలుకు సిఫారసు చేయాలన్నారు. దేశంలో 56శాతం జనాభా ఉన్న ఓబిసిలకు కేంద్ర వార్షిక బడ్జెట్‌లో కేటాయించిన 2వేల కోట్లు ఏమాత్రం సరిపోవని 2లక్షల కోట్లకు పెంచాలన్నారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ అనివార్యమన్నారు. కేంద్ర విద్య ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్ల పూర్తిస్థాయి అమలుకు బ్యాక్‌లాగ్ విధానాన్ని ఓబిసిలకు కూడా వర్తింపజేయాలని, నాన్ క్రిమిలేయర్ పరిధిని 8 లక్షలుగా నిర్ణయించి 6ఏళ్లు గడిచిపోయినా సమీక్షించలేదని, వెంటనే ఆదాయ పరిమితి విధింపును 15లక్షలకు పెంచాలని డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కోరారు.

## తెలంగాణ మోడల్ పాలనే అజెండాగా మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ విస్తరణ
### 288 నియోజకవర్గాలకు
### 9 కమిటీల ఏర్పాటు: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** తెలంగాణ మోడల్ పాలనే అజెండాగా మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ విస్తరణ కార్యక్రమాన్ని 288 నియోజకవర్గాల్లో చేపట్టాలని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచించారు. ప్రతి గ్రామంలోనూ అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో 9 కమిటీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మహారాష్ట్ర నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం కూడా పలువురు మహారాష్ట్ర నుంచి సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ సిఎం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలంగాణలో రైతులు సహా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలన మోడల్ గురించి కరపత్రాలు,బుక్‌లెట్స్,సోషల్ మీడియా,పోస్టర్స్,హోర్డింగ్స్,ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.మహారాష్ట్ర ప్రజలకు కూడా తెలంగాణ పథకాలు అందించాలనే స్ఫూర్తితో బిఆర్ఎస్ పనిచేస్తున్నదని, అక్కడి రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్‌ను ఆదరిస్తున్న తీరు సంతోషకరమని సిఎం అన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ సుభాష్ రాథోడ్, సేవా సంఘటన్ నుంచి ఉమేశ్ చవాన్, బిజెపి నేత దీపక్ పవార్,భారత్ పవార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బిఆర్ఎస్ నేత శంకరన్న దొండ్గే,మాణిక్ కదం,టిఎస్ఐడిసి చైర్మన్ వేణుగోపాలచారి,హిమాన్షు తివారి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అని చావబాదారు
### చికిత్స పొందుతూ యువకుడి మృతి
### గోప్యంగా ఉంచిన పోలీసులు

**హైదరాబాద్ (దుండిగల్), జూన్ 8, ప్రభాతవార్త :** దొంగతనాలకు యత్నిస్తున్నాడనే అనుమానంతో ఓ యువకుడి పట్టుకొని చావబాదారు.



తీవ్రంగా గాయపడిన యువకుడు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డాక్టర్‌బస్తీలో నివాసం ఉంటున్న రహీమ్ చిన్న కుమారుడు అర్బాజ్(23) చికెన్ షాపులో పనిచేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఇటీవల బస్తీల దొంగతనాలు జరిగిన నేపథ్యంలో ఈనెల 6న కాలనీలోని పక్క వీధిలో అర్ధరాత్రి 12గంల సమయంలో అర్బాజ్ తిరగడాన్ని గమనించిన కొందరూ అతన్ని పట్టుకొని నిలదీశారు. దొంగతనాలకు పాల్పడుతుందని నువ్వే అంటూ వాగ్వివాదానికి దిగి అతన్ని చావబాదారు. అతని ఇంటికి తీసుకెళ్ళి ఇంట్లో ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దాదాపు మూడు గంటల పాటు యువకుడిని చితకొట్టి తెల్లవారుజామున 3:30గంలకు 100డయల్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు అతన్ని స్టేషన్‌కు తరలించారు. అప్పటికే తీవ్రంగా గాయపడడంతో చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ అర్బాజ్ గురువారం ఉదయం 10గంల ప్రాంతంలో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించిండంతో మృతుని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే కేసు విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచడం గమనార్హం.

**నాసోదరున్ని కావాలనే కొట్టి చంపారు :**

**మృతుని సోదరి రుక్సర్‌బేగం**

తన సోదరుడు అర్బాజ్‌పై కోపం పెంచుకున్న కొందరూ కావాలనే కొట్టారని మృతుని సోదరి రుక్సర్‌బేగం ఆరోపించారు. బస్తీలో దొంగతనాలను అడ్డం పెట్టుకొని మాఇంట్లో ఎవరులేని సమయంలో ఒంటరిగా కనిపించిన అర్బాజ్‌పై కాలనీకి చెందిన క్రిష్ణ, సమీర్, ఉమర్ మరికొందరూ దాడికి పాల్పడ్డారు. ఇంటికి తీసుకువచ్చి ఫర్నించర్ ధ్వంసం చేశారు. ఇంట్లోని నగదు, బంగారు ఆభరణాలు, పత్రాలు కనిపించడం లేదు. నా సోదరుడు దొంగతనాలకు పాల్పడితే పట్టుకొని పోలీసులకు అప్పగించాలి. అయితే వారి మనసులో దురుద్దేశ్యం ఉంది కనుకే ఇష్టానూసారంగా కొట్టడంతో దెబ్బలు తాళలేక మృతిచెందాడు. మేము పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాము. ఈవిషయంలో పోలీసులు సమగ్ర విచారణ చేసి తన సోదరుడిపై దాడికి పాల్పడి విచక్షణ రహితంగా కొట్టి చావు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాల్సిందిగా వేడుకున్నారు. కాగా ఓపెద్దమనిషి తనని కలిసి డబ్బులు ఇస్తాము కేసులు పెట్టకండి అంటూ రాయబారం చేశారని, సోదరుడి మరణంతో మేము తీవ్ర విషాదంలో ఉంటే నేరానికి పాల్పడిన వారిని కాపాడేందుకు నాయకులు చూస్తూన్నారని కన్నీంటిపర్యంతమయ్యారు.

# దేశ సంక్షేమ రంగంలో తెలంగాణ స్వర్ణయుగం

### స్వరాష్ట్ర పాలనలో ఇప్పటి వరకు రూ.5 లక్షల కోట్లు కేటాయింపు
### ఆసరా పింఛన్లు, పలు రకాల సంక్షేమ పథకాలు అమలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 8:** స్వరాష్ట్రంలో సబ్బండ వర్ణాలకు,ఆసరా అవసరమైన సకల జనులకు కనీస జీవన భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంకల్పించారు. సిఎం కెసిఆర్ దార్శనికతతో దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.50వేల కోట్లకు పైగా నిధులతో పలు రకాల ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. పదేళ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పాలనా కాలంలో దాదాపు 5లక్షల కోట్ల రూపాయలను ఆసరా పించన్లు సహా పలు రకాల సంక్షేమ పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం దేశ సంక్షేమ రంగ చరిత్రలోనే తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఆసరా ఫించన్లు,ఇతర సంక్షేమ పథకాలు పేదల్లో ఆర్థిక భరోసాను ఆత్మగౌరవాన్ని నింపాయి. ఆసరా పెన్షన్ కాకుండా రైతులకందించిన పంటపెట్టుబడి వంటి వ్యక్తిగత ఆర్థిక సాయం సామాజిక పెట్టుబడిగా మారింది. ముఖ్యమంత్రి కెసిఆర్ మాటల్లో రూపాయి ప్రజల్లో తిరగడం ద్వారా స్పిన్ ఆఫ్ ఎకానమీకి దారి తీసింది. ప్రజల కొనుగోలుశక్తి పెరిగి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దన్నుగా నిలిచిన పొలిటికల్ ఎకానమీ నేడు సామాజిక ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న గత పాలనలోని పారడైమ్‌ను షిఫ్ట్ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో స్వర్ణయుగాన్ని స్థాపించింది. అర్హులైన ప్రతి వొక్కరికి ఆసరా అందిస్తున్న మానవీయ ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం దేశ ప్రజలను మన్ననలు అందుకుంటున్నది. తరతరాలుగా వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాలకు ఆర్థిక గౌరవంతో పాటు,సామాజిక గౌరవాన్ని పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నది. దళితులను స్వయం సమృద్ధులుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వమే రూ.10లక్షల గ్రాంటును ఉచితంగా అందజేస్తున్నది. ఎస్సీలకు ఉద్దేశించిన నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా రక్షణ కల్పించింది. ఈ పథకం కింద 2014-15 నుంచి 2022-23 వరకు రూ.92,640.41 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పథకాలతో నేడు గిరిజనులు ఆత్మగౌరవంతో,భవిష్యత్ మీద భరోసాతో ఉన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ కింద గత పదేళ్లలో రూ.43,936.32ను కోట్లను ఖర్చు చేసింది. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలలో ప్రతీ కులానికి ప్రత్యక్ష ప్రయోజనాలను చేకూర్చేలా ప్రవేశపెట్టిన పథకాలు బీసీ కులాల్లో గుణాత్మక మార్పునకు దోహదం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమం ద్వారా జూలై 2022 నాటికి 3.94 లక్షల యూనిట్లు (82.64 లక్షల గొర్రెలు) పంపిణీ చేసింది. వీటి ద్వారా మరో 1 కోటీ 32 లక్షల గొర్రె పిల్లలు జన్మించాయి. మే 2023 నాటికి ప్రభుత్వం ఈ పథకానికి రూ.5001.53 కోట్లు ఖర్చు చేసింది. గీత కార్మికులకు,నేత కార్మికులకు పింఛన్లు అందజేస్తున్నది. సమాజంలో అణగారిన వర్గాలతో పాటు అగ్రవర్ణాల పేదలకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆసరా ఫించన్లతో సకల జనులకు భరోసాను ఇచ్చింది. దేవాలయాలను నమ్ముకొని జీవనం సాగిస్తున్న నిరుపేద బ్రాహ్మణులకు ధూపదీప నైవేద్యం పథకం ద్వారా ఆదుకుంటున్నది. వేద శాస్త్ర పండితులకు ప్రతి నెలా ఇస్తున్న గౌరవ భృతిని రూ.2500 నుంచి రూ.5వేలకు ప్రభుత్వం పెంచింది. ఈ భృతిని పందే అర్హత వయస్సును ప్రభుత్వం 75 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు తగ్గించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 3645 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా మరో 2796 దేవాలయాలకు కూడా ధూపదీప నైవేద్య పతకాన్ని విస్తరింప చేసింది.



## 'భోళా శంకర్' సంగీత్ వేడుక

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈమూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో మెగాస్టార్‌కు జోడీగా తమన్నా నటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవి చెల్లెలు పాత్రలో కన్పించనుంది.. కీర్తికి జోడీగా హీరో సుమంత్ కన్పించబోతున్నారు. 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ అందుకున్న తర్వాత మెగాస్టార్ చేస్తున్న చిత్రమిది.. భారీ అంచనాలు ఈచిత్రంపై ఏర్పాడ్డాయి. గత నెలలో స్విడ్జర్లాండ్‌లో తమన్నా, చిరంజీవిపై డ్యూయెట్ సాంగ్ షూట్‌ను కంప్లీట్ చేశారు. ఈసందర్భంగా మెగాస్టార్



చిరంజీవి చిరు లీక్స్ పేరుతో అక్కడి ఫొటోలను పంచుకున్నారు.. ప్రస్తుతం కీర్తిసురేష్, సంగీత్ ఈవెంట్ సాంగ్‌ను షూట్ చేస్తున్నారు. సినిమాలో నటిస్తున్న నటీనటులందరూ కూడ ఈ సాంగ్‌లో కన్పించబోతున్నారు.. తాజాగా ఈసాంగ్‌ను లీక్ చేస్తున్నట్టు మెగాస్టార్ ట్విట్టర్‌లో ఒక ఆడియో రిలీజ్ చేశారు. చెప్పినట్టుగానే 5 గంటలకు ఇన్‌స్టాగ్రామ్‌లో సంగీత్ సాంగ్ షూట్‌కు సంబంధించిన దృశ్యాలు అన్ని కూడ వీడియో రూపంలో పంచుకున్నారు. షూటింగ్ సెట్‌లో మెగాస్టార్ చిరంజీవి అందరితో ఫుల్‌గా కలిసిపోయి కుర్రాడిలో మారిపోయి ఎంజాయ్‌చేస్తూ కన్పించారు. దర్శకుడు మెహర్ రమేష్, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్‌తో కూడ చిరంజీవి మాట్లాడుతూ కన్పించారు. వీడియో ఫైనల్‌గా తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్‌తో కలిసి డ్యాన్స్ స్టెప్పులు వేసిఅలరించారు. ఈ వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది.

## తెలంగాణ సిఎంకు శర్వానంద్ ఆహ్వానం




టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ఇటీవల రక్షితను వివాహం చేసుకున్నారు. జైపూర్‌లోని లీలా ప్యాలెస్ లోని విక్రమ్ ఆదిత్య బాల్‌రూమ్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్‌చరణ్, సిద్ధార్థ్, ఆదితి రావు హైదరీ, యువి క్రియేషన్స్ వంశీ , విక్రమ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కాగా ఈనెల 9 (శుక్రవారం) హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో సాయంత్రం 7.30 గంటలకు వివాహ రిసెప్షన్ జరగనుంది.. పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరుకానున్నారు. కాగా ఈ రిసెప్షన్‌కు తెలంగాణ సిఎం కేసిఆర్‌ను శర్వానంద్ స్వయంగా ఆహ్వా నించారు.. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌అవుతున్నాయి..

## నాగశౌర్య 'రంగబలి' టీజర్

యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య తాజా చిత్రం రంగబలి.. ఈచిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. ఎస ఎల్‌వి సినిమాస్‌పై సుధా కర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధ మవుతోంది.. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోం ది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది.. తాజాగా మేకర్స్ అన్ని ప్రధాన పాత్ర లు, బ్యాక్‌డ్రాప్‌ను పరిచయం చేస్తూ సినిమా టీజర్‌ను విడుదల చేసింది.. దూకుడు స్వభావం, లోకల్ ఫీలింగ్స్ ఉన్న హీరో చాలా ఆనందంగా జీవితాన్ని గడుపుతూ ఉంటాడు.. తనని అందరూ విమర్శి స్తుంటే హీరోయిన్‌మాత్రం తను చాలా సాఫ్ట్ అని భావిస్తుంది.. హీరో తండ్రికి మెడికల్ షాప్ ఉంది.. కానీ హీరోకి మెడిసిన్‌కి సంబంధించిన బేసిక్స్ తెలియవు.. హీరోయిన్ వృత్తి రీత్యా డాక్టర్.. నాగశౌర్యఈ పాత్రను చాలా యీజ్‌తో డైనమిక్‌గా పోషించారు. గోదా వరి యాసలో డైలాగులు చెప్పి అలరించారు.. యుక్తి తరేజా కూల్‌గా కన్పించింది. సత్య, సప్తగిరి, ఇతర హాస్య నటులు తగిన వినోదాన్ని పంచారు. వినోదం, రొమాన్స్‌తోపాటు యాక్షన్ కూడ ఉంటుంది. పవన్ భాసంశెట్టి అన్ని కమ ర్షియల్ హంగులతో కూడిన చిత్రంతో ముందుకు వచ్చారు. ఈచిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.. టీజర్ సినిమాపై మంచి అంచనాలను పెంచేసింది.



## జపాన్‌లో రిలీజ్‌కు 'కేజీఎఫ్' ఫ్రాంచైజీ రెడీ



ఇండియన్ బాక్సాఫీసు వద్ద కేజీఎఫ్ ఫ్రాంచేజీ సంచలనం గురించి తెలిసిందే. ఈచిత్రం రెండు భాగాలు బాక్సాఫీసు వద్ద దుమ్మురేపాయి.. రిలీజైన ఈచిత్రం రూ.250 కోట్లు కొల్లగొట్టింది.. కేజీఎఫ్2 అయితే ఏకంగా భారీ అంచనాలతో రిలీజై రూ.1200 కోట్లు వసూళ్లను సాధించి కన్నడ పరిశ్రమను పాన్‌ఇండియాలో ఫేమస్ చేసింది. తాజాగా ఈచిత్రం ఫ్రాంచైజీ జపాన్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.. రెండు భాగాలు భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తు న్నారు. ఇప్పటికే అనువాద కార్య క్రమాలు వేగంగా సాగుతున్నాయని తెలిసింది.. సాంతికే తికంగా హైలెట్ చేయాల్సి సినిమా కాబట్టి జపాన్ ప్రేక్షకులను దృష్టిలోపెట్టుకుని అన్ని రకాలు బెస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా పనులుచేస్తున్నారని తెలిసింది.. రెండు భాగాలు ఒకదానికొకటి ఇంటర్ లింక్. మొదటిభాగం చూసిన తర్వాతే రెండో భాగం చూడాలి. ఒకే రకమైన పాత్రలు చుట్టూ తిరిగే కథ కాబట్టి రిలీజ్ ఆర్డర్ ప్రకారమే జరుగుతుందని తెలిసింది.. ఈనేపథ్యంలో జపాన్‌లో కేజీఎఫ్ వసూళ్లు ఎలా ఉంటాయనేది ఇపుడు ఆసక్తికరంగా మారింది.



## బాలకృష్ణ మూవీకి 'భగవంత్ కేసరి' టైటిల్

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, షైన్‌స్క్రీన్స్ బ్యానర్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ సాహు గారపాటి, హరీష్ పెద్ది, డెడ్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న చిత్రం ఎన్‌బికె108కు 'భగవంత్ కేసరి' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. ఇది ఈచిత్రంలో బాలకృష్ణ పాత్ర పేరు.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది.. టైటిల్ లోగో భారతదేశ చిహ్నం (అశోక సింహ రాజధాని)తో అద్భుతంగా డిజైన్ చేశారు. బాలకృష్ణ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో డిఫరెంట్ డ్రెస్సింగ్ స్టైల్‌లో కన్పించారు. బ్రౌన్ కలర్ కుర్తా, ఫార్మల్ ప్యాంట్ ధరిం చారు. అయన చేతులకు ఒక బ్రాస్‌లెట్, ఒక వాచ్, మెడలో స్టోన్ కన్పించాయి.. మోకాళ్లపై కూర్చున్న బాలకృష్ణ ఆవేశంతో ఒక ఆయుధాన్ని నేలపై కొట్టారు.. బ్యాగ్రౌండ , బాలకృష్ణ ఎక్స్ ప్రెషన్స్ చూస్తే ఈ పిక్చర్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లోనిదని తెలుస్తోంది.. అనిల్ రావిపూడి ఈసిని మాలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని గెటప్, క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు.. టైటిల్ లాగే పోస్టర్ కూడ మన దృష్టిని ఆకర్షిస్తోంది.. నిర్మాతలు దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు.. టైటిల్ పోస్టర్‌ను ప్రత్యేక పద్ధతిలోలాంచ్ చేశారు.. టైటిల్ పోస్టర్ల 108 లొకేషన్లలో 108 హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. అంతే కాదు బాలకృష్ణ పుట్టినరోజు జూన్ 10 కోసం మరిన్ని సర్‌ప్రైజ్‌లు అందించబోతున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల కీలకపాత్రలో కన్పిం చనుంది.. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్ కు పరిచయం అవుతు న్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతోంది. భగవంత్ కేసరి విజయదశమి (దసరా) కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

## వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్ డేట్




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఇపుడు పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కొన్నిరోజుల నుంచి వరుణ్ , తన కోస్టార్ హీరోయిన్ లావణ్య త్రిపాఠిలకు సంబంధించి కొన్ని రూమర్స్ విన్పిస్తూ వచ్చాయి. త్వరలో వీరు పెళ్లిచేసుకోను న్నారని ప్రస్తుతానికి ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే టాక్ వచ్చిం ది.. అయితే ఇపుడు అఫీషి యల్‌గా క్లారిటీ బయటకు వచ్చింది. ఈ ఇద్దరూ అతి త్వరలోనే వివాహ బంధంతో ఒకటి కానున్నారు. ఈనెల 9న వీరు పెద్దల సమక్షంలో ఎంగేజ్ మెంట్‌కు రెడీ అవుతున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది. దీంతో ఈ శుభవార్త రాగానే ఫ్యాన్స్‌తోపాటు సినీవర్గాలకు ఈ యంగ్ జోడీకి ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారు.



## సూపర్‌హాట్ అంటూ కామెంట్లు

'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన జాన్వీకపూర్ తక్కువ కాలంలో స్టార్‌భామగా మారింది.. తన అందం, ప్రతిభతో దూసుకుపోతోంది.. బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు దక్కించుకున్న ఈ భామ ఇపుడు టాలీవుడ్‌లోకి కూడ అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే ఈ భామ సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా ఉంటుందన్న సంగతి తెలిసిందే.. ఎప్పటికపుడు తన ఫొటోలను అప్‌లోడ్ చేస్తూ , అభిమానులను మురిపిస్తోంది.. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ కలర్ డ్రెస్‌లో హాట్‌ఫొటోలను పోస్ట్‌చేసి యువత గుండెల్లో కుంపటిరాజేసింది.. ఈ ఫొట్లోఈ భామ హాట్‌నెస్ చూస్తుంటే సమ్మర్ హీట్ ఈ పాటిది అన్పిస్తోందనే కామెంట్లు వస్తున్నాయి.. బ్లాక్ డ్రెస్‌లో ఎలాంటి మేకప్ లేకుండా సింపుల్‌గా కన్పించింది.. అయితే అమ్మడు చూపులు మాత్రం ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.. ఈ ఫొటోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సూపర్ హాట్ అంటూ కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. ప్రస్తుతం జాన్వీ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తోంది.. ఇప్పటికే షూటింగ్ కూడ ప్రారంభమైంది.. ఈచిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు.

## ఫ్యామిలీ అంతా కలిసిఎంజాయ్ చేసేలా 'అన్‌స్టాపబుల్'

హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వం లో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్... బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న (శుక్రవారం) ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈసందర్భంగా తాజాగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ నిర్మాత రజిత్‌రావుగారు సినిమా అంటే అంకిత భావం ఉన్న నిర్మాత అన్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ తప్పకుండా



ప్రముఖ సంస్థల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. భీమ్స్ మంచి సంగీతం అందించారని అన్నారు.. ఈచిత్రానికి పనిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు.. పోస్టర్‌ను చూస్తుంటే ఈవివిగారి సినిమా లాంటి అనుభూతి కలుగుతుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. తొలి షో ఎక్కడ పడినా ఒక సీట్‌ను ఈవివిగారి కోసం ఉంచుతామని అన్నారు.. ఇది ఆయనకు మేము ఇచ్చే ఓ చిరుకానుక అన్నారు. నేను నవ్వించిన సినిమా విజయాన్ని సాధించిందని, ఈసినిమా కూడ తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని అన్నారు. నిర్మాత రజిత్‌రావు మాట్లాడుతూ, మా అబ్బాయి పేరుతో ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌ను స్థాపించటం జరిగిందన్నారు.
ఈసినిమాలో పనిచేసిన సన్నీ, సప్తగిరి, దర్శకుడు రత్నబాబుఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా ఫ్యామిలీ అంతా కలిసి చూసే క్లీన్ ఎంటర్‌టైనర్ అన్నారు. క్వాలిటీ కామెడీ ఉంటుం దన్నారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, హీరోలు విజే సన్నీ, సప్తగిరి తదితరులు మాట్లాడారు.

## 'నరసింహనాయుడు' రీరిలీజ్

నందమూరి బాలకృష్ణ హీరో గా బి.గోపాల్ దర్శకత్వం లో రూపొందిన సూపర్ హిట్ చిత్రం నరసింహనాయుడు మరో సారి ప్రేక్షకులను అలరించనుంది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 10న 4కె వెర్షన్‌లో ప్రపంచ వ్యాప్తంగా రీరిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో ప్రసన్నకుమార్ మాట్లాడారు.. నరసింహనాయుడు హిస్టరీ సృష్టించిన



చిత్రమన్నారు. ఇపుడీ చిత్రాన్ని డిజిటలైజ్ ఏసి ప్రపంచ వ్యాప్తంగా 750నుంచి 1000 థియేటర్లలో ఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. మేడికొండ మురళీకృష్ణ మాట్లాడుతూ, బాలకృష్ణ, బి.గోపాల్ ఎంత పెద్దహిట్ కాంబినేషనో అందరికీ తెలిసిందే అన్నారు.. ఆ రోజుల్లో ఎంత ఘన విజయం సాధించిందోవిదితమే అన్నారు. ఇపుడు రీరిలీజ్ చేస్తున్నామని మళ్లీ ఈచిత్రం ఓసెన్సేషన్ అవుతుందన్నారు.

## మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్



'చక్రవ్యూహం' ది ట్రాప్' మూవీ మర్డర్, మిస్టరీ, క్రైమ్, థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఈసినిమా పోస్టర్ మొదట్లోనే ఓ వర్గం ఆడియెన్స్‌ను ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది.. దివంగత సూపర్‌స్టార్ కృష్ణ చేతులమీదుగా ఆ పోస్టర్‌ను అప్పట్లో విడుదల చేశారు. ట్రైలర్‌ను మెగాహీరో సాయిధరమ్‌తేజ్ విడుదల చేశారు. సినిమా ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమాలో మంచి టాలెంటెడ్ నటీనటులు ముఖ్యమైన పాత్రలో నటించారు. చక్రవ్యూ హం సినిమాలో టాలీవుడ్ ప్రముఖ నటుడు అజయ్ ప్రముఖపాత్రలో నటించారు.. ఎన్నో విభిన్నమైన సినిమాల్లో విలన్‌గా హీరోగా అలాగే సపోర్టింగ్ రోల్స్ చేసిన అజయ్ ఈ సినిమాలో కూడ విభిన్నమైన పాత్రలో నటించారు. చాలా కాలం తర్వాత అజయ్ డిఫరెంట్ లుక్‌తో కన్పించారు. సహస్ర క్రియేషన్‌స బ్యానర్‌పై చక్రవ్యూహం సినిమాను నిర్మించారు. బేబీ అన్విస్ సమర్ప ణలో చెట్యూరి మధుసూధన్ దర్శకత్వం వహించారు. ఈసినిమాకు సావిత్రి హ్యాండిల్ చేసిన ఈసినిమా నిర్మాణ విలువలు హైస్టాండర్డ్స్‌గా నిలిచాయి. సినిమా కంటెంట్‌కు తగ్గట్టుగా ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నట్టు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. సినిమా మొత్తం క్వాలిటీగా ఉన్నట్టు ప్రశంసలు కూడ దక్కాయి.. 'చక్రవ్యూహం-ది ట్రాప్' ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందనలను రాబట్టుకుంటోంది.

## 'కాలింగ్ సహస్త్ర'లో కొత్త సుధీర్‌ను చూస్తారు

యాక్టర్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కాలింగ్ సహస్త్ర'.. షాడోమీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వం వహిస్తున్నారు.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కటూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సుధీర్ సరసన డాలిశ్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం నుంచి తాజాగా కలయా నిజ మా.. అనే లిరికల్ సాంగ్‌ను మీడియా వారి చేతులమీదుగా విడుదల చేశారు.. అనంతరం సుడిగాలి సుధీర్ మాటా్లడారు. మీడియాఫ్యామిలీకి థాంక్స్ అన్నారు. మోహిత్, లక్ష్మీప్రియాంకగారికి ధన్యవాదాలుఅని తెలిపారు. చిత్రమ్మగారి ఆశీస్సులు మాకెపుడూ ఉంటాయ న్నారు.. సన్నీ బ్యూటిఫుల్ విజువల్స్ అందించారని అన్నారు.. మూడేళ్ల కష్టం ఈచిత్రమన్నారు.. చాలా స్ట్రగుల్స్ దాటి ఈ స్టేజ్‌కి చేరుకున్నామని తెలిపారు. దర్శకుడు కథ చెప్పే



సమయలో బ్లూటూత్ స్పీకర్‌తో మ్యూజిక్ ప్లే చేస్తూ కథను చెబుతూ వచ్చారన్నారు. అంత రేంజ్‌లో మూడ్ క్రియేట్ చేసిన సినిమా అన్నారు. ఇప్పటి వరకు తానుచేసిన సినిమాలకు భిన్నంగా డిఫరెంట్ జానర్‌లో చేసిన సినిమా అన్నారు. అందరూ చాలా కష్టపడ్డార న్నారు..కార్యక్రమంలో కెఎస్ చిత్ర, లిరిసిస్ట్ లక్ష్మీ ప్రియాంక, సంగీత దర్శకుడు మోహిత్, సినిమాటోగ్రాఫర్ సన్నీ.డి, యూ ట్యూబర్ రవితేజ, నిర్మాత వెంకటేశ్వరుల, నటుడు శివబాలాజీ, చిత్ర దర్శకుడు అరుణ్ విక్కిరాలా, హీరోయిన్ డాలిశ్య తదితరులు మాట్లాడారు.

# మటన్ త్వరగా ఉడకాలంటే..

సండే వచ్చిందంటే చాలు.. చికెన్, మటన్,చేపలు, రొయ్యలు.. ఇలా ఏదో ఒక నాన్‌వెజ్ వంటకం ఉండాల్సిందే ! బయటి నుంచి ఆర్డర్ చేస్తే అది వేరే విషయం.కానీ వండాలంటే మాత్రం కష్టపడాల్సిందే.. అందులోనూ మటన్ అయితే చెప్పే పనే లేదు. ఒక్కోసారి త్వరగా అయిపోతే మరోసారి ఎన్ని విజిల్స్ వచ్చినా మటన్ ఉడకనే ఉడకదు.ఆ సమయంలో మనం చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే ఇబ్బందిని అధిగమించడమే కాదు. గ్యాస్ కూడా పొదుపు చేయొచ్చు. అవేంటో తెలుసుకుందాం.



**రాళ్ల ఉప్పు ....** మాంసాన్ని కడిగి నీళ్లన్నీ పోయేలా బాగా గట్టిగా పిండాలి. ఆ తర్వాత ఆ మాంసంలో కొద్దిగా రాళ్ల ఉప్పు (మామూలు ఉప్పు వేయకూడదు) వేసి బాగా కలిపి ఒక గంట తర్వాత వండితే మాంసం త్వరగా ఉడికిపోతుంది. ఉడకలేదంటూ మళ్లీ స్టౌపై పెట్టాల్సిన అవసరమే ఉండదు. మాంసం ఉప్పును బాగా పీల్చుకుని మెత్తగా ఉడికిపోతుంది.



**టీ ....** మాంసాన్ని వండే ముందు టీ డికాషన్ ( చక్కెర వేయకుండా) వడబోసి, దాన్ని మాంసంలో పోసి ఒక అరగంట లేక గంట ఉంచాలి. ఆ తర్వాత వండితే మటన్ త్వరగా ఉడికిపోతుంది. టీలో ఉండే ట్యానిన్లు మాంసాన్ని త్వరగా, మెత్తగా ఉడికేలా చేస్తాయి.

**వెనిగర్, నిమ్మరసం...** వెనిగర్ లేదా నిమ్మ రసం కూడా మాంసం ఉడకడానికి బాగా ఉపయోగపడుతుంది. ఇవి ఆమ్ల ద్రవాలు కాబట్టి మాంసాన్ని త్వరగా ఉడికేలా చేయడంతో పాటు కూర వండేటప్పుడు మంచి ఫ్లేవర్ కూడా వచ్చేలా చేస్తాయి.

**టమాటోలతో...** టమాటోలో కూడా ఆమ్ల గుణం ఉంటుంది. అందుకే వీటిని పేస్ట్ చేసి వేయడం లేదా టమాటో సాస్ వేయడం వల్ల ఫలితం కనబడుతుంది. చాలామంది నాన్‌వెజ్ వంటకాల్లో టమాటో ముక్కలను వేసుకుంటూ ఉంటారు. కొంతమంది సాస్‌ని కూడా ఉపయోగిస్తారు. కాకపోతే వీటిని కూర ఉడికిన తర్వాత వేసుకోవడం వారికి అలవాటు. అయితే తర్వాత వేయడం కన్నా పోపు సమయంలోనే వేసుకోవడం వల్ల మాంసం తొందరగా ఉడుకుతుంది.

**బొప్పాయి ఆకు...** మటన్ మెత్తగా ఉడకడానికి బొప్పాయి ఆకు లేదా పచ్చిబొప్పాయిని కూడా ఉపయోగించవచ్చు. ఇందులోని పెపైన్ అనే పదార్థాం మాసంలోని బంధాలు విడిపోవడానికి, తద్వారా అది మెత్తగా మారడానికి ఉపయోగపడుతుంది.

**అల్లం తురుముతో...** అల్లంలో ఉండే ప్రొటియోలైటిక్ ఎంజైమ్‌ల కారణంగా మాంసం త్వరగా, మెత్తగా ఉడికేలా చేస్తాయి. సాధారణంగా మనం కూడ వండేటప్పుడు అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను ఉపయోగిస్తుంటాం. అలా కాకుండా అల్లం తురుమును ముందే వేసి మాంసం ఉడికిన తర్వాత వెల్లుల్లి పేస్ట్ వేసకోవడం వల్ల మాంసం తొందరగా ఉడుకుతుంది.

**ఎరుగు :** మటన్ వండటానికి ఒక గంటసేపు ముందు పెరుగులో నానబెట్టి ఆ తర్వాత వండితే సరి. మటన్ తొందరగా ఉడికి పోతుంది. పెరుగుకు బదులు మజ్జిగ వాడినా ఫలితం ఉంటుంది. దీనివల్ల మన శరీరానికి క్యాల్షియం కూడా అందుతుంది.



**పండ్లు కూడా....** మటన్ మెత్తగా ఉడకడానికి మనకు అందుబాటులో ఉండే పండ్లను కూడా ఉపయోగించవచ్చు. కివీ, పైనాపిల్, బొప్పాయి లాంటి పండ్లలో ఉన్న ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి ఉపకరిస్తాయి. వీటిలో ఏదో ఒక పండును తీసుకొని మెత్తగా చేసుకొని దాన్ని మాంసంలో వేస్తే సరిపోతుంది.అయితే మరీ ఎక్కువగా వేసేస్తే రుచి మారిపోయే అవకాశం ఉంటుంది.



కాబట్టి కొద్ది మొత్తాల్లో ఉపయోగించాలి. ❑

# వైకల్యాన్ని అధిగమించి విజేతలయ్యారు!

శరీరంలో ఏ అవయవం లోపించినా.. ఇక తమ జీవితం వ్యర్థమన్న నిరాశలోకి కూరుకు పోతుంటారు చాలామంది. కానీ తమలో ఉన్న ప్రతిభ, పట్టుదలతో ఈ లోపాల్ని అధిగమించి విజేతల య్యారు ముగ్గురమ్మాయిలు. ఇటీవలే విడుదలైన యూపిఎస్సీ-2022 ఫలతాల్లో ర్యాంకర్లుగా సత్తా చాటారు. ఈ ముగ్గురి విజయ ప్రస్థానం ఇలాంటి ఎంతోమంది అమ్మాయిలకు స్ఫూర్తిదాయకం !

**ఐదేళ్ల వయసులో చేయి పోగొట్టుకొని..** కేరళలోని తిరువనంతపురానికి చెందిన అఖిల బిఎస్ చిన్నతనంలో



అందరమ్మాయిల్లాగే ఆడుతూ పాడుతూ పెరిగింది. అయితే తనకు ఐదేళ్ల వయసున్నప్పుడు బస్సు ప్రమాదానికి గురైన ఆమె.. కుడి చేతిని కోల్పోయింది. ఆపై ఆమెకు ప్రోస్థటిక్ చేతిని అమర్చినా.. భుజం ఫ్రాక్చర్ కావడంతో అది సరిగ్గా ఇమడలేదు. ఇకపై ఒంటి చేత్తోనే తన పనులు చేసుకోడం, రాయడం నేర్చుకుంది. స్కూల్లో, కాలేజీలో టాపర్‌గా నిలిచిన ఆమె.. ఐఐటి మద్రాస్‌లో 'ఇంటిగ్రేటెడ్ ఎంఎ' పూర్తి చేశాక సివిల్స్‌పై దృష్టి పెట్టింది. మూడో ప్రయత్నంలో సివిల్స్ సాధించిన అఖిల.. ఐఎఎస్ కావడం తన చిన్ననాటి కల అంటోంది. 'సివిల్స్‌లో నాకు 760 ర్యాంకు వచ్చింది. స్కూల్లో ఉన్నప్పుడే మా టీచర్ నా మనసులో దీనికి సంబంధించిన బీజం వేశారు. దీంతో ఐఎఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఇక గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక దీనిపై పూర్తి దృష్టి పెట్టా. 2020 నుంచి వరుసగా మూడేళ్లు సివిల్స్ రాశాను. మూడో ప్రయత్నంలో అర్హత సాధించా. ఏదేమైనా ఇదో పెద్ద సవాలనే చెప్తా. ఎందుకంటే నాలో ఉన్న శారీరక లోపం కారణంగా గంటల తరబడి కూర్చోలేను. ఒకవేళ అలా కూర్చుంటే వెన్నునొప్పి విపరీతంగా వస్తుంది. మెయిన్స్ పరీక్ష సమయంలో ఈ నొప్పితోనే పరీక్ష పూర్తిచేశా. అయినా సివిల్స్‌కు అర్హత సాధించడంతో నా ఆత్మవిశ్వాసం రెట్టింపైది. అయితే ఈ సారి ఐఎఎస్‌కు ఎంపిక కాకపోతే మళ్లీ ఎంట్రన్స్ రాస్తా. లక్ష్యాన్ని చేరుకునే దాకా ప్రయత్నం ఆపను.

అంటూ చెప్పుకొచ్చింది అఖిల.

**'థెయ్యం'.. గెలిపించింది!** సాధారణంగా ఇంటర్వ్యూలో మన మెదడుకు పదను పెట్టే ప్రశ్నలతో పాటు.. మన అభిరుచుల పైనా ప్రశ్నలడుగుతుంటారు. యూపిఎస్సీ ఇంటర్వ్యూలో అలాంటి ఓ ప్రశ్నకు సమాధానమిచ్చి.. ముఖాముఖి చేసే వారి మనసులు గెలుచుకోవడంతో పాటు అంతిమ ఫలితాల్లో 910 ర్యాంకు సాధించింది కేరళకు చెందిన కాజల్‌రాజు. అయితే కుడిచేతి మణికట్టు లేకుండానే జన్మించిందామె. పుట్టుకతోనే అరుదుగా వచ్చే ఫొకోమేలియా సిండ్రోమ్ అనే సమస్య ఇది. అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగానంటోంది కాజల్. మలబార్ జిల్లాలోని నీలేశ్వర్ నా స్వగ్రామం అక్కడ థెయ్యం అనే సంప్రదా నృత్యవేడుకను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పురుషులు పాల్గొనడం ఆనవాయితీ. అయితే నా అభిరుచుల్లో భాగంగా దీని గురించి ప్రస్తావించిన నాకు. ఇంటర్వ్యూలో ఇదే అంశంపై ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా.. ఇది కేవలం పురుషుల నృత్య వేడుక అని, మహిళలు చేయరని.. ఇలా దీనికి సంబంధించిన విషయాలను అర్థవంతంగా వివరించా. నా



విశ్లేషణాత్మక నైపుణ్యాలు ముఖాముఖి బృందానికి నచ్చాయి. స్కూల్లో ఉన్నప్పుడే భవిష్యత్తులో జిల్లా కలెక్టర్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఐఐటి మద్రాసులో చదివా. తొలి ప్రయత్నంలోనే సివిల్స్‌కి అర్హత సాధించినందుకు సంతోషంగా ఉంది. అయినా మళ్లీ తదుపరి పరీక్షలో మెరుగైన ఫలితాల కోసం ప్రయత్నిస్తా. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు నేను చెప్పేది ఒక్కటే. రోజూ వార్తాపత్రికలు చదవండి. కరెంట్ అఫైర్స్‌పై పట్టు పెంచుకోండి. సమాజంలో ఏం జరుగుతోందో గ్రహించండి. అంటూ నేటి యువతకు మార్గనిర్దేశనం చేస్తోందీ సివిల్స్ ర్యాంకర్.

**ఆ ప్రమాదం పట్టుదల పెంచింది ...**

కేరళ వయనాడ్‌కు చెందిన షెరిన్ షహానా కథ వింటే కళ్లు చెమర్చక మానవు. ఐదేళ్ల క్రితం అందరిలాగానే అన్ని పనులు



చేసుకునే ఆమె. ఆ సమయంలో ఇంటి టెర్రస్‌పై నుంచి ప్రమాదవశాత్తూ కింద పడిపోయింది. దీంతో రెండుచోట్ల పక్కటెముకలు విరగడంతో పాటు వెన్నెముకకు గాయాలయ్యాయి. రెండు చేతులు, కింది శరీర భాగం పక్షవాతంతో చచ్చుబడి పోయింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లోనూ పాజిటివ్‌గా ఆలోచించింది షెరిన్. శారీరక లోపాల్ని అధిగమించి.. తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవానలుకుంది. ఇదే సివిల్స్ సాధించాలన్న పట్టుదల తనలో పెంచిందంటోందామె. ప్రమాదం తర్వాత నా జీవితం పునః ప్రారంభినట్లనిపించింది. రెండేళ్ల పాటు మంచానికే పరిమితమయ్యా. అయితే అదే సమయంలో నా శారీరక లోపాన్ని అధిగమించాలనుకున్నా. నాకు సాధ్యమ య్యేవి, సాధ్యం కానివి విభజించుకొని ముందుకు సాగాను. ఇదే నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రి పూర్తిచేశా. ఓవైపు పిల్లలకు ట్యూషన్స్ చెబుతూనే.. మరోవైపు యూజిసి పరీక్ష రాశాను. సివిల్స్‌కీ సన్నద్ధమయ్యాను నా శారీరక లోపంకారణంగా కనీసం పేజిలు కూడా తిప్పలేని పరిస్థితి. అయినా మరొకరి సహాయంతో పరీక్ష రాశాను. 913 ర్యాంకు వచ్చింది. ఇటీవలే క్యాలికట్ యూనివర్సిటీలో పిహెచ్‌డి లో చేరాను. ఉద్యోగంలో స్థిరపడ్డానేర్చుకోవడం మాత్రం ఆపను. అంటోంది షెరిన్. ఇక యూపిఎస్స్-2022 ఫలితాలొచ్చిన సమయంలోనూ కారు ప్రమాదానికి గురై ఆస్పత్రి బెడ్‌పైనే ఆమె ఫలితాలు చూసుకోవడం గమనార్హం. ❑

# ముల్లంగితో అందం



**మృత కణాలను తొలగించడం:** చెంచా ముల్లంగి తరుగుకు అరచెంచా పెరుగు, అయిదు చుక్కల బాదం నూనెను కలిపి మిశ్రమాన్ని ముఖానికి, మెడకు లేపనంలా పట్టించాలి. పావు గంట తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే చాలు. ముఖచర్మం తేమగా మారుతుంది, కాంతివంతమవుతుంది.

**మచ్చలు దూరం :** చెంచా ముల్లంగి గుజ్జుకు అర చెంచా నిమ్మరసం, నాలుగైదు చుక్కల ఆలివ్ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసి పావుగంట అరనిచ్చి గోరువెచ్చని నీటితో శుభ్రపరచాలి. నిమ్మలోని విటమిన్ సి చర్మాని శుభ్ర పరుస్తుంది. మొటిమల మచ్చలు లేదా ఎండవల్ల కమిలిన చర్మం పూర్వపు కాంతిని సంతరించుకుంటుంది. ముల్లంగి రసంలో దూదిని ముంచి మచ్చలపై మృదువుగా రాసినా ప్రయోజనం ఉంటుంది. ఈ మిశ్రమాన్ని ముఖంపై 20 నిమిషాలు అరనిచ్చి చల్లని నీటితో శుభ్రపరచి మెత్తని వస్త్రంతో అద్దితే చాలు. వారంలో నాలుగైదుసార్లు ఇలా చేస్తే మటుమాయమవుతాయి.

**కాంతివంతంగా..** చెంచా ముల్లంగి రసానికి చెంచా ఓట్ మీల్ పౌడర్, ఎగ్‌వైట్‌ను కలిపి ముఖానికి లేపనంలా పట్టించాలి. పావుగంట తర్వాత మృదువుగా రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తేచాలు. మృతకణాలు పోతాయి. చర్మకణాల్లోకర్తప్రసరణ జరిగి కాంతివంతంగానూ మారుతుంది.

**శిరోజాల ఆరోగ్యానికి :** ముల్లంగి రసంలో దూదిని ముంచి మాడుకు మృదువుగా రాసి తలకు టవల్ కట్టి ఓ అరగంట అరనివ్వాలి. తర్వాత శుభ్రం చేసుకుంటే చుండ్రుండదు. జుట్టు ఆరోగ్యంగానూ పెరుగు తుంది.❑

# శిరోజాలకు పరిమళం..



వేసవిలో చెమటతో జుట్టు తడిసి ముద్ద వుతుంది. ఫలితంగా చుండ్రు, దురదతోపాటు వాసన. దీన్నుంచి రక్షణకు కొన్ని పరిమళ ద్రవ్యాలను తయారు చేసు కోవచ్చు. ఇవి శిరోజాలను తాజాగా ఉంచి, సువాస ననూ ఇస్తాయి. పైగా జుట్టునూ పరిరక్షిస్తాయంటున్నారు నిపుణులు. వాటి తయారీ ఎలాగో చూడండి..

**గులాబీ రేకలతో..** రెండు గులాబీ పూల నుంచి రేకలను తీసి ఆరనిచ్చి పొడి చేయాలి. మరో గులాబీ రేకలను విడిగా తీసి ఉంచాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి పావు లీటరు నీళ్లు పోయాలి. అవి వేడెక్కాక గులాబీ రేకలను వేసి చిన్నమంట మీద బాగా మరగనివ్వాలి. గులాబీలో ఉండే ఎసెన్స్ పూర్తిగా నీటిలో దిగుతుంది. ఇందులో గులాబీ రేకల పొడిని రెండు చెంచాలు వేసి పావుగంట బాగా మరిగించి వడ కట్టాలి. ఇందులో చెంచా కలబంద గుజ్జు, అయిదు చుక్కల లావెండర్ నూనె, అరచెంచా రోజ్ ఎసెన్షియల్ ఆయిల్ వేసి మరోసారి కలిపి స్ప్రే సీసాలో భద్రపరుచుకోవాలి. బయటికి వెళ్లేటప్పుడు జుట్టుకు దీన్ని స్ప్రే చేసుకుంటే చాలు. రోజంతా శిరోజాలను తాజాగా ఉంచడమే కాకుండా కాలుష్యం నుంచీ కాపాడుతుంది.మాడును ఆరోగ్యంగా ఉండేలానూ చేస్తుంది.

**నారింజతో...** అరకప్పు గులాబీ నీళ్లలో 15 చుక్కల గులాబీ నూనె, అయిదారు చుక్కల నారింజ నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రాన్ని స్ప్రే సీసాలో నింపి బాగా షేక్ చేసి చల్లని ప్రదేశంలో భద్ర పరచాలి. తలస్నానం చేసి, బయటకు వెళ్లేటప్పుడు జుట్టుకు స్ప్రే చేసుకుంటే చాలు. శిరోజాలకు పరిమళం వ్యాపిస్తుంది. మాడుపై మురికీ పేరుకోదు. ❑


## చెలిచిట్కా



దోసెలపిండి పులిసినప్పుడు అందులో కొద్దిగా కొబ్బరిపాలు కలపి చూడండి. దోసెలు కమ్మగా, రుచిగా వస్తాయి. ❑

# చిన్నారులకు పొదుపు విలువ..

పిల్లలను ముద్దు చేసే క్రమంలో తల్లిదండ్రులు వారు అడిగిందల్లా కొనిస్తారు. కొందరైతే లెక్కలు అడగకుండానే కోరిన డబ్బులు ఇచ్చేస్తుం టారు. ఇలా డబ్బు, పొదుపు విలువ తెలియకుండా పెంచితే భవిష్యత్తులో ఇబ్బందే.. మరేం చేయాలి అంటారా?



- చిన్నప్పుడు మనికి.. తాతయ్య, అమ్మమ్మ, పెద్దమ్మ.. ఇలా బంధువులు ఇచ్చిన డబ్బుల్ని డిబ్బీలో దాచుకునేవాళ్లం కదా! ఇప్పుడు అదే అలవాటుని మీ చిన్నారికీ చేయండి. తనకి ఎవరు ఏ కారణంతో డబ్బులు ఇచ్చినా.. అందులో కనీసం పదిహేను శాతం పొదుపు చేయాలనే నియమం పెట్టండి. ఇందుకోసం చిన్నపిల్లలైతే వారు మెచ్చే డిజైన్‌లో ఓ కిడ్డీబ్యాంక్ కొనివ్వండి. టీనేజర్స్ అయితే.. పోస్టాఫీసులో పొదుపుఖాతా తెరిపించండి. అప్పుడు వారికి ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది.
- పిల్లలకు తల్లిదండ్రులే ఆదర్శం. డబ్బు-పొదుపు విషయంలో మీరు కచ్చితంగా ఉండండి. నెల ప్రారంభంలో ఆర్భాటాలకు పోయి ఉన్న డబ్బంతా ఖర్చుచేసి నెల చివరల్లో దంపతులిద్దరూ కీచులాడుకోవద్దు. ఈ అలవాటు పసిపిల్లలపై ప్రతికూలంగా ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. ఖర్చులు అదుపు తప్పుతున్నప్పుడు సర్దుబాట్లూ వారికి తెలిసేలా చేయండి. అప్పుడు డబ్బు విలువ అర్థం చేసుకోగలరు. అలానే వారి దగ్గర రూపాయి ఉన్నా సరే! దాన్ని వినియో గించిన విధానం తప్పనిసరిగా పుస్తకంలో రాసుకోమనండి. ఇలా వారి లెక్కలో స్పష్టత ఉంటే ఆర్థిక క్రమశిక్షణ అలవడు తుంది.
- పిల్లలకు డబ్బులు ఇచ్చి వదిలే యడం కాదు.. వారు సరిగానే ఖర్చుపెడుతున్నారో లేదో గమనిచండి. వారికి లాభనష్టాల తేడాలు, లావాదేవీల వివరాలు తెలిసేలా చేయండి. అలానే కోరుకున్న వస్తువుని సంపాదించుకోవాలంటే ఎంత కష్టపడాలో వారికి అర్థమయ్యేలా చెప్పాలి.❑

# సత్యమే ప్రాణంగా..

**మామూలు** మనుషుల జీవితాలు, అవి నడిచే విధానాలు ఒకవైపుండే పురాణ పురుషుల స్త్రీల కథలు అవి జరిగిన తీర్లు ఆశ్చర్యం గొలిపేలా ఉంటాయి. మహారాజులైనా, దేవకన్యలైనా, రాజకుమార్తెలైనా విధివంచితులు అయినప్పుడు సర్వసాధారణ పరిస్థితులకే తలవంచి కృష్టాలలోనే కాలం గడిపినా, పురాణ ప్రసిద్ధులుగా, పేరుగాంచి, అందరికీ నీతి బోధలుగావించేలా, ఆదర్శ ప్రాయంగా ఉండిపోతారు. అలాంటి వారిలో, సూర్య వంశపురాజైన హరిశ్చంద్రుడు ఒకరు. భక్తులకే భగవంతుడు అనేక బాధలు కల్పించి, పరీక్షలు పెట్టించిన వరకు వారిని దరిచేర్చుకుని, వారి జీవనమార్గాలు ఎంత కఠినంగా ఉన్నా, ఎంత గొప్పవో, మానవాళికి హితబోధలు చేసేవిలా రూపొందిస్తాడు. అందరికీ తెలిసిన ఈ కథ ఆసక్తికరం. సత్యమే ప్రాణంగా భావించి తన లక్ష్యంగా ఎంచుకుని, అదేబాటలో అనేక బాధలు ఎదురైనా, తట్టుకుని గమ్యం చేరిన మహానుభావుడు హరిశ్చంద్రుడు. మహర్షి విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని సత్యదీక్షను పరీక్షించదలచి ఆయనను వలసిన ధనం అడిగాడు. అందులో భాగంగా విశ్వామిత్రుడు మాతంగ కన్యలను సృష్టించి వారిని పరిణయం గావించుకొమనగా ఏకపత్నీవ్రతుడిగానే ఉండి రాజ్యాన్నైనా వదులుకుంటాననంటాడు. అదే అదనుగా రాజ్యం విడిచి పొమ్మని లేదా తాను కోరిన ధనం ఇమ్మని హరిశ్చంద్రుని శాశించగా హరిశ్చంద్రుడు కట్టుబట్టలతో, భార్యచంద్రమతి, కొడుకు లోహితాస్యునితో, వనవాసానికి బయల్దేరే సమయంలో, ఒక మాసం గడువుకోరాడు. ఆయనను ధనం కోసం పీడించడానికి, నక్షత్రకుడిని, వెంటపంపి అనుక్షణం హరిశ్చంద్రుడి వెంటబడి వేధించగా, కాశీనగరం చేరుకున్న ఆయనను అసత్యమాడించాలనే ఉద్దేశంతో, విశ్వామిత్రుడు కోరిన ధనం ఇవ్వలేనని చెప్పు, నినుపీడివెడతాను, అన్న నక్షత్రకుడికి, భార్యచంద్రమతిని కాలకౌశికుడనే బ్రాహ్మణునికి అమ్మివేసి, అది చాలకపోతే తనను తానే కాటికాపరికి, అమ్ముకుని వలసిన ధనంతో నక్షత్రకుడిని పంపివేశాడు. కాలకేశికుడు అతని భర్యపెట్టిన అష్టకష్టాలను అనుభవించే చంద్రమతి కుమారుడైన లోహితాస్యుడిని పాముకాటు వేస్తే, అతను మరణిస్తాడు. మృతదేహంతో కాటికాపరిగా వ్యవహరి స్తున్న హరిశ్చంద్రుడి వద్ద, కాటిసుంకం చెల్లించలేనన్న ఆమెను, మంగళ సూత్రాల్ని అమ్మి బాలుని దహనం చేయమంటాడు మహాపతివ్రతయైన చంద్రమతి భర్తకు తప్ప తాళి ఎవరికీ కనపడదని ఆయనను తన భర్త హరిశ్చంధుడిగా గుర్తిస్తుంది. ఆ తర్వాత ఆమెను శిశుహంతకిగా, రాజకుమారుని చంపిందని చెప్పి భటులు ఆమెను నరికివేయాలని ఆజ్ఞాపిస్తే, సత్యం, ధర్మం, తప్పమరేమీ కోరని హరిశ్చంద్రుడు చివరకు భార్యనే విధించబోగా, ఆయన అనన్యసత్య దీక్షను అనేక రకాలుగా పరిశీలించిన మహర్షి విశ్వామిత్రుడు పార్వతీ పరమేశ్వ రుల కటాక్షంతో లోహితాస్యుని బ్రతికించిన, వైనం సత్యంశక్తి ఎంతో హరిశ్చంద్ర గాథమానవాళికి, తెలియజేస్తుంది. అసత్యం ఎంత హీనమో, దాని వల్ల పతనాలేనని, సత్యం అన్నది, అన్ని బాధలను ఎదుర్కొనే అస్త్రం అని రుజువుచేసిన మహారాజు హరిశ్చంద్రుని, వ్యథా భరిత జీవితం, ఆయనను సత్యహరిశ్చంద్రుడిగా ఆ చంద్రార్కం నిలిపి ఆడితప్పని అద్భుత పురాణచరిత్ర కారకంగా అన్ని కాలాలకు, సత్యవ్రత గరిమను, గొప్పను విశదీకరిస్తుంది. కలకాలంనిలిచే సత్యకథ ఇది.

❑

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి ఆకుపచ్చని రసాలు..

కొంత మంది అమ్మాయిలకు రోజూ పండ్ల రసం తాగడం అలవాటు. అయితే చక్కెర స్థాయులు పెరిగే ప్రమాదం ఉందేమోననే అనుమానం వాళ్లకు మొదలైంది. వీటికి బదులు ఆకుపచ్చని రసాలను తీసుకుంటే ప్రయోజనాలెక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. ప్రత్యేకంగా ఏం సూచిస్తున్నారంటే..



**పోషకవిలువలతో..** యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే తోటకూ, కొత్తిమీర, కరివేపాకు, పుదీనా, బ్రకోలీ, గోధుమగడ్డి వంటి వాటితో తయారుచేసే రసాలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్లు, ఖనిజలవణాలు, ఫైటో న్యూట్రియంట్లు క్లోరోఫిల్, కెరోటినాయిడ్స్ వంటివి ఈ రసాల్లో నిండుగా ఉంటాయి. ఇవన్నీ శరీరంలోని మలినాలను బయటకు పంపుతాయి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగు పడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి.

**పచ్చని పండ్ల తో..** కివీ, గ్రీన్ యాపిల్, జామ, ద్రాక్ష వంటివి కూడా ఈ తరహా పచ్చ రసాల్లోకి వస్తాయి. ఈ వర్ణ పండ్లలో ఉండే కెరోటినాయిడ్స్, విటమిన్లు శరీరాన్ని శక్తిమంతం చేస్తాయి. ఈ రసాలను క్రమం తప్పక తీసుకుంటే మహిళల్లో తరచూ కనిపించే నీరసం, బలహీనత వంటివి దూరం చేయొచ్చు. అయితే వీలైనంత చక్కెరను కలపకుండా తీసుకోవడం మంచిది. అలాగే ఆకుపచ్చని కూరగాయలు క్యాబేజీ, కీర వంటివాటిలో ఎ,కె,సి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అంతే కాదువీటిద్వారా అందే ఐరన్ మహిళలను అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుతుంది. నిత్యం ఆరోగ్యంగానూ ఉంచుతుంది. ❑

# తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులకే ఆసీస్ ఆలౌట్!



## ఓవల్ మ్యాచ్‌లో పుంజుకున్న భారత్ బౌలర్లు

**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఒకదశలో 73 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియాను ఆదుకున్నారు ఇద్దరూ భారత బౌలర్లను ఎదుర్కొనడంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆసీస్ మూడు వికెట్లనష్టానికి 327 పరుగులుచేసింది. మొదటిరోజే హెడ్‌సెంచరీచేస్తే స్మిత్ 95 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండోరోజు ఆటప్రారంభం అయిన కాసేపటికేస్మిత్‌సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో హెడ్ దూకుడుగా ఆడి 150 పరుగులుపూర్తిచేసాడు. ఈజోడీని విడదీసేందుకు షమీ, సిరాజ్ బౌన్సర్లు సంధించి విజయం సాధించారు. సిరాజ్ విసిరిన బౌన్సర్‌ను ఆడేక్రమంలో వికెట్‌కీపర్‌భరత్‌కు క్యాచ్ ఇచ్చిన హెడ్ 163 పరుగులతో పెవిలియన్‌చేరాడు. దీనితో 285 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే గ్రీన్‌ను ఆరుపరుగులకే షమీ ఔట్‌చేయగా స్టీవ్‌స్మిత్‌ను 121 పరుగుల వద్ద శార్దూల్ ఠాకూర్ ఔట్‌చేసాడు. కాసేపటికే మిచెల్‌స్టార్క్‌ను సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ డైరెక్ట్‌త్రో విసిరి రనౌట్‌చేసాడు. దీనితో రెండోరోజు లంచ్‌విరామం సమయానికి ఆసీస్ ఏడు వికెట్లనష్టానికి 422పరుగులుచేసింది. రెండోసెషన్‌లో అలెక్స్ కేరీ 48 జడేజా బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడాడు. అంపైర్ ఔటివ్వకపోవడంతో రివ్యూకోరిన రోహిత్ ఫలితం సాధించాడు. ప్యాట్‌కమిన్స్ తొమ్మిది, నాథన్ లియాన్‌తొమ్మిది కాసేపు ఢీకొన్నా సిరాజ్ ఇద్దరినీ పెవిలియన్‌కు పంపించాడు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు పరిమితం అయింది. రెండోరోజు 108 పరుగుల వ్యవధిలో భారత బౌలర్లు ఏడు వికెట్లుతీసారు. మహ్మద్‌సిరాజ్‌కు నాలుగు వికెట్లు దక్కగా షమీ, శార్దూల్‌టాకూర్ చెరో రెండు వికెట్లుతీసారు. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. మొదటిరోజు ఆస్ట్రేలియా ఆడిన తీరుచూస్తే 550 ఆరువందలపరుగులుచేస్తుందనిపించింది. రెండోరోజు భారత్ బౌలర్లు పుంజుకుని వారిని కట్టడిచేసారు.




## 50 వికెట్ల రికార్డు సాధించిన సిరాజ్

### బిసిసిఐ అభినందనల ట్వీట్

**లండన్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత పేసర్ మహ్మద్‌సిరాజ్ అద్భుత ప్రదర్శనచేసాడు. తొలిరోజు ఖవాజాను డకౌట్‌చేసి వికెట్ల ఖాతా తెరిచిన సిరాజ్ రెండోరోజు ఉదయాన్నే హెడ్‌ను ఔట్‌చేసి భారత్‌కు కీలకబ్రేక్ ఇచ్చాడు. తర్వాత టెయిలెండర్లను పెవిలియన్‌చేర్చి ఆస్ట్రేలియాను 469 పరుగులకు పరిమితంచేయడంలో కీలకంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 28.3 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 108 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు.

దీనితో టెస్టుల్లో 50 వికెట్లను తీసిన రికార్డుసాధించాడు. 42వ భారత బౌలర్‌గా సిరాజ్‌నిలిచాడు. బిసిసిఐ హైదరాబాద్‌పేసర్‌ను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో చక్కగా బౌలింగ్‌చేసినసిరాజ్ ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు.

2020 డిసెంబరులో మెల్‌బోర్న్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరిగిన టెస్టుద్వారా సిరాజ్ టెస్టుల్లోకి అడుగుపెట్టాడు. 19వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సిరాజ్ ఇప్పటివరకూ 51 వికెట్లను తీసాడు.

తొలిటెస్టులోనే ఐదు వికెట్లు తీసిన సిరాజ్ అందివచ్చిన ఛాన్స్‌లన్నీ వినియోగించాడు. తొలిసిరీస్‌లోనే 13 వికెట్లుతీసినసిరాజ్ 2021లో ఇంగ్లండ్ గడ్డపై 21 వికెట్లు తీసాడు. సిరాజ్ తీసిన 50 వికెట్లలో 35 వికెట్లు విదేశాల్లోనే తీసాడు. దూకుడుగా ఆడే తత్వం ఉన్న సిరాజ్ ఆటలోనేకాకుండా మాటల్లోకూడా దూకుడుగానే ఉంటాడు.

## యాషెస్ సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టులోకి మళ్లీ మొయిన్ ఆలీ



**లండన్:** ఇంగ్లండ్‌జట్టులోని ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీ సంచలన నిర్ణయం ప్రకటించాడు. టెస్టు రిటైర్మెంట్‌పై తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. 35 ఏళ్లమొయిన్ ఆలీ 2021 సెప్టెంబరులో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించాడు. తాజాగా తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ కోచ్ మెక్‌కలమ్‌లు నచ్చచెప్పడంతో ఆతడు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేందుకు అంగీకరించాడు. దీనితో ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు మొయిన్ ఆలీనిఈనెల 16నుంచి ప్రనారంభం అవుతున్న యాషెస్ సిరీస్‌కు ఎంపికచేసింది. వాస్తవానికి యాషెస్ తొలి రెండు టెస్టులకు ఇంగ్లండ్ ఇదివరకేజట్టునుప్రకటించింది. ఐర్లాండ్‌తోమ్యాచ్ సందర్భంగా ఆజట్టు కీలకస్పిన్నర్ జాకలీచ్ గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో యాషెస్ మొత్తానికి దూరం అయ్యాడు. లీచ్‌స్థానంలో ఆల్‌రౌండర్లు రెహాన్ అహ్మద్, విల్‌జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్‌లలో ఎవరో ఒకరిని ఇసిబి జట్టులోకి తీసుకుంటుందని భావించారు. కానీ మొయిన్ ఆలీమాదనే ఇసిబి నమ్మకం పెంచుకోవడంతో రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకునేలా ఒప్పించి జట్టులోకి తీసుకుంది. 2021లో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆలీ అప్పటినుంచి కనీసం రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఆడలేదు. ఆలీరాకతో ఇంగ్లండ్ స్పిన్ యూనిట్ బలం అవుతుందనిఇసిబి విశ్వసిస్తోంది. ఇప్పటివరకూ 64 టెస్టులాడిన ఆలీ ఐదు సెంచరీలతో 2914 పరుగులుచేసాడు. 112 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 195 వికెట్లుతీసాడు. యాషెస్‌లోభాగంగా తొలిరెండు టెస్టులకు ఇంగ్లండ్‌జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, జానీ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, డాన్‌లారెన్స్, ఒలిపోప్, మాథ్యూపాట్స్, ఒలిరాబిన్‌సన్, జోరూట్, జోష్‌టంగ్, క్రిస్‌వోకన్స్, మార్క్‌వుడ్, మొయిన్ ఆలీలు ఉన్నారు.




## టీమిండియాకు సవాల్ విసిరిన స్టీవ్‌స్మిత్

**లండన్:** ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌కు టీమిండియాతో మ్యాచ్ ఆడటం అంటే ఎంతో తహతహలాడతాడు. టీమిండియాతో టెస్టుల్లో మంచి ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ ఒక్కసారి క్రీజులోకి వచ్చాడంటే ఔట్‌చేయడం మహాకష్టం. టీమిండియాకు కొరకరాని కొయ్యగా తయారయిన స్మిత్ తాజాగా మరో సెంచరీతో మెరిసాడు. టెస్టుల్లో టీమిండియాపై మంచి రికార్డు కలిగిన స్మిత్ ఈసారి ప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌లో సెంచరీమార్క్ అందుకున్నాడు. 229 బంతుల్లో 17 ఫోర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్న స్మిత్‌కు టెస్టుల్లో ఇది 31వ సెంచరీకాగా టీమిండియాపై తొమ్మిదోసెంచరీ. ఈనేపథ్యంలో స్మిత్ ఒక అరుదైన రికార్డుసాధించాడు. టీమిండియాపై టెస్టుల్లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్లలో రూట్‌తోకలిసి స్మిత్ తొమ్మిదిసెంచరీలు సంయుక్తంగాచేసి తొలిస్థానంలో నిలిచాడు. తర్వాతస్థానంలో రికీ పాంటింగ్, వివ్‌రిచర్డ్స్, సర్ గ్యారీ ఫీల్డ్‌సోబర్స్‌లు ఎనిమిదేసి సెంచరీలతో నిలిచారు. కాగా స్టీవ్‌స్మిత్ 111 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టాడు.




## ఆర్‌బిఐ రెపో రేట్లు యధాతథం

**ముంబై, జూన్ 8:** నిపుణులు, పరిశ్రమ వర్గాలు, మార్కెట్లు ఊహించి నట్లుగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సారి కూడా వడ్డీరేట్లను పెంచకూడ దని నిర్ణ యించింది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేస్తూ ఊరటను ప్రకటించింది. ఎంపిసి తీసుకున్న నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంతదాస్ మీడియా కు వెల్లడించారు. ఎంపిసి సమావేశంలో మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు తాజా ప్రకటన వెలువడింది. నేటి పాలసీలో వడ్డీరేట్లను హోల్డ్‌లో ఉంచడానికి ప్రధాన కారణం దేశ సెంట్రల్ బ్యాంకు ద్రవ్యోల్బణం అంచనాలను తగ్గించడం. దీనికి తోడు వినియోగదారుల ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి 2023లో 5.7శాతం నుంచి ఏప్రిల్ 2023లో 18 నెలల కనిష్టమైన 4.7శాతానికి తగ్గింది. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం తగ్గింపు కోసం వడ్డీరేట్లను స్థిరంగా ఉంచాలని కమిటీ నిర్ణయించింది. మార్కెట్లో అనేక మంది ఆర్థికవేత్తలతో పాటు, ఇండస్ట్రీ వర్గాలు గత కొన్ని రోజులుగా వడ్డీరేట్ల పెంపు బ్రేక్ కొనసాగుతుందని ఆశించారు. ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్టస్థాయిల వద్ద ఉన్నందున ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతోంది. రానున్న సమావేశాల్లో కూడా ఇదే ధోరణిని రిజర్వ్ బ్యాంకు కొనసాగించవచ్చని తెలు స్తోంది. తద్వారా వచ్చే యేడాది ప్రారంభంలో రేట్ల తగ్గింపులకు వెళ్లవచ్చని నిపుణులు ప్రస్తుతానికి అంచనా వేస్తున్నారు. ఇదే క్రమంలో ద్రవ్యోల్బణం అంచనాలను 5.2శాతం నుంచి 5.1శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. రానున్న కాలంలో నమోదయ్యే ద్రవ్యోల్బణం డేటా ప్రకారం నిర్ణయాలు వేగంగా మారే అవకాశం ఉంది. అలాగే రానున్న యేడాది కాలంలో బ్యాంక్ ఫిక్స్డ్ డిపాజిట్లు, రుణాలపై వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది.




## టెక్ మహీంద్రాలో ఎల్ఐసి వాటాల పెంపు

**ముంబై, జూన్ 8:** దేశంలోని ప్రభుత్వ బీమా సంస్థ ఎల్ఐసి అనేక కంపెనీల్లో పెట్టుబడులను పెడుతుంటుంది. పాలసీని విక్ర యం ద్వారా ప్రజల నుంచి సేకరించిన సొమ్మును ఈక్విటీ మార్కెట్లలో, ప్రభుత్వ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటుంది. ఈ క్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓపెన్ మార్కెట్ కొనుగోలు ద్వారా ఐటి సంస్థ టెక్ మహీంద్రా లిమిటెడ్‌లో తన పెట్టుబడుల వాటాను సుమారు 2శాతం మేర పెంచుకుంది. ఈ క్రమం లో ఎల్ఐసి 1.9 కోట్ల షేర్లను సగటున రూ.1,050.77 ధరకు



కొనుగోలు చేసినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. నవంబరు 21, 2022- జూన్ 6, 2023 మధ్య కాలంలో ఇన్సూరెన్స్ దిగ్గజం రూ.2వేల కోట్ల విలువైన అదనపు షేర్లను కొనుగోలు చేసింది. దీంతో టెక్ మహీంద్రాలో ఎల్ఐసి హోల్డింగ్స్ 8.84 శాతానికి పెరిగాయి. ఈ వార్తలు వెలువడిన నేపథ్యంలో టెక్ మహీంద్రా షేర్లపై ఇన్వెస్టర్ల ఫోకస్ పెరిగింది. అనేక మంది టెక్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు మొగ్గ చూపుతున్నారు. దీంతో గురువారం మార్కె ట్లో టెక్ మహీంద్రా కంపెనీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ఉదయం ఎన్ఎస్ఇలో రూ.1,101 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన షేర్లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో షేరు ధర రూ.1,091.60 వద్ద కొనసాగుతోంది. 2023లో ఇప్పటివరకు స్టాక్ దాదాపు 8శాతానికిపైగా రాబడి ని అందించింది. అలాగే స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,165వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర 943.70 రూపా యలు వద్ద ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.